www.vishvambhara.com
తెలుగు దినపత్రిక
# విశ్వంభర
అక్షరం సాక్షిగా..
సోమవారం
25-11-2024
సంపుటి : 01 | సంచిక : 203 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్




డా॥ కాచం సత్యనారాయణ CMD

## ఈ రోజు ఎంతో ప్రత్యేకం

- యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సేవాతత్వాన్ని పెంపొందించడంలో ఎన్‌సీసీది ప్రముఖ పాత్ర
- 'మన్ కీ బాత్'లో ప్రధాని వ్యాఖ్యలు
- ఎన్‌సీసీలో తన అనుభవాలను గుర్తుచేసుకున్న మోదీ



**ఢిల్లీ:** యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సేవాతత్వాన్ని పెంపొందించడంలో ఎన్‌సీసీ ప్రముఖ పాత్ర వహిస్తుందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆదివారం ప్రసారమైన 116వ 'మన్ కీ బాత్' ఎపిసోడ్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్‌సీసీ డే సందర్భంగా మాట్లాడిన ఆయన.. తాను మిగతా2లో...



## నాటో లక్ష్యంగా సైబర్ దాడులకు సిద్ధమైన రష్యా

రష్యా- ఉక్రెయిన్‌ల మధ్య తీవ్ర స్థాయికి చేరుకున్న ఉద్రిక్తతలు 2




# జనం పక్షాన నిలబడేదే జర్నలిజం

## పత్రికలు, ఛానళ్లు ఎవరి కొమ్ము కాయొద్దు




- ప్రజలకు, ప్రభుత్వానికి వారధి కావాలి
- తెలంగాణ ఉద్యమంలో మీడియాది కీలకపాత్ర
- ప్రత్యేక రాష్ట్రంలోనూ గొంతు వినిపించాలి
- వీ-3 ఛానల్ ఆరో వార్షికోత్సవంలో వక్తల ఆకాంక్ష
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న మండలి ప్రతిపక్షనేత మధుసూదనాచారి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ కోదండరాం, విమలక్క
- విశ్వంభర ఛానల్ లోగో ఆవిష్కరణ



**విశ్వంభర, హైదరాబాద్:** పత్రికలు, ఛానళ్లు ఏ రాజకీయ పక్షం కొమ్ముకాయకుండా ప్రజల పక్షాన నిలబడి వారి గొంతుకగా మారాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. జనం పక్షాన నిలబడేదే జర్నలిజం అని అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఇదే పద్ధతిలో కొనసాగుతున్న వీ-3 ఛానల్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విలువలు, వీక్షణం, విజయం లక్ష్యంగా ప్రారంభమై విజయపథంలో దూసుకువెళ్తున్న వీ-3ఛానల్ ఆరో వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ జనసమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కోదండరాం, అరుణోదయ సాంస్కృతిక మండలి అధ్యక్షురాలు విమలక్క, ఆప్ తెలంగాణ కన్వీనర్ సుధాకర్, వీ-3 ఛానల్, అఖిల భారత శాంతి సంఘీభావ మిగతా10లో...

### తెలంగాణ పోరాటం అంటేనే త్యాగం

**మండలి ప్రతిపక్ష నేత మధుసూదనాచారి**

తెలంగాణ పోరాటం అంటేనే త్యాగం. ఆత్మగౌరవ బావుటా. ఉద్యమంలో ఎంతో మంది చురుగ్గా పాల్గొన్నారు. ఆ యజ్ఞంలో కాచం సత్యనారాయణ కూడా ఒక సమిధగా మారారు. ఉద్యమంలో ఆయనది ఓ చరిత్ర. ప్రజా పక్షపాతి. ప్రజల గొంతుక. ఉద్యమంలో లభించిన వజ్రపు తునక. బహుముఖ ప్రజ్ఞాశాలి. చేపట్టిన ఏ కార్యక్రమాన్నయినా విజయవంతం చేయడంలో ఆయన దిట్ట. ఉద్యమ సమయంలో ఎల్.బి.నగర్ ప్రాంతానిది ఓ ప్రత్యేకత. అక్కడ కాచం అన్నీ తానై వ్యవహరించారు. టీఆర్ ఎస్ పార్టీలో ఆయనకు సముచిత స్థానం లభించింది. బాపూజీ చెప్పినట్లు ప్రతిఫలం ఆశించకుండా సమాజ శ్రేయస్సుకు కృషి చేస్తున్న వారిలో కాచం ఒకరు. ఆయన ఎంతో భవిష్యత్తు ఉన్న నాయకుడు. ఆయన ప్రారంభించిన వీ-3 ఛానల్ పోటీప్రపంచంలో ఇతర సంస్థలకు దీటుగా నిలబడాలి. ఇంకా ఎంతో ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షిస్తూ అభినందిస్తున్నా.

## నేటి నుంచే పార్లమెంట్ సమావేశాలు

వాడీవేడిగా అఖిలపక్ష సమావేశం

డిసెంబర్ 20వరకు కొనసాగనున్న సమావేశాలు




**ఢిల్లీ:** పార్లమెంట్ శీతాకాల సమావేశాల నేపథ్యంలో కేంద్రం ఆదివారం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. కేంద్ర పార్లమెంటరీ మిగతా2లో...



## న్యాయమూర్తుల నియామకాలు మరింత పారదర్శకంగా ఉండాలి

- కొలీజియం వ్యవస్థపై ఉన్న అపోహలను తొలగించాల్సిన అవసరం ఉంది
- కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థల మధ్య అధికార పంపిణీ స్పష్టంగా ఉండాలి
- న్యాయమూర్తుల నియామకం చాలా సూక్ష్మస్థాయిలో.. వివిధ దశల్లో జరుగుతుంది
- ఎన్డీటీవీ సంవిధాన్@75 కాంక్లేవ్‌లో మాజీ సీజేఐ చంద్రచూడ్

2



## అంతరంగంలో శోధిస్తేనే ఆనందం

- వస్తురూపేణ వచ్చిన సంతోషం ఎక్కువ కాలం నిలవదు
- పూర్వీకులిచ్చిన జీవన విలువలను వదలడం వల్లే దిగజారాం
- లోక్ మంథన్ ముగింపు సభలో ఆర్ ఎస్ ఎస్ చీఫ్ మోహన్ భాగవత్

**విశ్వంభర, హైదరాబాద్:** మన పూర్వీకులు ఇచ్చిన జీవన విలువలను వదలడం వల్లే దిగజారి పోతున్నామని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ ఎస్ ఎస్) సర్ సంఘచాలక్ మోహన్ భాగవత్ అన్నారు. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో ఆదివారం లోకమంథన్ ముగింపు కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు.సుఖం, ఆనందం కోసం అందరూ బయటి ప్రపంచం వైపు చూస్తారు కానీ.. అది అక్కడ మిగతా2లో...



విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు

## ఉద్యోగుల భారీ ర్యాలీ

రైతులకు గిట్టుబాటు ధర, కార్మికులకు నెలకు రూ.26వేల కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్

నాలుగేళ్ల నుంచి పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదు

ఉక్కు పరిశ్రమపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడాలి

స్టీల్ ప్లాంట్ పరిరక్షణ పోరాట సమితి అధ్యక్షుడు నర్సింగరావు

2

## మరో సంకల్ప దీక్ష చేపట్టాల్సిన అవసరముంది

- "60 ఏళ్ల తెలంగాణ ఉద్యమంపై కేసీఆర్ చెరిగిపోని సంతకం చేశారు
- 'కేసీఆర్ సచ్చుడో... తెలంగాణ వచ్చుడో' అన్న మాట దేశ రాజకీయాలని కదిలించింది
- మళ్ళీ కేంద్ర పార్టీల మెడలు వంచాల్సిన అవసరం ఉంది
- తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో కేటీఆర్



**విశ్వంభర, హైదరాబాద్:** కాంగ్రెస్ కంబంధ హస్తాల నుంచి తెలంగాణను విముక్తి చేయడానికి మరో సంకల్ప దీక్ష చేపట్టాల్సిన అవసరముందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఆదివారం మిగతా2లో...

మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి



## నేటి చికెన్ ధరలు

| | |
|---|---|
| ఫామ్ ధర ₹ 107 | రిటైల్ ₹ 129 |
| స్కిన్ ₹ 187 | స్కిన్ లెస్ ₹ 213 |



## గవర్నర్‌తో హేమంత్ సోరెన్ భేటీ

- ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధం
- కూటమి నేతగా హేమంత్‌ను ఎన్నుకున్న భాగస్వామ్య పక్షాలు
- నవంబర్ 28న నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం

**రాంచీ:** ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన విపక్ష కూటమి మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది. జేఎంఎం కార్యనిర్వాహక అధ్యక్షుడు హేమంత్ సోరెన్ అధ్యక్షతన ఆదివారం భేటీ అయిన భాగస్వామ్య పక్షాలు.. కూటమి నేతగా హేమంత్‌ను ఎన్నుకున్నాయి. అనంతరం మిగతా2లో...

## ఆ ఒప్పందాలను ఏపీ ప్రభుత్వం రద్దు చేయాలి

- ప్రజలపై భారం పడకుండా ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి
- ప్రధాని మోదీకి అదానీ, మాజీ సీఎం జగన్ అనుకూలంగా ఉన్నారు
- అమెరికా నుంచి వీడియో విడుదల సీపీఐ నేత నారాయణ

2

## 'మహా' ఓటమి తర్వాతైనా కాంగ్రెస్ మారాలి

లగచర్లకు నేతలెవరూ వెళ్లకుండా అడ్డుకొంటున్నారు



- తెలంగాణలో ప్రజాస్వామ్యం లేకుండా పోయింది
- సీఎం రేవంత్ లగచర్లకు వెళ్లి అక్కడి ప్రజలతో మాట్లాడాలి
- పోలీసులను ఉపయోగించి అక్రమ కేసులు పెడితే కుదరదు:మాజీ మంత్రి హరీశ్ రావు

2

## గవర్నర్‌తో హేమంత్ సోరెన్ భేటీ..

(మొదటి పేజీ తరువాయి)
రాష్ట్ర గవర్నర్ సంతోష్ గంగ్వార్‌తో హేమంత్ సోరెన్ భేటీ అయ్యారు. ముఖ్యమంత్రిగా రాజీనామా చేసిన ఆయన.. నూతన ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి భాగస్వామ్య పక్షాల మద్దతు లేఖను గవర్నర్‌కు అందజేసినట్లు సమాచారం. ఝార్ఖండ్ నూతన ముఖ్యమంత్రిగా నవంబర్ 28న హేమంత్ ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు జేఎంఎం వర్గాలు వెల్లడించాయి.

## ‘ఈ రోజు ఎంతో ప్రత్యేకం’..

(మొదటి పేజీ తరువాయి)
క్యాడెట్‌గా ఉన్న సమయంలోని అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ‘‘ఈ రోజు ఎన్‌సీసీ దినోత్సవం. ఇది ఎంతో ప్రత్యేకమైన రోజు. ఎన్‌సీసీ పేరు వినగానే మనందరికీ మన కాలేజీ, అలనాటి జ్ఞాపకాలు గుర్తుకు వస్తుంటాయి. నేను కూడా ఎన్‌సీసీ క్యాడెట్‌నే. ఆ సమయంలో నేను పొందిన అనుభవం నాకెంతో అమూల్యమైంది. పూర్తి విశ్వాసంతో ఈ మాట మీకు చెబుతున్నాను. యువతలో క్రమశిక్షణ, సేవా గుణాన్ని, నాయకత్వ లక్షణాలను మరింత పెంపొందించడంలో దీని పాత్ర కీలకం’’ అని ప్రధాని వ్యాఖ్యానించారు. గయానాలో తన పర్యటన గురించి మోదీ ప్రస్తావించారు. ‘‘భారత్‌కు వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న గయానాలో ఒక మినీ భారత్ ఉంది. కూలీ పనుల కోసం 180 ఏళ్ల క్రితం ఎంతోమంది భారతీయులను అక్కడికి తీసుకెళ్లారు. అయితే.. నేడు విద్య, రాజకీయాలు, సంస్కృతి, వ్యాపారం ఇలా ఎన్నో రంగాల్లో భారత మూలాలున్న వ్యక్తులు తమదైన ముద్ర వేస్తున్నారు. ఆయా రంగాల్లో నాయకత్వం వహిస్తున్నారు. గయానా అధ్యక్షుడు మహమ్మద్ ఇర్ఫాన్ అలీ కూడా భారత్ సంతతి వ్యక్తే. దేశ వారసత్వం పట్ల గర్వపడేలా చేస్తున్నారు’’ అని కొనియాడారు. ‘‘మరోవైపు, స్లోవేకియాలో కూడా భారత్ సంస్కృతి పరిరక్షణకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. మన ఉపనిషత్తులు తొలిసారిగా వారి భాషలోకి అనువాదం జరిగాయి. ఈ ప్రయత్నాలు ప్రపంచవ్యాప్తంగా భారతీయ సంస్కృతి ప్రభావాన్ని ప్రతిబింబిస్తున్నాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు. కోట్లాది మంది హృదయాల్లో మన దేశ సంస్కృతి సంప్రదాయాల పట్ల ఉన్న అభిమానం మనందరికీ గర్వకారణం’’ అని పేర్కొన్నారు.

## మరో సంకల్ప దీక్ష చేపట్టాల్సిన అవసరముంది

(మొదటి పేజీ తరువాయి)
హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా మాట్లాడారు. ‘‘60 ఏళ్ల తెలంగాణ ఉద్యమంపై కేసీఆర్ చెరిగిపోని సంతకం చేశారు. 2009 నవంబర్ 29న దీక్ష చేపట్టారు. ‘కేసీఆర్ సచ్చుడో...తెలంగాణ వచ్చుడో’ అన్న మాట దేశ రాజకీయాలని కదిలించింది. ఉద్యమంలో ఉన్న నిర్బంధాలు ఇప్పుడు మళ్లీ కనిపిస్తున్నాయి. కేసీఆర్ స్ఫూర్తితో మళ్ళీ కేంద్ర పార్టీల మెడలు వంచాల్సిన అవసరం ఉంది. స్వీయ రాజకీయ అస్తిత్వమే శ్రీరామ రక్ష. 33 జిల్లా కేంద్రాల్లో, పార్టీ కార్యాలయాల్లో నవంబరు 29న దీక్షా దివస్ ఘనంగా నిర్వహించాలి. సీనియర్ నాయకులను ఇన్‌ఛార్జులుగా నియమిస్తున్నాం. నవంబర్ 26న సన్నాహక సమావేశాలు ఉంటాయి. 29న నిమ్స్‌లో అన్నదానం చేస్తాం. డిసెంబర్ 9న మేడ్చల్‌లో ఘనంగా తెలంగాణ తల్లికి ప్రణమిల్లుతాం. అన్ని కార్యక్రమాలు విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిస్తున్నాం. కేసీఆర్ హాజరుకారు. ఇవి మేము ఆయనకు కృతజ్ఞత చెప్పుకునే కార్యక్రమాలు’’ అని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఆ ఒప్పందాలను ఏపీ ప్రభుత్వం రద్దు చేయాలి

**విశ్వంభర, అమరావతి:** అదానీ ముడుపుల వ్యవహారం రాష్ట్రం, దేశంలో రాజకీయ ప్రకంపనలు సృష్టిస్తోందని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. ప్రధాని మోదీకి అదానీ, మాజీ సీఎం జగన్ అనుకూలంగా ఉన్నారని ఆరోపించారు. అదానీపై అమెరికాలో కేసు నమోదైనందున ప్రధాని జోక్యం చేసుకోకూడదన్నారు. రూ.1,750 కోట్ల ముడుపులు ఇచ్చి రూ.లక్ష కోట్ల భారాన్ని ప్రజలపై మోపేందుకు గత ప్రభుత్వ ఒప్పందాలు చేసుకుందని విమర్శించారు. ఆ ఒప్పందాలను రద్దు చేసి ప్రజలపై భారం పడకుండా ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నారాయణ కోరారు. అమెరికా పర్యటనలో ఉన్న ఆయన ఈ మేరకు ఓ వీడియోను విడుదల చేశారు.

## నేటి నుంచే పార్లమెంట్ సమావేశాలు..

(మొదటి పేజీ తరువాయి)
వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు పార్లమెంట్ ఉభయ సభల్లోని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్లతో సమావేశం అయ్యారు. ఈ భేటీకి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశం వాడీవేడిగా జరిగింది. అదానీ గ్రూప్‌పై అమెరికా మోపిన లంచం ఆరోపణలు, మణిపుర్‌లోని పరిస్థితులు తదితర విషయాలపై ఈ సమావేశాల్లో చర్చించాల్సిందిగా కాంగ్రెస్ పిలుపునిచ్చినట్లు ఆ పార్టీ నేత ప్రమోద్ తివారీ పేర్కొన్నారు. దేశంలో పెరుగుతున్న కాలుష్యం, రైలు ప్రమాదాలు వంటి విషయాలపైనా చర్చిస్తామన్నారు. పార్లమెంటు శీతాకాల సమావేశాలు ఈ నెల 25 నుంచి మొదలై డిసెంబరు 20 వరకూ కొనసాగనున్నాయి. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని నవంబర్ 26న ఈ సమావేశాలు జరగవని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ క్రమంలో పాత పార్లమెంటు భవనంలోని సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించనున్నారు. వక్ఫ్ సవరణ బిల్లుపై ఏర్పాటైన పార్లమెంటు సంయుక్త కమిటీ ఈ నెల 29న తన నివేదికను సమర్పించే అవకాశం ఉంది.

## విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు ఉద్యోగుల భారీ ర్యాలీ

**విశ్వంభర, విశాఖ:** గాజువాకలోని స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగులు భారీ ర్యాలీ నిర్వహించారు. రైతులకు గిట్టుబాటు ధర, కార్మికులకు నెలకు రూ.26వేల కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాలుగేళ్ల నుంచి పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని, ఉక్కు పరిశ్రమపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడాలని స్టీల్ ప్లాంట్ పరిరక్షణ పోరాట సమితి అధ్యక్షుడు నర్సింగరావు డిమాండ్ చేశారు. అన్ని జిల్లా కేంద్రాల్లో నవంబర్ 26న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటీకరణను వ్యతిరేకించాలని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, లేబర్ కోడ్‌లు రద్దు, కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26వేలు ఇవ్వాలనే ప్రధాన డిమాండ్లపై పోరాటం చేస్తున్నామన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను సెయిల్‌లో విలీనం చేస్తే సొంత గనులు వస్తాయని, కార్మికులు ఎలాంటి త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ప్రభుత్వం కక్షపూరిత, మొండి వైఖరితో వ్యవహరిస్తోందని విమర్శించారు. ఉద్యోగులకు వీఆర్‌ఎస్ వద్దన్న ఆయన.. కార్మికులకు ఉద్యోగాల్లో కొనసాగించి ఉత్పత్తి చేయించడం ద్వారా ఉక్కు పరిశ్రమను అభివృద్ధి చేయాలన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమలో కార్మికుల సమస్యకు పరిష్కారం చూపాలని నర్సింగరావు కోరారు.

# నాటో లక్ష్యంగా సైబర్ దాడులకు సిద్ధమైన రష్యా

**జెనివా:** రష్యా- ఉక్రెయిన్‌ల ల మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. ఈ క్రమంలో కీవ్‌ను బలహీన పరిచేందుకు యూకేతో సహా దాని మిత్రదేశాలపై సైబర్ దాడులు చేసేందుకు మాస్కో సిద్ధమవుతునట్లు తెలుస్తోంది. వచ్చేవారం జరగనున్న నాటో సైబర్ డిఫెన్స్ కాన్ఫరెన్స్‌లో ఈ మేరకు హెచ్చరికలు జారీ చేయనున్నారు. ఈ మేరకు బ్రిటన్‌కు చెందిన ఓ మంత్రి పేర్కొన్నారు.
‘రష్యా చేయనున్న సైబర్ యుద్ధం అస్థిరతను, బలహీనతను కలిగిస్తుంది. ఈ దాడులు ఉక్రెయిన్‌తో రష్యా చేసే రహస్య యుద్ధం. సైబర్ రంగంలో రష్యా అనూహ్యంగా దూకుడుగా ఉంది. దాని తీవ్రతను తక్కువగా అంచనా వేయకూడదు’ అని ఆ మంత్రి తెలిపారు. మరోవైపు సైబర్‌దాడులకు దిగే విభాగాన్ని రష్యా యూనిట్ 29155గా గుర్తించారు. ఇది రష్యన్ సైనిక గూఢచార విభాగం. ఈ విభాగం గతంలోనే యూకేతో పాటు ఐరోపా అంతటా అనేకసార్లు సైబర్ దాడులు చేసినట్లు ఇంటెలిజెన్స్ అధికారులు తెలిపారు. ఇటీవల ఉత్తరకొరియా సైనికులు రష్యా భూభాగంలో మోహరించినట్లు దక్షిణ కొరియా అధికారులు పేర్కొన్న విషయం తెలిసిందే. ఆ తర్వాత ద.కొరియాపై సైబర్ దాడులు జరిగినట్లు వెల్లడించారు. క్రెమ్లిన్‌కు చెందిన అనుకూల సంస్థలు ఈ దాడులు నిర్వహించినట్లు ఆయన ఆరోపించారు. రష్యా సైబర్ వ్యూహాలు ప్రభుత్వ, సైనిక లక్ష్యాలకు మాత్రమే పరిమితం కాకుండా క్లిష్టమైన మౌలిక సదుపాయాలు, ప్రైవేటు వ్యాపారాలకు విస్తరించాయని సమాచారం. రష్యా సైబర్ దాడులను అడ్డుకునేందుకు తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని నిపుణులు కోరుతున్నారు. ఈ దాడులను ఎదుర్కొనేందుకు ప్రభుత్వ అధికారులు, వ్యాపారులు, సైబర్ సెక్యూరిటీ నిపుణులు మధ్య సహకారం పెంపొందించుకోవాలని మంత్రి సూచించారు.



# న్యాయమూర్తుల నియామకాలు మరింత పారదర్శకంగా ఉండాలి

**ఢిల్లీ:** న్యాయమూర్తుల నియామకాలు మరింత పారదర్శకంగా ఉండాలని సుప్రీం కోర్టు మాజీ సీజేఐ డీవై చంద్రచూడ్ వ్యాఖ్యానించారు. ఎన్డీటీవీ నిర్వహించిన సంవిధాన్@75 కాంక్లేవ్‌లో ఆయన మాట్లాడారు. సుప్రీం, హైకోర్టుల్లో జడ్జిల నియామకానికి ఉన్న కొలిజియం వ్యవస్థపై ఉన్న అపోహలను తొలగించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థల మధ్య అధికార పంపిణీ స్పష్టంగా ఉండాలని పేర్కొన్నారు. న్యాయమూర్తుల నియామకం చాలా సూక్ష్మస్థాయిలో.. వివిధ దశల్లో జరుగుతుందని చంద్రచూడ్ వివరించారు. కేవలం సుప్రీం కోర్టు ఏకపక్షంగా నిర్ణయం తీసుకోదన్నారు. కొలిజయంకు ఫెడరల్ వ్యవస్థలో వివిధ దశల్లో బాధ్యతలు అప్పగించారని చంద్రచూడ్ వివరించారు. ఒక న్యాయమూర్తి నియామక సమయంలో కేవలం ఇంటెలిజెన్స్ నివేదికలపైనే ఆధారపడమని.. ముఖ్యమంత్రులు, గవర్నర్ల అభిప్రాయాలు సేకరించి వాటిని తుది నిర్ణయం కోసం సుప్రీం కోర్టుకు అందజేస్తామన్నారు. సుప్రీం కోర్టు కూడా న్యాయమూర్తుల నియామకానికి కొన్ని నిబంధనలు ఏర్పాటు చేసిందని చెప్పారు. వివిధ వర్గాలు, ప్రాంతాలకు ప్రాతినిధ్యం, వారి సీనియారిటీ, నిబద్ధత వంటి అంశాలను పరిగణలోకి తీసుకొంటారని తెలిపారు. కోర్టులు, ప్రభుత్వాల మధ్య అధికార విభజన మరో ప్రత్యేక అంశమని చంద్రచూడ్ వివరించారు. కాలక్రమంలో ఇది మారాల్సి ఉంటుందన్నారు. చాలా పాలసీల అవసరం ఉందన్నారు.ఇటీవల కాలంలో కొన్ని ప్రత్యేక రంగాల్లో నియంత్రాణ సంస్థలే కోర్టు బాధ్యతలను నిర్వహించి వివాదాలను పరిష్కరిస్తున్నాయని మాజీ సీజేఐ అభిప్రాయపడ్డారు. అధికార విభజనపై సంప్రదాయంగా ఉన్న ఆలోచనలకు ఇది పూర్తిగా భిన్నమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో అధికారాల విభజన ప్రాథమిక అంశమని.. అది మన సమాజంలో ఇంకా సజీవంగా ఉందని పేర్కొన్నారు.

## అంతరంగంలో శోధిస్తేనే ఆనందం

(మొదటి పేజీ తరువాయి)
దొరకదని, అంతరంగంలోనే దొరుకుతుందన్నారు. మన పూర్వీకులు అంతరంగంలో శోధించడం ప్రారంభించారని వివరించారు. అప్పుడు అసలైన సత్యం వారికి లభించిందని అన్నారు. ఏకత్వ భావన ఉంటే అంతా మనదే అన్న భావన వస్తుందని, అంతేకాకుండా అందరూ సుఖంగా వుంటేనే మనం కూడా సుఖంగా ఉంటామనీ అర్థమైందని వివరించారు. ‘‘వస్తు రూపేణా సంతోషం కోరుకున్నా.. అది ఎక్కువ రోజులు ఉండదు. రుషుల ఆలోచనలో ఇది సనాతన దేశం. మన పూర్వీకుల్లో సంస్కారం ఉండేది. అందుకే వ్యవహారం ఉండేది. దేశంపైకి విదేశీయులు ఆక్రమణకు వచ్చి మన సంస్కృతిని చిన్నాభిన్నం చేశారు. ఆధ్యాత్మిక బాటలో ఉంటే ధర్మం నిలుస్తుంది. సృష్టి నియమానుసారంగా మన పూర్వీకులు నడిచేవారు. ఇప్పుడది లేదు.. ధర్మం కంటే అధర్మమే ఎక్కువైంది. మనుషుల్లో స్వార్థం పెరిగింది. ఇక ధర్మం ఎక్కడ ఉంటుంది? విజ్ఞానం ముందు ధర్మం ఉండదా? విజ్ఞానం ఉపయోగించేవాడి తీరు బట్టి ధర్మం నిలుస్తుంది. ధర్మం గురించి అందరం ఆలోచించాలి. దానికోసం మన విజ్ఞాన గ్రంథాలను అధ్యయనం చేయాలి. మనం వేరే గ్రౌండ్‌లోకి వెళ్లొద్దు. అవతలివాళ్లనే మన గ్రౌండ్‌లోకి పిలవాలి’’ అన్నారు.రానురానూ సమాజం దిగజారిపోతోందని, దీంతో సంబంధ బాంధవ్యాలను మరిచిపోతున్నామని మోహన్ భాగవత్ అన్నారు. కానీ... అద్భుతమైన జీవనాన్ని మనకు మన పూర్వజులు ఇచ్చారని, ఆధ్యాత్మిక మూలాల ఆధారంగా భౌతిక జీవనాన్ని ఎలా జీవించాలో మన పూర్వజులు ఆచరించి చూపారని తెలిపారు. కానీ, మనం మరిచిపోయామని అన్నారు. సృష్టి అంతా ధర్మం ప్రకారమే నడుస్తుందని, మన దగ్గరున్న దాన్ని త్యజించి ధర్మాన్ని రక్షించాలని పిలుపునిచ్చారు. ఇది శిబి చక్రవర్తి నుంచి నేర్చుకోవాలన్నారు. సృష్టి ధర్మాన్ని అర్థం చేసుకొని, అందరూ తమ జీవనాన్ని సాగించాలని సూచించారు. ఢిల్లీ, హైదరాబాద్ లాంటి మహానగరాల్లోనే కాకుండా మారుమూల ప్రాంతాలలోని గ్రామాల్లో కూడా చిన్న చిన్న లోక్ మంథన్‌లు ఏర్పాటు చేయాలని మోహన్ భాగవత్ సూచించారు.

## పంట పొలాల్లోకి దూసుకెళ్లిన సూపర్ లగ్జరీ బస్సు

### తప్పిన పెను ప్రమాదం

**విశ్వంభర, తోట్లవల్లూరు:** కృష్ణా జిల్లా తోట్లవల్లూరులో ఆర్టీసీ బస్సుకు పెను ప్రమాదం తప్పింది. కృష్ణా ఎడమ కరకట్టపై నుంచి సూపర్ లగ్జరీ బస్సు అదుపు తప్పి పంట పోలాల్లోకి దూసుకెళ్లిన ఘటన ఐలూరు గ్రామ పరిధిలో చోటుచేసుకుంది. ఈ ఘటనపై పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అవనిగడ్డ నుంచి విజయవాడ వెళ్తున్న సూపర్ లగ్జరీ బస్సు ఐలూరు గ్రామ సమీపంలో రోడ్డుపై గుంతలు ఉండటంతో అదుపు తప్పింది. ఈ క్రమంలో కరకట్ట మీద నుంచి పెద్ద చెట్టును ఢీకొట్టి.. పంట పోలాల్లోకి దూసుకెళ్లి ఆగింది. ప్రమాద సమయంలో బస్సులో 37మంది ప్రయాణికులు ఉండగా.. ఈ ఘటనతో అంతా భయాందోళనకు గురయ్యారు. పెద్ద శబ్దం రావడంతో అక్కడ పొలాల్లో పనిచేస్తున్న రైతులు, కూలీలు హుటాహుటిన బస్సు వద్దకు పరుగెత్తుకొని వచ్చారు. ప్రయాణికులకు స్వల్ప గాయాలు మినహా ఎవరికీ అపాయం లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదంలో బస్సు ముందు భాగం పాక్షికంగా ధ్వంసమైంది. సమాచారం తెలుసుకున్న ఎస్సై అర్జునరాజు తమ సిబ్బందితో ఘటనా స్థలానికి వచ్చి వివరాలు సేకరించారు. ప్రమాదం ఎలా జరిగిందో విచారించారు. ప్రయాణికులను మరో బస్సులో ఎక్కించి విజయవాడకు పంపించారు.



## బకాయిలు పెట్టేసి.. ఇప్పుడు నీతులు చెబుతావా జగన్?

### లోకేశ్ కౌంటర్

**విశ్వంభర, అమరావతి:** చిన్న పిల్లల చిక్కీల్లో కూడా డబ్బులు మింగేసిన వైకాపా అధినేత జగన్ రెడ్డి సుద్ధపూసలా కబుర్లు చెప్పడం వింతగా ఉందని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మండిపడ్డారు. విద్యార్థుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతోందన్న జగన్ విమర్శలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.6,500 కోట్ల బోధనా ఫీజులబకాయిలను కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తీర్చిన విషయాన్ని ప్రస్తావించారు. విద్యా దీవెన, వసతి దీవెన పేరుతో రూ.3,500 కోట్లు బకాయిలు పెట్టడంతో సర్టిఫికెట్లు రాక లక్షలాది మంది విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. అధికారంలోకి రాగానే ఆ సమస్యను పరిష్కరించామన్నారు. గత ప్రభుత్వం చేతగానితనంతో ప్రభుత్వ పాఠశాలల నుంచి నాలుగు లక్షల మంది విద్యార్థులు వెళ్లిపోవడం వాస్తవం కాదా? అని నిలదీశారు.
‘నాడు-నేడు’ అంటూ పీక్ పబ్లిసిటీ చేసుకున్న జగన్ అండ్ కో పాఠశాలల్లో బల్లలు, తాగునీరు, టాయిలెట్లు వంటి కనీస సౌకర్యాలూ కల్పించలేదని ధ్వజమెత్తారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని లోకేశ్ తెలిపారు.విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు 16వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్నట్లు ‘ఎక్స్’ వేదికగా పేర్కొన్నారు. సంస్కరణలతో మన విద్యా వ్యవస్థను దేశంలోనే నంబర్ వన్‌గా నిలబెట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.



## ‘మహా’ ఓటమి తర్వాతైనా కాంగ్రెస్ మారాలి

**విశ్వంభర, హైదరాబాద్:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాతైనా కాంగ్రెస్ పార్టీ మారాలని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గంలోని లగచర్లకు నేతలెవరూ వెళ్లకుండా అడ్డుకొంటున్నారని, తెలంగాణలో ప్రజాస్వామ్యం లేకుండా పోయిందని విమర్శించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ‘‘మహారాష్ట్రలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారు. లగచర్లలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేస్తున్నామని సీఎం అబద్ధాలు చెబుతున్నారు. ఫార్మా సిటీ ఏర్పాటు చేస్తున్నట్లు జులై 19న గెజిట్ విడుదల చేశారు. ప్రజల నుంచి వ్యతిరేకత రావడంతో పారిశ్రామిక కారిడార్ అని మాట మార్చారు. నిజాన్ని నిర్భయంగా అంగీకరించి పాత గెజిట్‌ను ఉపసంహరించుకోండి. పారిశ్రామిక కారిడార్ పేరుతో కొత్త గెజిట్ విడుదల చేస్తేనే ప్రజలు నమ్ముతారు. సీఎం రేవంత్ లగచర్లకు వెళ్లి అక్కడి ప్రజలతో మాట్లాడాలి. అంతే తప్ప పోలీసులను ఉపయోగించి అక్రమ కేసులు పెడితే కుదరదు. కాళేశ్వరం ప్రాజెక్టుపై గతంలో గోబెల్స్ ప్రచారం చేశారు. ఇప్పుడేమో కాళేశ్వరం నుంచి 20 టీఎంసీల మంచినీటిని హైదరాబాద్‌కు తీసుకెళ్తామని చెప్పి టెండరక్లు పిలవాలంటున్నారు. కాళేశ్వరం కూలిపోతే.. మరి 20 టీఎంసీలు ఎలా తీసుకెళ్తామంటున్నారు?’’ అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

## మా ఇల్లు బఫర్ జోన్‌లో లేదు..

- ‘‘సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తల్లో వాస్తవం లేదు
- 44 ఏళ్ల క్రితం మా నాన్న నిర్మించిన ఇంట్లోనే ఉంటున్నాం
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్లారిటీ



**విశ్వంభర, హైదరాబాద్:** తన ఇల్లు విషయంలో వస్తున్న వార్తలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టత ఇచ్చారు. మధురానగర్‌లో తన ఇల్లు బఫర్ జోన్‌లో ఉందంటూ వస్తున్న వార్తల్లో వాస్తవం లేదన్నారు. ఈ అంశంపై ఆయన స్పందిస్తూ.. ‘‘సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తల్లో వాస్తవం లేదు. 44 ఏళ్ల క్రితం మా నాన్న నిర్మించిన ఇంట్లోనే ఉంటున్నాం. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కొందరు దుష్ప్రచారం చేస్తున్నారు. ఒకప్పటి పెద్ద చెరువునే 25 ఏళ్ల క్రితం కృష్ణకాంత్ పార్కుగా మార్చారు. కృష్ణకాంత్ పార్క్‌కు మా ఇంటికి మధ్య వేలాది ఇళ్లు ఉన్నాయి. చెరువు కట్టకు దిగువన 10 మీటర్లు దాటితే బఫర్ జోన్‌పరిధిలోకి రావు. మా ఇల్లు చెరువు కట్టకు దాదాపు కిలోమీటర్ దూరంలో ఉంది’’ అని తెలిపారు.

## పోలవరం ప్రాజెక్టులో రెండు దశలు లేవు

### ఎత్తుపై పీపీఏ క్లారిటీ

**ఢిల్లీ:** పోలవరం ప్రాజెక్టు ఎత్తుపై పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) స్పష్టత ఇచ్చింది. పోలవరం ప్రాజెక్టులో రెండు దశలు లేవని తేల్చి చెప్పింది. ఆర్టీఐ కార్యకర్త ఇనుగంటి రవికుమార్ ఆర్టీఐ కింద 14 అంశాలపై అడిగిన సమాచారానికి పీపీఏ సమాధానం ఇచ్చింది. ‘‘2021-23 మధ్య చెల్లింపులను రెండుగా చేయాలని రాష్ట్రం కోరింది. నిధుల రియంబర్స్‌కు ప్రాజెక్టును రెండుగా విభజించాలని కేంద్రాన్ని కోరింది. ప్రాజెక్టు ప్రతిపాదన నుంచి ఎత్తు అంశంలో రెండు దశల ప్రతిపాదన లేదు. నిర్వాసితుల పునరావాసం కోసం విభజించి పనులు చేయాలని సిఫారసు చేసింది. ఈ సిఫారసుతోనే జలశక్తి కార్యదర్శి తొలి ఫేజ్ కింద నిధులు ఆమోదించారు. దీనివల్ల ప్రాజెక్టులో తొలి ఫేజ్ అనేది తెరపైకి వచ్చింది’’ అని వివరణ ఇచ్చింది. ‘‘మట్టి తీయడం వల్లే గైడ్‌బండ్ కుంగింది. నిపుణుల ప్యానల్ సిఫారసు మేరకు కొత్త డి-వాల్ నిర్మించాలి. ఈ నవంబర్ నుంచి వచ్చే ఏడాది జులై మధ్య దీన్ని పూర్తి చేయాలి’’ అని తెలిపింది.



# శబరిమలకు పోటెత్తిన భక్తులు

## 9 రోజుల్లో 6లక్షల మంది దర్శనం




**శబరిమల:** కేరళలోని శబరిమలలో అయ్యప్ప ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. గతేడాదితో పోలిస్తే రెట్టింపు సంఖ్యలో భక్తులు శబరిమలకు తరలివస్తున్నారు. మండల-మకరవిళక్కు సీజన్‌లో భాగంగా మొదటి తొమ్మిది రోజుల్లోనే ఆరు లక్షల మందికిపైగా భక్తులు అయ్యప్పను దర్శించుకున్నారని దేవస్థానం (ట్రావెన్‌కోర్ దేవస్వాం) బోర్డు వెల్లడించింది. నవంబర్ 16న ఆలయం తెరచుకోగా.. ఇప్పటివరకు 6,12,290 మంది దర్శించుకున్నట్లు టీబీడీ అధ్యక్షుడు పీఎస్ ప్రశాంత్ వెల్లడించారు. సన్నిధానంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. గతేడాది ఇదే వ్యవధిలో కేవలం 3,03,501 మంది మాత్రమే దర్శించుకున్నట్లు తెలిపారు. పోలీసుల ముందస్తు చర్యలతో ప్రస్తుతం నిమిషానికి 80 మంది భక్తులు ఆలయంలోని పవిత్రమైన మెట్లను ఎక్కగలుగుతున్నారని చెప్పారు. గతేడాది రూ.13.33కోట్ల ఆదాయం రాగా.. ఈసారి ఇప్పటివరకు రూ.41.64కోట్లు విరాళాల రూపంలో వచ్చాయన్నారు. భక్తుల కోసం మెరుగైన వసతులు కల్పిస్తున్నామని.. వండిపెరియార్ సత్రం, ఎరుమేలి, పంబాలలో మూడు ఆన్‌లైన్ బుకింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. రద్దీని దృష్టిలో ఉంచుకొని పంబాలోని మనప్పురం ఆన్‌లైన్ కేంద్రం వద్ద విస్తృత ఏర్పాట్లు చేశామన్నారు. దర్శనం లేకుండా ఏ భక్తుడు కూడా తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి లేదన్నారు. ఇక పవిత్ర పంబా నదిలో దుస్తులు వదిలిపెట్టడమనేది ఆచారంలో భాగం కాదని, నదిని కలుషితం చేయవద్దని భక్తులకు విజ్ఞప్తి చేశారు.





వీ3 న్యూస్ ఆరవ వార్షికోత్సవం సందర్భంగా వృద్ధులకు ఆహార ప్యాకెట్లు పంచుతున్న వీ3 సిబ్బంది నాగసాయి, రాఘవేంద్ర



# యూపీలో సర్వే హింసాత్మకం

## ముగ్గురు మృతి, పోలీసులకూ గాయాలు

**సంభాల్:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని సంభాల్‌లో హింస చెలరేగింది. కోర్టు ఆదేశాలతో ఓ ప్రార్థనా మందిరంలో సర్వే నిర్వహిస్తున్న క్రమంలో ఘర్షణలు తలెత్తాయి. స్థానికులు, పోలీసులకు మధ్య జరిగిన ఘర్షణల్లో ముగ్గురు యువకులు మరణించారు. ఈ ఘటనలో అనేక మంది పోలీసులు తీవ్రంగా గాయపడ్డా-రు.న్యాయస్థానం ఆదేశాలతో సర్వే తలపెట్టిన బృందానికి స్థానికుల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురయ్యింది. వందలాది మంది స్థానికులు పోలీసులపై రాళ్లతో దాడికి పాల్పడ్డారు. పదుల సంఖ్యలో పోలీసులు, అధికారుల వాహనాలకు నిప్పంటించారు.దీంతో భారీ స్థాయిలో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. ఆందోళనకా-రులను చెదరగొట్టేందుకు ప్రయత్నించారు. టియర్‌గ్యాస్‌తోపాటు రబ్బర్ బుల్లెట్లు ప్ర-యోగించారు. పలువురు ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నామని, ప్రస్తుతం పరిస్థితి నియంత్రణలోనే ఉందని యూపీ పోలీసు ఉన్న-తాధికారులు వెల్లడించారు.

### అమెరికా కోర్టు సమన్లు ఇచ్చినా..

# ఇక్కడి ప్రభుత్వాలు మౌనమా?

## సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**విశ్వంభర, అమరావతి:** ప్రముఖ పారిశ్రామికవేత్త అదానీ ముడుపుల వ్యవహారంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ కేసులో అమెరికా కోర్టు సమన్లు ఇచ్చినా ప్రభుత్వాలు ఎందుకు మౌనంగా ఉన్నాయని ప్రశ్నించారు. గుజరాత్‌లో ఒక యూనిట్ రూ.1.99కి కొనేందుకు ఒప్పందం చేసుకుంటే.. ఏపీలో మాత్రం యూనిట్ రూ.2.49కు కొనుగోలు చేసేందుకు ఒప్పందం చేసుకోవడం కుట్ర కాదా? అని ప్రశ్నించారు. రూ.1,750 కోట్ల ముడుపులు ఇచ్చి దాదాపు రూ.లక్ష కోట్ల భారాన్ని ప్రజలపై మోపేందుకు గత ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుందని విమర్శించారు. ఈ వ్యవహారంపై సీఎం చంద్రబాబు స్పందించాలని, ఇందులో ప్రమేయం ఉన్నవారిపై కఠిన చర్యలు చేపట్టి క్రిమినల్ కేసులు బుక్ చేయాలని కోరారు. ఈ వ్యవహారంలో బాధ్యులను జైలులో పెట్టాలని డిమాండ్ చేశారు.






# పాక్‌లో భారీ నిరసనలకు పిలుపు..

# రాజధానిలో లాక్‌డౌన్!




**ఇస్లామాబాద్:** పాకిస్థాన్ లో భారీ నిరసనలకు తెహ్రీక్ -ఏ- ఇన్సాఫ్ (పీటీఐ) పార్టీ నేతలు పిలుపునిచ్చారు. మాజీ ప్రధాని, ఆ పార్టీ అధినేత ఇమ్రాన్ ఖాన్ ను జైలు నుంచి విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆయన మద్దతుదారులు రాజధాని నగరంలో నిరసనలు చేపట్టేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలోనే ఇస్లామాబాద్‌లో భద్రత దృష్ట్యా లాక్‌డౌన్ విధించారు. పలు కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇమ్రాన్ ఖాన్ ప్రస్తుతం జైలులో ఉన్న సంగతి తెలిసిందే. ఆయనను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఇమ్రాన్ మద్దతుదారులు భారీ నిరసనలకు సిద్ధమయ్యారు. ఇస్లామాబాద్‌లోని రెడ్ జోన్‌లో ఉన్న 'డీ చౌక్' ప్రాంత ప్రవేశద్వారం దగ్గర నిరసనలకు రావాలంటూ ఇమ్రాన్ సహాయకుడు, ఖైబర్ పఖ్తుంక్వా ముఖ్యమంత్రి అలీ అమీన్ ప్రజలకు పిలుపునిచ్చారు.

**డిమాండ్లు నెరవేర్చేవరకు అక్కడే..**

డిమాండ్లను నెరవేర్చేంత వరకు అక్కడే ఉండాలని ఖాన్ వీడియో సందేశంలో పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఇమ్రాన్ ఖాన్‌తో సహా పీటీఐ నేతలందరినీ విడుదల చేయడంతో పాటు.. ఎన్నికల్లో అవకతవకలు జరిగాయంటూ ఆరోపిస్తూ ప్రభుత్వ నేతలంతా రాజీనామా చేయాలంటూ డిమాండ్లు వినిపిస్తున్నారు. నిరసనల నేపథ్యంలో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. నిరసనకారులను అడ్డుకునేందుకు రాజధానికి వెళ్లే మార్గాలను బ్లాక్ చేశారు.

**సమావేశాలపై నిషేధం..**

అల్లర్ల జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో కీలక నగరాల్లో పోలీసు బలగాలు, పారామిలటరీ సిబ్బందిని మోహరించారు. మొబైల్ ఫోన్ సేవలను నిలిపివేశారు. నిబంధనల ప్రకారం ఏ విధమైన సమావేశాలు నిర్వహించడం, జనం గుమిగూడడంపై నిషేధం విధించారు. వాట్సాప్ మేనేజింగ్ సేవలను పరిమితం చేశారు. పోలీసులు ఓ ప్రకటనలో ఈ విషయాలను వెల్లడించారు. కాగా.. గతేడాది అల్ ఖాదిర్ ట్రస్టు కేసులో ఇమ్రాన్ ఖాన్‌ను పోలీసులు అరెస్టు చేయగానే.. ఆయన పార్టీ కార్యకర్తలు దేశ వ్యాప్తంగా నిరసనలకు దిగారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాలపై దాడులకు దిగారు.ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే.




# పోలవరం, కడప స్టీల్ సహా పలు అంశాలపై చర్చించాలని కోరాం



## లావు శ్రీకృష్ణదేవరాయలు

**ఢిల్లీ:** ఏపీకి సంబంధించిన పలు అంశాలపై పార్లమెంట్‌లో చర్చ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరామని తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు. సోమవారం నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆదివారం ఢిల్లీలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ''పోలవరం ప్రాజెక్టు పనులు మళ్లీ మొదటికి వచ్చాయి. ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందనే విషయంపై సభలో చర్చించాలని కోరాం. ఆయిల్ రిఫైనరీ, కడప స్టీల్‌ప్లాంట్‌తో పాటు విభజన చట్టం ప్రకారం రాష్ట్రంలో ఏర్పాటు చేయాల్సిన పెండింగ్ సంస్థల గురించి వెల్లడించాలని కోరాం. విజయవాడకు వచ్చిన వరదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నగరాల్లో వరదలు వచ్చినప్పుడు చేపట్టాల్సిన చర్యలు, దానికి సంబంధించిన నిధుల వినియోగంపై చర్చించాలని ప్రస్తావించాం. గోదావరి-పెన్నా నదుల అనుసంధానంపై అడుగులు ముందుకు పడలేదు. ఇది పూర్తిచేస్తే సుమారు 10లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. అందుకే నదుల అనుసంధానంపై చర్చించాలని విజ్ఞప్తి చేశాం. సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టేవారిపై చర్యలు తీసుకోవాలని.. దీనికోసం కఠిన చట్టం తేవాలని కోరాం. విదేశాలకు వలస వెళ్లే ఎంతోమంది అక్కడ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. వారికోసం చట్టం తీసుకురావాలని కేంద్రం దృష్టికి తీసుకెళ్లాం'' అని లావు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు.

## కొద్దిపాటి భూమి ప్రభుత్వం

# గుంజుకుంటే జీవనం ఎట్లా?

**▪ నిరసనను దాడిగా చిత్రీకరించి గ్రామస్థులపై పాశవిక నిర్బంధం హేయమైన చర్య ▪ కాంగ్రెస్ ఏడాది పాలనకు పరాకాష్ట లగచర్ల ఘటన**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరుగ్యారెంటీలతో పాటు చెప్పిన ఏడో గ్యారంటీ ప్రజాస్వామ్య పరిరక్షణ, గత ఏడాది పాలనకు పరాకాష్ట లగచర్ల ఘటన, రైతులు తమ గ్రామాలలో ఫార్మా కంపెనీలు రావడం వలన జరిగే విధ్వంసాల తో పాటు తమకు ఉన్న కొద్దిపాటి భూమి ప్రభుత్వం గుంజుకుంటే జీవనం ఎట్లా అనే ఆలోచనతో గత ఆరు నెలలుగా అన్ని రాజకీయ పార్టీ కార్యాలయాలకు తిరిగి మా గ్రామంలో ఫార్మా వద్దని వేడుకున్నారు, ప్రభుత్వం ముందు రైతులు వినిపించిన రోదన అరణ్య రొదనైంది, మరో వైపు రైతులకు బెదిరింపు లు మొదలయ్యాయి ఇలాంటి స్థితి లో పోరాటం తప్ప మరో మార్గం లేదని నిర్ణయానికి వచ్చి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుణ్ణి నిర్బంధించి ఫార్మా ఆలోచన మార్చుకోవాలని హెచ్చరించారు. అయినా బెదిరింపులు భరితెగించాయి తప్ప బాధ తీరలేదు. ఇటీవల కలెక్టర్ గ్రామ సభ పెడితే ప్రజలు బహిష్కరించి నిరసన తెలుపారు తమంతా లగచర్లలో ఉన్నామని మీరే ఇక్కడికి రావాలని అధికారులను కోరారు. కలెక్టర్ వచ్చిన తర్వాత తమ బాధను, ఆవేదనను వెలిబుచ్చారు. మా ప్రాణాలు పోయినా భూములు ఇవ్వమని మూకుమ్మడిగా నినదించారు. కాళ్ల కింద ఉన్న భూమి కనుమరుగు అవుతుందని ఆవేదనతో ఆగ్రహించారు, అధికారులను నిలదీశారు నిరసన తారాస్థాయి కి చేరడం తో అధికారులు వెనుదిరిగారు. నిరసనను కాంగ్రెస్ నాయకులు దాడి గా, కలెక్టర్ పై హత్య ప్రయత్నం గా వెంటనే ప్రచారానికి అందుకోని రైతులను గుండాలుగా రౌడీ మూకలుగా చిత్రీకరించారు. నిరసన వార్త దావానంలా వ్యాపించడం తో వికారాబాద్ కలెక్టర్ ఉద్యోగులు నిరసనకు దిగారు. కలెక్టర్ లగచెర్ల నుండి రాగానే ఉద్యోగులకు నాపై ఎలాంటి దాడి జాగలేదని రైతులు ఫార్మా కంపెనీకి భూములు తీసుకోద్దని అన్నారని ఆందోళన అవసరం లేదని చెప్పి ఉద్యోగులను కార్యాలయాలకు పంపించారు. ముఖ్యమంత్రి నియోజకవర్గం లో నిరసన జరగడం భరించలేని ప్రభుత్వం వివిధ సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూ ప్రజలని చైతన్యం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని టార్గెట్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించి ,నిరసనను దాడి గా చిత్రీక రించి గ్రామస్థులపై పాశవిక నిర్బంధాన్ని అమలు చేసింది, వందలాది పోలీసులతో గ్రామాలను దిగ్బంధనం చేసి వందలాది రైతు కుటుంబాలపై దాడి చేసి దొరికిన ప్రతి ఒక్కరినీ అరెస్ట్ చేయడానికి ప్రయత్నం చేసింది, సంఘటన జరిగిన వెంటేనే శాసనమండలి ప్రతిపక్ష నేత మధుసూదన్ చారి నేతృత్వం లో గ్రామాన్ని సందర్శించి బాధితులను కలవడానికి ప్రయత్నిస్తే అరెస్ట్ లు చేసి



అడ్డుకున్నారు, లగచర్ల పాకిస్తాన్ లో ఉన్నట్లు పోలీస్ ఎవరిని గ్రామం లోనికి పోనివ్వకుండా చెక్ పోస్ట్ ఏర్పాటుచేశారు. ప్రజాప్రతినిధులను జర్నలిస్టులను, ప్రజాసంఘాలను అడ్డుకుని పోలీస్ రాజ్యం గా తెలంగాణను మార్చారు. కనీసం మహిళా సంఘాలను కూడా వదలలేదు ,నిరసన తెలుపిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను అరెస్ట్ చేస్తే బీఆర్ఎస్ కుట్ర గా అభివర్ణించడం ఇబ్బంది అవుతుందని కేవలం బీఆర్ఎస్ సానుభూతి పరులను నాయకులను మాత్రమే అరెస్ట్ చేసి ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్రగా కేసులు నమోదు చేసి వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించి తమ పద్దతులతో థర్డ్ డిగ్రీ ప్రయోగించి 21 మందిని రైతులను జైల్ కు తరలించింది, అనేకమందిని స్థానిక పోలీస్ స్టేషన్ లలో అక్రమ నిర్బంధం లో ఉంచారు,ఇందులో వనపర్తి లో ఐటీఐ చేస్తున్న విద్యార్థి, ఉదయం నుండి సమగ్ర సర్వే లో పాల్గొంటున్న రాఘవేంద్రయాదవ్ అనే ఉద్యోగి ఇరువురు సంఘటన జరిగినప్పుడు లేకున్నా కేవలం వారి కుటుంబ సభ్యులు నిరసనలో పాల్గొన్నారనే అక్కసుతో అరెస్ట్ చేశారు, ఫార్మా కంపెనీల కోసం కేసీఆర్ ప్రభుత్వం ముచ్చర్ల లో 13 వేల ఎకరాలు సేకరించింది ఒకే దగ్గర ఫార్మా కంపెనీలు ఏర్పాటు చేస్తే కాలుష్యాన్ని నియంత్రించడం తో పాటు ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని భావించింది, గత అనుభవాలను దృష్టి లో పెట్టుకుని కేసీఆర్ ప్రభుత్వం ఫార్మా కంపెనీలు ఒకే దగ్గర ఉండడం అవసరమని భావించింది, ఇప్పటికే పఠాన్ చెరు,పోలేపల్లి,దోతిగూడెం,జిన్నారం,కొత్తూరు, చౌటప్పల్,వంటి ప్రాంతాలలో ఫార్మా కంపెనీలు సరైన అధునాతన కాలుష్య యంత్రాలు ఏర్పరచక పోవడంవలన వెదజల్లుతున్న తీవ్ర కాలుష్యం ప్రజల పై దుష్ప్రభావం ఏర్పడుతున్నదని పర్యావరణ నిపుణులు, ప్రజాప్రతినిధులు ఆందోళన చేస్తున్నారు, ప్రభుత్వం నుండి అనేకరకాల సబ్సిడీలు పొందుతూ, ప్రజల ఆరోగ్యం విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోవటం లేదు. వివిధ గ్రామాలు ఎదురుకొంటున్న అనారోగ్యకర పరిస్థితులుచూసి ముచ్చర్ల లో ఫార్మా హబ్ ఏర్పాటుకు బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయిస్తే కేసీఆర్ ఆనవాళ్ల ను తుడిచేస్తామని కలలుకంటున్న రేవంత్ రెడ్డికి13 వేల ఎకరాల పై కన్ను పడి దానిని ఫోర్త్ సిటీ గా మార్చి, ఫోర్ బ్రదర్స్ ద్వారా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడానికి ఫార్మా కంపెనీలు ఇతర జిల్లాలకు తరలించే కుట్ర జరుగుతున్నది, అందులో భాగమంగానే కొడంగల్, న్యాలకల్ ను ఎంచుకున్నారు న్యాలకల్ మండలం లో ఉన్న అధిక గ్రామాలు ఇప్పటికే నిమ్జ్ పేర భూములు పోయాయి మిగిలిన గ్రామాలు ఫార్మా పేర తీసుకొని మండల అస్థిత్వాన్ని కాలరాసి ప్రజలను నిరాశ్రయులను చేస్తున్నది, లగచెర్ల గ్రామం లో ఉన్న రైతులు జరుగుతున్న విషయాలు ఎప్పటికప్పుడు స్థానిక మాజీ శాసనసభ్యుడు నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారికి వివరించి భూములు కాపాడాలని కోరారు ప్రజాస్వామ్య పద్ధతిలో రాజ్యాంగబద్ధంగా నిరసనలు తెలుపాలని తాము పూర్తిగా అండగా ఉంటామని చెప్పునందుకు నరేందర్ రెడ్డి, కేటీఆర్ ని కుట్రదారులుగా కేసు నమోదు చేసి అక్రమంగా నరేందర్ రెడ్డి ని అరెస్ట్ చేసి జైల్ కు పంపారు కేటీఆర్ ను అరెస్ట్ చేస్తామని ప్రయత్నిస్తున్నారు, రైతులది ముమ్మాటికి ధర్మాగ్రహంతో కూడిన నిరసన గా ప్రభుత్వం గుర్తుంచి వెంటనే విడుదల చేసి రైతు ల తో చర్చించి సమస్యకు పరిష్కారం వెతకాలి, రైతుల ఆగ్రహాన్ని చల్లారిచే బాధ్యత ముఖ్యమంత్రి స్వయంగా తీసుకోవాలి, కానీ అలాంటి ప్రయత్నాలు జరగక పోగా రెచ్చగొట్టే ప్రకటనలు చేసింది,ప్రజలకు ఇచ్చిన హామీల వైపల్యం పై ప్రశ్నిస్తున్న కేటీఆర్ హరీష్ రావు ల పై ఉన్న కోపం తీర్చుకోవడం కోసం లక్ష బైనక్యులర్లతో వెతుకుతూ వారిని నిర్బంధించి బలమైన గొంతులను ప్రజలనుండి వేరి చేయాలని కుట్రలకు పాల్పదుతున్నది, బి ఆర్ ఎస్ ను రాజకీయంగా ఎదురుకునే సత్తా లేక రైతులపై కసి తీర్చుకోవడం దుర్మార్గం, ఏడాది పరిపాలన పై అన్ని వర్గాల ప్రజలు ఆగ్రహం తో ఉన్నారు ఏ ఒక్క హామీ అమలు జరుపకుండా, గత ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు కూడా ఇవ్వకుండా వేధిస్తున్నది, హామీ లు అమలుచేయండి అని అడిగిన ప్రజల పై దభాయింపుల రాజకీయాలు ఏమిటని %ఎతీం% నాయకులు ప్రశ్నిస్తున్నారు, అధికారం లో కి వచ్చి ఏడాది కాకముందే తీవ్ర వ్యతిరేకత తెచ్చుకున్న ఏకైక ప్రభుత్వం రేవంత్ ప్రభుత్వం చరిత్ర లో నిలిచిపోతుంది, లగచర్ల ఘటన పై బీజేపీ దుర్మార్గంగా ప్రభుత్వాన్ని వెనకేసుకొస్తూ సమస్యను పక్కదారి పట్టించడానికి మూసి నిద్ర పేరుతో డ్రామాలాడుతుంది, ఢిల్లీ,జార?ండ్ లాంటి ప్రాంతాలలో అదానీ, అంబానీ పెట్టుబడులను వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్ తెలంగాణ లో రామన్నపేట లో సిమెంట్ ఫ్యాక్టరీ కి భూములు కేటాయిస్తూ సహకరిస్తున్నది. కాలుష్యానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ నాయకత్వం లో ప్రజలు ఉద్యమిస్తే బిజెపి కాంగ్రెస్ ఒక్కటై ప్రజాభిప్రాయాన్ని పక్కదారి పట్టిస్తున్నారు దేశ ప్యాప్తంగా జాతీయ పార్టీలు ప్రజల పట్ల అనుసరిస్తున్న దుర్మార్గ వైఖరిని కేటీఆర్ గారు ఢిల్లీ లో బట్టబయులు చేశారు, లగచర్ల బాదితులు తమకు న్యాయం జరగాలని జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ కు, మానవ హక్కుల సంఘానికి నివేదించారు. జాతీయ ఎస్సి కమిషన్ సభ్యులు గ్రామాన్ని సందర్శించి ప్రజల నుండి అనేక విషయాలు అడిగి జరిగిన నిర్బంధ వివరాలు సేకరించారు, జైల్ లో ఉన్న రైతులను కలిసి వారి బాధను, ఆవేదనను విన్నారు కేంద్రం ఏమీ చేస్తుందో వేచి చూడాలిసిన స్థితి,కేంద్ర మానవ హక్కుల కమిషన్ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి నోటీస్ పంపి వివరణలు కోరింది, గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కి మద్దతు ఇచ్చిన వామపక్ష పార్టీ బృందాలు కూడా లాగచర్ల పై ప్రభుత్వ నిర్బంధాన్ని స్వయంగా పర్యటించి ఖండించారు,మహారాష్ట్ర ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా ఓడిపోయింది. ఇటీవల కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ లో ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ప్రజలు నమ్మారు. బీజేపీ కి ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఉన్నా వాటిని సరైన రీతిలో కాంగ్రెస్ ఉపయోగించడంలో విపలమైంది. ఎప్పటికైనా ప్రజా వ్యతిరేఖ చర్యలకు స్వస్తి పలకకపోతే దేశవ్యాప్తంగా ఇటువంటి పలితాలే ఎదురుకాక తప్పదు. రైతులు ఎన్ని పోరాటాలు, నిరసనలు, ఉద్యమాలు చేసినా, ప్రజల జీవితాలను అతలాకుతలం చేసే ఫార్మా కంపెనీలు ఏర్పాటుచేస్తామని ప్రభుత్వం తెగేసి చెబుతున్న సందర్భంలో ప్రజాస్వామ్యానికి విఘాతం కలుగుతున్నప్పుడు, ప్రజల రోదనలు ఆక్రోశంగా మారుతున్నప్పుడు చూస్తూ కూర్చుంటే అందరం దోషులుగా నిలిచిపోతాం. రాజకీయాలకు అతీతంగా లగచర్ల రైతులకు అండగా నిలబడి ప్రభుత్వ దమన నీతిని ఎదిరిద్దాం, ఎన్ని నిర్బంధాలు విధించినా మొక్కవోని ధైర్యం ప్రదర్శిస్తున్న రైతుల పక్షాన విశాల ప్రజా ఉద్యమానికి సన్నద్ధమవుదాం.



దేవిప్రసాద్,
తెలంగాణ బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్

# తెలుగు భాషా సాహిత్యాల పునర్వైభవం సాధ్యపడుతుందా...?

నేడు సమాజంలో అన్ని రంగాల్లోనూ యాంత్రిక యుగ ఫలితాలు తమదైన ముద్రలు వేస్తున్నాయి. సమకాలీన సాహిత్యం వాటికి అతీతంగా ఉండలేదు. రాజకీయాలు అన్ని స్థాయిల్లోనూ స్వైర విహారం చేస్తున్నాయి. రోజురోజుకీ సమాజంలో విలువలు మారుతున్నాయి. ఒకప్పుడున్న స్పందన నేటి యువతలోకనుమరుగవుతుంది. క్రొత్త ప్రక్రియలో ఆలోచనలు మొదలైనా వాటికి అనువైన భాషా పటిమ అరుదైపోతుంది. ఇతర భాషల ప్రభావం తెలుగు వారి ఆలోచనలపై,తెలుగు భాష పై బలంగా ఉందని చెప్పక తప్పదం లేదు. భాష ఏదైనా భావం ప్రధానమని ప్రక్రియ ఏదైనా సందేశంముఖ్యమనే భావనలు బలంగా నాటు కుంటున్నాయి. అయినప్పటికీ సాహిత్యం వ్యాపారానికి దాస్యం చేయడం తగ్గడం లేదు. స్వతంత్రంగా నిలిచి మన గలిగే సాహసం మన తెలుగు సాహిత్యానికి ఇంకా రాలేదని చెప్పక తప్పదు. అసలు ఎప్పటికైనా వస్తుందా? అన్న సందేహం మాత్రం కలుగక మానదు. పాఠకుల చేతుల్లోకి వచ్చిన సాహిత్యం తమంతట తాము స్వేచ్ఛగా వారి ఇష్టానుసారం వచ్చిందనే నమ్మకం పోతుంది. ఎవరో ఎక్కడో నిర్దేశించిన నిర్ణయాలకు అనుగుణమైన కవితలు, వ్యాసాలు మాత్రమే వెలుగు చూస్తున్నాయి. 'సాహిత్యం నాకేం చేసింది,' అన్న సామాన్యుని ప్రశ్న అలాగే నిలిచిపోయింది ఏం చేయాలో తెలియక.



ప్రపంచమంతా తెలుగుజాతి అతివేగంగా పాకుతుంది. ఆయా సమాజాల్లోని మంచిని నేర్చుకుంటుంది. వాటిలోని చెడు నీడలు కూడా కొంత పడక తప్పడం లేదు. ఇలా అన్ని రకాల మంచి చెడులు కలగలిపిన నవతరం భూమిని అంతా చుట్టుకొస్తుంది. స్వరాష్ట్రం వదిలి సముద్రాలు దాటి వివిధ రకాల సమాజాల్లో మనుగడ సాగిస్తుంది. రకరకాల వృత్తుల్లో వైవిధ్యంతో కూడిన ప్రవృత్తులతో జీవనం నడుస్తోంది. కొత్త తరం పుట్టుకొస్తుంది. పాతనీరు ఒకసారి వెనక్కి తిరిగి చూద్దామనుకుంటే కొత్తనీరు శరవేగంగా ముందుకు పరవళ్ళు తొక్కుతూ దూసుకు వస్తుంది. తరాల సంఘర్షణ ఎక్కడైనా ఉండేది. తమ సంస్కృతికి భిన్నంగా ఉండే సంఘంలో బ్రతికేటప్పుడు మరిన్ని అనుభవాలు ఎన్నో.

కన్నతల్లి మీద మాతృభాష మీద మమకారం గోరుముద్దలతో వచ్చేది. ఎక్కడున్నా మరోచోట ఏం జరుగుతుందో అన్న కుతూహలం సాధ్యమే. ఈ రెండింటిని జోడించి ఈనాటి సాహిత్య ప్రక్రియల ద్వారా పాఠకులకు అందించడమే మంచి ప్రయత్నం. సాహిత్య రంగంలో ఆధునిక పరిశోధనా ప్రక్రియలు తలెత్తి చూసాయి.నేటి సమాజంలో చాటు కవిత్వం నుంచి జానపద గీతాలు వరకు సంప్రదాయ సాహిత్యం నుంచి పల్లె పాటల వరకు జరుగుతున్న విశ్లేషణలు పరిశోధనలు వెలుగులోకి వచ్చాయి. పండితులు తీసి పారేసిన పల్లె పదాల్లో ఎంతెంత సాహిత్యం సామాజిక స్పృహ చైతన్యం ఉన్నాయో సప్రమాణికంగా కొన్ని నిరూపించబడ్డాయి. కొన్ని పరిశోధనలు తెలుగు సాహిత్యంలో నాటి నుండి నేటిదాకా మూడు పువ్వులు ఆరు కాయలుగా ఎలా పెరిగిందో సార్వభౌముల నుంచి సామాన్య పౌరుల వరకు సమకాలీన సాహిత్యాన్ని ఎన్నెన్ని కుచ్చు పల్లకి లెక్కించి అందలాల మీద కూర్చోబెట్టారో అర్థం అవుతుంది. మరుగుపడిన రాజులు జమీందారుల సాహిత్య సేవ కవిత వాత్సల్యాలు తొంగి చూసాయి. వారి చూపులతో సమాజాన్ని నూతన యుగంలోకి నడిపించడానికి నడుము కట్టిన వ్యవహార భాష కొరకు ఉద్యమం సాగించిన గిడుగు రామమూర్తి పంతులు గారి వంటి వారి ఉద్యమాలు సాహిత్యంలోనూ సామాజి కంగానూ పట్టుదలతో పని చేస్తున్నట్టు తెలియవస్తుంది. పద్యం కథానిక వంటి సాహిత్య ప్రక్రియలు చిగురింపజేసాయి. మరికొన్ని ఆలోచనలు తులనాత్మక సాహిత్య పరిశోధనలు ఎన్నో విషయాలు వెలుగులోకి తెచ్చాయి.

ముఖ్యంగా తెలుగు కన్నడ సాహిత్యాలు ఇతిహాసాలు ప్రజా కవిత్వాలు పరిశీలింపబడ్డాయి. తెలుగు సాహిత్యం విలాసాల వయ్యారాలు విరివిగా పోశాయి. ప్రాంతీయ సాహిత్య సౌరభాలు విరిజిమ్ముతున్నాయి. నలుచెరుగుల కమ్మని తెలుగుపై ఇతర భాషల ప్రభావం ఎలా ఉందో వివరంగా చేసిన పరిశోధనలు కూడా వెలుగులోకి వస్తున్నాయి. ఆర్ష సంస్కృతి వేసిన ముద్రలు నేటి సమాజంలోని వివిధ ఆచార వ్యవహారాల్లో ఎలా గట్టిపడ్డాయో ద్యోతకమవుతుంది. రామాయణ మహా భార తాలు మనకు ఇచ్చే సందేశాలే కాక ఇతర భాషలతో పోలిస్తే ఆ కావ్యాలు తెలుగులో ఏ స్థాయిలో ఉన్నది తేలింది. గుండెలో నిండుగా ఉన్న దేశభక్తిని ఎలా ప్రభావితం చేస్తుందో ఎన్నో రచనల ద్వారా వ్యక్తమౌతుంది.

ఆధునిక వాణిజ్య విధానం విమర్శనాత్మకంగా విశ్లేషించబడింది. తెలుగు భాషా సంస్కృతులపై స్వీయ అభిమానాన్ని పెంచేటంత అభిమానం కుండపోతగా కురుస్తున్నది. గత వైభవానికి పెద్ద పీటలు వేసిన వర్తమాన స్థితిగతులకు అద్దం పట్టి కథలు కవితలు ఎన్నో తమ స్థానం కాపాడుతున్నాయి. సమాజంలోని అతి చిన్న సమస్యలను తీసుకొని చక్కటి పరిష్కార మార్గాలు సూచించిన తీరు ప్రశంసనీయంగా ఉంది. వాటి శైలి స్థాయి చాలా ఉన్నతంగా ఉందని చెప్పక తప్పదు. ఇలా ఎన్నో వింత ఆలోచనలతో కొత్త ఆవేదనలు కొంగ్రొత్త రుచులతో మునుమందుకు సాగాలి. తెలుగు భాషా సంస్కృతులు విశ్వమంతా వెల్లివిరియాలి. అందుకని తెలుగు భాషావేత్తలు, భాషాభిమానులు నడుము కట్టి కలిసికట్టుగా ముందుకు సాగాలి. తెలుగు భాషా సాహిత్యాలు పునర్వైభవం పొందాలి.



“సాహిత్య కళా విభూషణ”
కాళోజీ ప్రతిభా పురస్కార గ్రహీత
చౌదారి నరసింహారావు
కవి,పత్రికారచయిత,విశ్లేషకుడు
న్యూ నాగోలు, భాగ్యనగరం

## కేటీఆర్‌ని కలసిన రామ్ నర్సింహా గౌడ్



విశ్వంభర, బంజారాహిల్స్: బంజారాహిల్స్ లోని బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్ లో ఆదివారం భారస పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు కేటీఆర్ ని గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ వీరమళ్ళ రామ్ నర్సింహా గౌడ్ మర్యాదపూర్వకంగా కలశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లాలో భారస పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న రామ్ నర్సింహా గౌడ్ ని అయన అభినందించారు.

## నక్సలైట్లు హతమార్చిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు



విశ్వంభర, భద్రాద్రి కొత్తగూడెం: ఇటీవల వాజేడు పరిధిలో నక్సలైట్లు హతమార్చడంతో ప్రాణాలువిడిచిన ఇరువురు కుటుంబ సభ్యులను ఆదివారం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకటరావు పరామర్శించి, ఆర్థికసాయం అందించారు. ఆ కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పిల్లల చదువులకు తోడ్పాటు అందిస్తామని, ప్రభుత్వం తరపున అవసరమైన సహాయం అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కుటుంబసభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## తలకొండపల్లి లో బీజేపీ నాయకుల సంబరాలు

- మహారాష్ట్ర విజయంపై బీజేపీ, బీజేవైఎం నాయకుల హర్షం



విశ్వంభర, తలకొండపల్లి: శనివారం వెలువడిన మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల ఫలితాలలో బీజేపీ పార్టీ అధికారం సాధించిన సందర్భంగా తలకొండపల్లి మండల కేంద్రంలో శనివారం రాత్రి బాణాసంచా కాల్చి, మిఠాలు పంచి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు దుగ్గపురం తిరుపతయ్య, శానమోని పాండు ముదిరాజ్, బక్కి కుమార్ ముదిరాజ్, నిలకంఠ పాండు, పద్మ అనిల్ ముదిరాజ్, పోతుగంటి మహేష్, పుట్ట లక్ష్మయ్య ముదిరాజ్, పద్మ వెంకటేష్ ముదిరాజ్, ఉప్పనమోని మల్లేష్ ముదిరాజ్, కుమార్ గౌడ్, అశ్వ నర్సింహా, పద్మ రాము ముదిరాజ్, కృష్ణ యాదవ్, నూకం మహేష్ ముదిరాజ్, పద్మ గణేష్ ముదిరాజ్, రమేష్ గౌడ్, ఈసారి బాలకృష్ణ ముదిరాజ్, పుట్ట నాగరాజు ముదిరాజ్, భాషమోని కిషోర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



విశ్వంభర, మహబూబాబాద్: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డాటా ఎంట్రీ నేపథ్యంలో 25 నవంబర్ 2024 సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ శనివారం ఒక ప్రకటన లో తెలిపారం. జిల్లాలోని అధికారులకు, నిర్వహణ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేల, డాటా ఎంట్రీ విధుల లో ఉన్నందున ఎవరు అందుబాటులో ఉండరు, కావున ప్రజలు దీనిని గమనించి ఈ సోమవారం ప్రజావాణి దరఖాస్తులతో కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని ఆయన ఒక ప్రకటన లో తెలిపారు.

## గద్దర్ విగ్రహ నిర్మాణానికి ఎమ్మెల్యే కసిరెడ్డి భూమి పూజ



విశ్వంభర, కల్వకుర్తి: కల్వకుర్తి మండల కేంద్రంలో ప్రజా యుద్ధ నౌక గద్దర్ విగ్రహా నిర్మాణానికి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా సాంస్కృతిక సారథి ఛైర్మన్ కీశే గద్దర్ కూతురు వెన్నెల పాల్గొన్నారు. సందర్భంగా వారిని, కవులు, కళాకారులను క్యాంపు కార్యాలయంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద కుమార్, వెల్దండ భూపతిరెడ్డి, వెంకటయ్య గౌడ్, కవులు, కళాకారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సర్వే డేటా ఎంట్రీ కీలకమైనది

- డోర్ లాక్, వలస వెళ్ళిన వారి వివరాలు ఫోన్ కాల్ ద్వారా సేకరించాలి
- సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్
- సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



విశ్వంభర, మహబూబాబాద్: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందని, సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం ఉదయం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జార?ండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ సర్వే డేటా ఎంట్రీ లో నాణ్యత చాలా ముఖ్యమైందని, ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించిందని తెలిపారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తాయి కాబట్టి వారికి ఫోన్ కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమ బద్ధకరించుకోవాలని, వారిని అందుబాటులో ఉండమని కోరాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలు మొదలైన వారి వివరాలను జాగ్రత్తగా క్రమబద్దరీకరించుకోవాలని తెలిపారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని, ఈ పాఠశాలలో ఆహారం, పరిశుభ్రత పై ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టికి సాధించిందని, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు తలెత్తకూడదనే మెస్, కాస్మోటిక్స్ చార్జీలను ప్రభుత్వం పెంచిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఫుడ్ పాయిజన్, అపరిశుభ్రత వంటి అంశాలకు తావు లేకుండా కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి కలెక్టర్ అండ్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు.

### మోడీ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు

## నిరసనగా ఈ నెల 26న నిరసన ప్రదర్శన

### ఐఎఫ్‌టీయు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పర్వత కోటేష్, లింగన్న పిలుపు



విశ్వంభర, మహబూబాబాద్: నరేంద్ర మోడీ సర్కార్, కార్మిక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా నవంబర్ 26న దేశవ్యాప్తంగా జరిగే నిరసన ప్రదర్శనల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో జరిగే నిరసన ప్రదర్శన లో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని బట్టు అంజయ్య స్మారక భవనంలో కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టీ యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కామ్రేడ్ పర్వత కోటేష్ కామ్రేడ్ హలవత్ లింగన్నలు మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ 10 సంవత్సరాల పరిపాలన ఎన్నికల వాగ్దానాలు విస్మరించి, అన్నదాత రైతన్నకు, సంపద సృష్టికర్త కార్మిక వర్గానికి మరణ శాసనం లిఖించాడని అన్నారు. ఉపాధి భద్రత అంటూ ప్రగల్బాలు పలికి దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలని బహిరంగంగా అమ్మేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. బడా పారిశ్రామికవేత్తల ముసుగులో ప్రజా సంపదను కొల్లగొడుతున్న వారికి మోడీ అండగా నిలుస్తున్నారని, ఈ తొమ్మిది సంవత్సరాల్లో బీజేపీ 13 లక్షల 86 వేల రూపాయలు పారిశ్రామికవేత్తలకు రుణమాఫీ ప్రకటించి, కార్మికుల కనీస వేతనం అమలు చేయకపోవడం దుర్మార్గమని దుయ్యబట్టారు. దేశ సంపదలో 40 శాతం సంపద ఒక్క శాతం మంది చేతిలో కేంద్రీకృతమై ఉందని ఆయన తెలిపారు. ప్రజలపై పన్నుల భారం, కార్పొరేట్లకు భారీ నజరాణాలు ప్రకటించి, కార్మిక, కర్షకులకు కన్నీళ్లు మిగిల్చిన మోడీని చరిత్ర క్షమించదని అన్నారు. ప్రపంచంలోని 191 దేశాల జాబితాలో భారత దేశ పరిస్థితి ఆకలిలో 107, పర్యావరణంలో 180 స్థానంలో ఉండడానికి మోడీ ప్రజా వ్యతిరేక విధానాలే కారణమని అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను, వ్యవసాయ వ్యతిరేక మూడు నల్ల చట్టాలను మోడీ సర్కార్ వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలకు నిధుల కోత విధిస్తూ, ప్రజల్ని సమస్యల సుడిగుండంలో నెట్టివేస్తూ, మత భావోద్వేగాలను రెచ్చగొడుతున్నారని, కార్మిక వర్గం ఐక్యంగా మోడీ కుట్రలను ఓడించాలని, 2024 నవంబర్ 26 న జరిగే దేశవ్యాప్త నిరసన కార్యక్రమంలో రైతు-కూలీలు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం ఐఎఫ్టీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి జబ్బర్ జిల్లా నాయకులు తెలబోయిన లక్ష్మయ్య సయ్యద్ నిజాముద్దీన్ తెలబోయిన కృష్ణ తల్లి ఏకాంబరం తతదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 26న జరిగే ర్యాలీని జయప్రదం చేయాలి



విశ్వంభర, మహబూబాబాద్: నరేంద్ర మోడీ సర్కార్ అధికారం కొచ్చిన నాటి నుండి రైతు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ రైతులను, కార్మికులను నట్టేట ముంచే చట్టాలతో నరకయాతన పెడుతున్నారని దీనిని నిరసిస్తూ సంయుక్తా కిషాన్ మోర్చా, సెంట్రల్ ట్రేడ్ యూనియన్స్ ఆఫ్ జాయింట్ ప్లాంట్ ఫామ్ లా ఆధ్వర్యంలో ఈనెల 26న జరిగే ర్యాలీని జయప్రదం చేయాలని రోరారు. అనేక ఉద్యమాలు చేసినా మోడీ సర్కార్కు చీమకుట్టినట్టు లేదని ఇప్పటికైనా మోడీ సర్కార్ రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను, ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని కోరుతూ ఈనెల 26న మహబూబాబాద్ పట్టణంలో వ్యవసాయ మార్కెట్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు జరుగు రైతు, కార్మిక, ప్రజా ర్యాలీ ని జయప్రదం చేయాలనీ కోరుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సీపీఎం కార్యాలయంలో రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమావేశం ను నిర్వహించారు. ఈ సమావేశం కు అధ్యక్షత గుజ్జు దేవేందర్ వహించారు. కార్యక్రమం ముఖ్య అతిథిలుగా అఖిల భారత రైతు-కూలీ సంఘము రాష్ట్ర ప్రధానకార్యదర్శి గౌని ఐలయ్య,అఖిల బారత రైతు -కూలీ సంఘము రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు,తెలంగాణ రైతు సంఘము జిల్లా అధ్యక్షులు గునుగంటి రాజన్న,తెలంగాణ రైతు సంఘము జిల్లా ప్రధానకార్యదర్శి ప్రభుత్వం రైతుల ప్రభుత్వం, బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని నిరసిస్తూ ఈనెల 22 నుండి 25 వరకు దీనికి రైతాంగం కార్మిక లోకం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూన్నాం. జడ సత్యనారాయణ, జి. శక్రు, అలవాలా వీరన్న, కానంతారెడ్డి భాస్కర్ రెడ్డి, నల్లు సుధాకర్, ఎస్ కే. తాజ్ పాషా, సామా పాపయ్య, మచ్చ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# చీకటి గదుల్లో హాస్టల్ విద్యార్థులు

- తొర్రూర్ ప్రభుత్వ ఎస్టీ హాస్టల్‌లలో విద్యార్థుల అవస్థలు
- యూఎస్ఎఫ్ఐ మానుకోట జిల్లా కార్యదర్శి వీరబాబు



విశ్వంభరం, మహబూబాబాద్: తొరూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఎస్టీ స్కూల్ హాస్టల్, కాలేజ్ హాస్టల్ లను స్పెషల్ ఆఫీసర్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కనీసం మౌలిక సదుపాయాలు లేక, హాస్టల్లోలైట్స్, ఫ్యాన్స్, రూమ్ లకు తలుపులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నామని స్పెషల్ ఆఫీసర్ కు తెలిపారు. కనీసం త్రాగడానికి మంచినీరు కూడా లేదని అన్నారు. మానుకోట యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరబాబు మాట్లాడుతూ జిల్లా ఉన్నత అధికారులు సైతం వచ్చి పరిశీలించి విద్యార్థుల యొక్క బాగోగులు తెలుసుకొని పోతున్నారు కాని సమస్యలు మాత్రం పరిష్కారం కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని స్పెషల్ ఆఫీసర్ కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ యూఎస్ఎఫ్ఐ మండల నాయకులు వినయ్, సందీప్ కుమార్, సలీం, ప్రణయ్, సుదీర్, క్రాంతి, శ్రీను, ఉమేష్, నాని తదితరులు పాల్గొన్నారు.

## నరేష్ కుమార్ కుటుంబానికి అండగా ఉంటా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



విశ్వంభర, మీర్ పెట్ ఇటీవల అకాల మరణం చెందిన దద్బంజన్ నరేష్ కుమార్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని మాజీమంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పట్లోల్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ పరిధిలోని ఏ అండ్ యం టూ వీలర్స్ వెల్ఫేర్ అసోసియషన్ తరపున నరేష్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పి, 2,00,000 రూపాయలను ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఆమె మాట్లాడుతూ వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి,మీర్ పేట్ కార్పొరేషన్ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి,నాయకులు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి,వీరు రెడ్డి, రమణ్ ఏ.యం టూ వీలర్స్ వెల్ఫేర్ అసోసియషన్ అధ్యక్షుడు అంబోజీ నరేందర్ యాదవ్, వైస్ ప్రెసడెంట్ కే.సతీష్ రెడ్డి, జనరల్ సెక్రటరీ యస్.విష్ణు వర్ధన్ రెడ్డి, ట్రెజర్ యం.వెంకట్ రెడ్డి, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే సబితా



విశ్వంభర, మీర్ పెట్: మీర్ పేట్ మునిసిపల్ కార్పోరేషన్ 17వ డివిజన్ పరిధిలోని చందన చెరువు కట్టపైన జిల్లెలగూడ కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దొడ్డి కొమురయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీమంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పట్లోల్ల సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ వీరుడు, తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రం రెడ్డి, మీర్ పేట్ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, మీర్ పేట్ మునిసిపల్ కార్పోరేషన్ ప్రజాప్రతినిధులు, బి.ఆర్.యస్ పార్టీ నాయకులు, కురుమ సంఘం అధ్యక్షులు, కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చలో మాలల సింహ గర్జన పోస్టర్ విడుదల




విశ్వంభర, మాడుగుల: తేదీ 1 డిశంబర్ 2024 ఆదివారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగే మాలల సింహగర్జన విజయవంతం చేయాలని మాడుగుల మండలం నాగిళ్ల గ్రామంలో మాల మహానాడు ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు వడ్డమోని దశరథం, సురమల్ల చెన్నయ్య, గుండమల్ల కృష్ణయ్య, వడ్డమోని మల్లేష్, వడ్డమోని శ్రీను, వడ్డమోని భీష్మ, హనుమండ్ల, మహేష్, కొంద్ర రవి, వడ్డమోని రాజు, తిరగమల్ల విష్ణు, వి. చింటూ, సురమళ్ళ జైపాల్, సురమళ్ళ రవికుమార్, ఎస్. యాదగిరి, ఎస్. రాందాస్, గుండుమల్ల నరేందర్,కొంద్ర కుమార్,వడ్డమోని రామచంద్రి, గుండమల్ల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మాలల సింహగర్జనను విజయవంతం చేయాలి



విశ్వంభర, భూపాలపల్లి: హైదరాబాదులో డిసెంబర్ 1 న జరగబోయే మాలల సింహ గర్జన సభను విజయవంతం చేయాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు అన్నారు. ఆదివారం కాళేశ్వరం గ్రామంలో మాలల సమావేశం ఏర్పటు చేశారు. ఈ సందర్భంగా కాళేశ్వరం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ గా బందెల శ్రీనివాస్, కో కన్వీనర్లుగా బందెల రాములు, కొల రమేష్, రేవెల్లి సతీష్, బండి శ్రీనివాస్, నీలం శ్రీకాంత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలల సింహగర్జనకు లక్షలాది మాల, మాల అనుబంధ కులాలు నాయకులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సభను విజయవంతం చేసిరాజ్యాంగాన్ని రక్షించుకుందాం! రిజర్వేషన్లను కాపాడుకుందాం!! అని అన్నారు. ఈ కార్యక్రమం లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కోకన్వీనర్ బుర్రి శివరాజు, మండల కన్వీనర్ నిర్ల ప్రభాకర్, రేవెల్లి నాగరాజు, మాదరి మధు, రాజబాపు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## సర్వేలో జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యుల వివరాలు నమోదు



విశ్వంభర, భూపాలపల్లి: భూపాలపల్లి జిల్లా లోని వంజూరునగర్ లో నివసిస్తున్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రభుత్వం నిర్వహిస్తున్న సర్వేలో వివరాలు నమోదు చేసుకున్నారు. సర్వే ప్రక్రియలో భాగంగా, ఎన్యూమరేటర్ ఆలూరి రమేష్ జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సర్వేలో తమ కుటుంబ సమగ్ర సమాచారం అందించి సర్వే నిర్వహణకు సహకరించారని తెలిరారు. ప్రభుత్వం అందించే సేవలు మరింత సమర్థవంతంగా అందించడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో సర్వే ప్రక్రియ దాదాపు పూర్తి కావొచ్చిందని ఆయన పేర్కొన్నారు.సర్వేలో భాగస్వాములైన ప్రతి ఒక్కరినీ ఆయన అభినందించారు.

## సుదర్శన్ రావు ఆదర్శనీయులు
## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



విశ్వంభర, ఎల్బీనగర్: స్వాతంత్ర సమరయోధుడు పెంటమ్మ రాజు సుదర్శన్ రావు జీవితం ఆదర్శనీయమని, ఆయన మార్గంలో మనమంతా నడవాల్సి ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. పెంటమ్మ రాజు సుదర్శన్ రావు సంచిక -2024 ను ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ రామ్ చంద్రరావు కిషన్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హరిజనసేవ అధ్యక్షులుగా,కుల నిర్మూలన వాదిగా సామాజిక సంఘసంస్కర్తగా ఆచరించి చేసిన వివిధ సేవలు ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వెన్నెల సాహితీ అధ్యక్షుడు దినకర్, ట్రస్ట్ ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు, పార్థసారథి తదితరులు ఉన్నారు.

## మైసగండిలో కార్తీక వనభోజనాలు



విశ్వంభర, ఆమనగల్లు: కడ్తాల్ మండలం మైసిగండి రామాలయం, శివాలయం స్వామి వారి సన్నిధిలో ఆదివారం కార్తీక వనమహోత్సవం వనభోజన కార్యక్రమాన్ని ఆమనగల్లు మాజీ సర్పంచ్ గుర్రం కరుణశ్రీ కేశవులు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి దీపాలను వెలిగించారు. పచ్చని వనంలో సరదాగా ఆటలు పాటలతో ఉసిరి చెట్టు కింద భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మహిళలు, గుర్రం వరలక్ష్మి, పాలాది లక్ష్మి, భవండ్ల సువర్ణ, దర్శిని, శ్రీదేవి, సరిత, దివ్య, ఏలే వనిత, చాముండేశ్వరి తదితరులు ఉన్నారు.

## కే.ఎస్.వి గార్డెన్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం



విశ్వంభర, చింతపల్లి: చింతపల్లి మండల కేంద్రంలో శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయానికి అతి సమీపంలో కే.ఎస్.వి గార్డెన్ ఫంక్షన్ హాల్ ను ఏపీజీవీబీ బ్యాంకు వారి సహకారంతో నల్లగొండ ఏపీజీవీబీ ఏజీఎమ్ అండ్ ఆర్ఎమ్ విజయ భాస్కర్ గౌడ్ ప్రారంభించారు. ఫంక్షన్ హాల్ ఛైర్మెన్ కోవ్వూరి నర్సింగ్ రావు మాట్లాడుతూ చింతపల్లి మండల మరియు పరిసర ప్రాంత పేద మధ్య తరగతి ప్రజలకు వివాహాది శుభకార్యాలతో పాటు అన్ని రకాల శుభ కార్యాలకు కె.ఎస్.వి గార్డెన్ ఫంక్షన్ హాల్ అన్ని సౌకర్యాలతో ఉద్యోగులకు, వ్యాపారులకు అన్ని వర్గాల ప్రజలకు అనుకూలంగా ఉంటుందని వినియోగదారులు ఫంక్షన్ హాల్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ ఎమ్. దేవేందర్, కే.హెచ్.నాయక్ బ్రాంచ్ మేనేజర్, ఎస్.భాస్కర్ సీనియర్ మేనేజర్, వి.రాజ శేఖర్ మార్కెటింగ్ ఆఫీసర్, బి.సురేఖ డెస్క్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

## వీధిలైట్లు ఏర్పాటు చేయాలి



విశ్వంభర, కేశంపేట: కేశంపేట మండల పరిధిలోని సంగెం గ్రామం ఆరవ వార్డులో గత కొన్ని నెలల నుండి వీధిలైట్లు లేకపోవడంతో రాత్రి వేళల్లో ఇళ్లలోనికి విష సర్పాలు వస్తున్నాయని పేర్కొన్నారు. గత రెండు నెలల నుండి గ్రామ కార్యదర్శికి, మండల అధికారులకు చెప్పిన స్పందిస్తలేదని గ్రామనికి చెందిన కుమ్మరి నవీన్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు ఇబ్బందులు పడుతుంటే అధికారులు పట్టించుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు. వీధులలో ప్రమాదాలు జరగకముందే అన్ని వార్డులలో తక్షణమే వీధిలైట్లు ఏర్పాటు చేయాలని మండల అధికారులను కోరారు.

## షాద్ నగర్ మినీ స్టేడియం
# ఆధునీకరణకు రూ. 2.75 కోట్లు మంజూరు

### క్రీడాకారులకు మరింత సౌకర్యంగా మారనున్న షాద్ నగర్ మినీ స్టేడియం



విశ్వంభర, షాద్ నగర్: షాద్ నగర్ వాసుల చిరకాల వాంఛ అయిన షాద్ నగర్ మినీ స్టేడియం అప్పటి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ శంకర్ రావు మంజూరు చేయించగా గతంలోనే ఏర్పాటయింది. షాద్నగర్ నియోజకవర్గ అభివృద్దే తన ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గతంలో తను ఇచ్చిన మాటకు కట్టుబడి మినీ స్టేడియం పై దృష్టి సారించి ప్రభుత్వాన్ని ఒప్పించి మినీ స్టేడియం ఆధునీకరణ పనుల కొరకై 2 కోట్ల 75 లక్షల నిధులను మంజూరు చేయించారు. క్రీడలపై ఆసక్తి, షాద్నగర్ పట్టణంలో కూడా రాష్ట్రస్థాయిలో క్రీడాకారులు ఎదగాలనే సదుద్దేశంతో ఎమ్మెల్యే వీరపల్లి శంకర్ నిధులు మంజూరు చేయించడం పట్ల స్థానికులు, నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మినీ స్టేడియంలో వివిధ రకాల క్రీడలకు సంబంధించి ఏర్పాట్లు ఉన్నాయి. అదేవిధంగా మినీ స్టేడియం వాకర్స్ కు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంది. క్రికెట్ ప్రేమికుల కైతే చెప్పనవసరం లేదు. త్వరలోనే ఆధునికరణ పూర్తయితే కచ్చితంగా షాద్నగర్ పట్టణం నుండి కూడా రాష్ట్రస్థాయి క్రీడాకారులు తయారవడం కూడా జరిగి తీరుతుందని క్రీడాకారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కమిట్మెంట్ కు అందరూ హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం రెడ్డి పార్లమెంట్ యూత్ కాంగ్రెస్, అందె మోహన్ తెలంగాణ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ, ఖదీర్ షాద్ నగర్ కాంగ్రెస్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్, కబీర్ క్రికెట్ క్లబ్ చీఫ్ ప్యాట్రాన్, రవితేజ క్రికెట్ క్లబ్ అధ్యక్షులు, ముబారక్ అలీఖాన్ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్, అలీమ్ సఖీబ్ మైనారిటీ సెల్ టౌన్ ప్రెసిడెంట్, సాయి వంశీ యూత్ కాంగ్రెస్ నాయకులు, సయ్యద్ అక్రమ్ ఎన్ ఎస్ యు ఏ ఐ టౌన్ ప్రెసిడెంట్, సందీప్ గౌడ్, బచ్చలి నరేష్, కొప్పునూరి ప్రవీణ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## మాస్టీను హక్కుల పోరాట సమితి జిల్లా సదస్సు



విశ్వంభర, మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో మాస్టీన్ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బోద్దుల రమేష్, నాగెల్లి వెంకన్న, పొన్నాల వీరాస్వామి అధ్యక్షతన మాస్టీన్ హక్కుల పోరాట సమితి జిల్లా సదస్సునిర్వహించారు. సదస్సుకు హాజరైన మాస్టీన్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ నాగెల్లి నర్సయ్య ఆధ్వర్యంలో నూతన జిల్లా కమిటీని ప్రకటించారు. అనంతరం జిల్లా సదస్సులో ఆయన మాట్లాడుతూ తమ మాస్టిని కుల ప్రజలను ఎస్సీ ఏ జాబితాలో చేర్చాలని కోరారు. ఇంతకాలం తాము పడిన కష్టాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇకనైనా న్యాయం చేయాలని అన్నారు. తాము వర్గీకరణకు వ్యతిరేకం కాదని, కానీ తమకు ఇప్పటివరకూ అందని ద్రక్షగా మిగిలిపోయిన దళితులకు మూడు ఎకరాలు, పేదలకు పక్కా ఇల్లు, ఇంటికొక ట్రాక్టర్, ఏజన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న తమ మాస్టీన్లకు, గిరిజనుల కిచ్చే సదుపాయలు, పథకాలు వర్తింపజెయాలని, పోడు భూములకు తమకూ పట్టాలు ఇచ్చి తమ అభ్యున్నతికి పాటుపడాలని, చట్టసభల్లో, గ్రామపంచాయతీలలో తమకు ప్రతినిధ్యం వహించేలా చర్యలు చేపట్టాలనే డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కారం చేసే వరకూ తెలంగాణా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాస్టీన్ లను ఏకం చేసి పోరాటం చేసేందుకు సమాయాత్తమయ్యేందుకు అన్ని జిల్లాలలో కమిటీలు వేసి సన్నద్ధం చేస్తున్నామని తెలిపారు. ఆదివారం మానుకోట జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు నాగెల్లి వెంకన్న, ఉపాధ్యక్షులుగా పొన్నాల వీరస్వామి, ప్రధాన కార్యదర్శిగా పొన్నాల వీరాస్వామి, జిల్లా బాద్యులుగా నాగెల్లి వెంకన్న, పొన్నాల దర్గయ్య, నాగెల్లి ఎల్లయ్య, నాగెల్లి ఉపేందర్, నాగెల్లి నాగయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. కార్యక్రమం లో నాగెల్లి కృష్ణయ్య మాస్టీన్ కులస్తులు జిల్లా రాష్ట్ర నేతలు పాల్గొన్నారు.

## కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈ నెల 26న జరిగే
# ధర్నాను జయప్రదం చేయాలి




విశ్వంభర, రామన్నపేట: కేంద్ర బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, కూలి విధానాలను నిరసిస్తూ ఈ నెల 26న కలక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని, రైతు జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గౌరిగె సోములు పిలుపునిచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగిన ఉమ్మడి సమావేశంలో మాట్లాడుతూ, సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా మోడీ ప్రభుత్వం అవలంబించే కార్మిక, రైతు, కూలీ వ్యతిరేక విధానాలపై నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కార్మిక చట్టాలను కాలరాస్తూ, నూతన రైతు చట్టాలను తీసుకొస్తూ, ఈ దేశ ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేసేందుకు కుట్ర పన్నుతుందన్నారు. ఆదానీ, అంబానీలకు దేశ వనరులను దోచిపెడుతూ, కార్పొరేట్లకు ఊడిగం చేస్తుందన్నారు. మోడీ ప్రభుత్వం అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, దేశవ్యాప్తంగా అన్ని కార్మిక రైతు సంఘాలు సమర శంఖం పూరించాలని, ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు సహకరించాలి

### ప్రధాన కార్యదర్శి వక్క లంక శ్రీనివాసరావు



విశ్వంభర, సరూర్ నగర్: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ఈనెల 30వ తేదీలోగా పూర్తి చేసేందుకు ప్రభుత్వ యంత్రాంగం సంసిద్ధంగా ఉందని అందుకు ప్రజలంతా సహకరించాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎనుముల రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సర్వేలో సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, రాజకీయ, కుల సర్వేలు విజయవంతంగా పూర్తి చేస్తున్నందుకు సిబ్బందికి తన కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికీ అనేక ప్రాంతాలలో అనేక అవసరాల నిమిత్తం బయటకు వెళ్లిన వ్యక్తులను సిబ్బంది కలుసుకోలేకపోయారని, కావున ఎవరింటికైనా సిబ్బంది రానట్లయితే తమకు తెలియజేసినట్లయితే ఆయా ఇండ్లకు సిబ్బందిని పంపించే ఏర్పాట్లు పూర్తి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని శ్రీనివాసరావు తెలిపారు. డిసెంబర్ 10వ తేదీలోగా అన్ని జిల్లాలలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు కంప్యూటరీకరణ చేస్తారని కొన్నిచోట్ల సర్వే పూర్తి కాకపోతే ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కుటుంబాల వివరాలను సేకరిస్తున్నామని ఇప్పటికే అన్ని జిల్లాలలో 90% సర్వే పూర్తి అయిందని రంగారెడ్డి జిల్లా అందులో ముందు ఉందని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## రాబోయే వారం రోజుల పాటు చలిగాలులు.. జర భద్రం

- చిన్నపిల్లలు, గర్భిణులు, వృద్ధులు మరింత జాగ్రత్తగా ఉండాలి
- కామినేని ఆస్పత్రి వైద్యుల సూచన




విశ్వంభర, ఎల్బీనగర్: తెలంగాణ వ్యాప్తంగా రాబోయే వారం రోజుల పాటు చలిగాలులు చాలా తీవ్రంగా ఉండే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. దీనివల్ల ఫ్లూ జ్వరాలు వ్యాపించే ప్రమాదం ఉందని ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ కార్యాలయం కూడా హెచ్చరించింది. మూడేళ్లలోపు పిల్లలు, గర్భిణులు, 65 ఏళు దాటిన వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు ఏమాత్రం వ్యాధి లక్షణాలు కనిపించినా వెంటనే వైద్యులను సంప్రదించాలని తెలిపింది. ఈ నేపథ్యంలో శీతాకాలంలో ముఖ్యంగా చలిగాలులు తీవ్రంగా ఉన్న సమయంలో వచ్చే సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చికిత్స పద్ధతుల గురించి ఎల్బీనగర్ కామినేని ఆస్పత్రికి చెందిన సీనియర్ కన్సల్టెంట్ పల్మనాలజిస్టు డాక్టర్ రవీందర్ రెడ్డి, సీనియర్ కన్సల్టెంట్ ఫిజిషియన్ డాక్టర్ హరికిషన్, కన్సల్టెంట్ పీడియాట్రీషియన్ డాక్టర్ కంచన్ ఎస్ చన్నావర్ మీడియాతో మాట్లాడారు. చలిగాలుల వల్ల శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు ఎక్కువవుతాయి. చిన్నపిల్లలు ముసలి వాళ్లు, గర్భిణీలు చాలా జాగ్రత్తగా ఉండాలని అన్నారు.

## పెయింటర్ యూనియన్ మండల అధ్యక్షునిగా వంగూరి కుమార్



విశ్వంభర, నాగారం: నాగారం మండలం లోజరిగిన పెయింటర్ యూనియన్ జనరల్ బాడి సమావేశంలో మండల కమిటీ నూతన అధ్యక్షుడిగా ఈటూరు గ్రామానికి చెందిన వంగూరి కుమార్ ని యూనియన్ సభ్యులు ఏకగ్రివంగా ఎన్నుకున్నారు. ఆయనతో పాటు గౌరవ అధ్యక్షులుగా గద్దల సైదులు(నాగారం), ఉపాధ్యక్షులుగా దందోలు మహేష్(డి.కొత్తపల్లి), పాల్వాయి మహేష్(నాగారం), ప్రధాన కార్యదర్శిగా బర్ల సోమయ్య(ఫణిగిరి), కోశాధికారిగా దర్శనం సోమేష్(వర్ధమానుకోట), సహాయ కార్యదర్శులుగా పేరాల, వినోద్(మామిడి పెల్లి), దేవరకొండ కృష్ణ(డి.కొత్తపల్లి), గద్దల జానయ్య(నాగారం), పేరాల లక్ష్మణ్(ఈటూరు) లను ఎన్నుకోవటం జరిగింది. ఈ సందర్బంగా నూతన అధ్యక్షులు గా ఎన్నిక అయిన వంగూరి కుమార్ మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పెయింటర్ యూనియన్ నూతన కమిటీలను ఎన్నుకుంటాం అని, లేబర్ చట్టాల పట్ల అందరికీ అవగాహన తీసుకొచ్చి లేబర్ కార్డ్స్ ద్వారా కార్మికులు పొందే ప్రయోజనాల పట్ల అవగాహన తీసుకొస్తాం అని అన్నారు. పెయింటర్స్ అందరికీ లేబర్ కార్డ్స్ వచ్చే విధంగా కృషి చేస్తా అని అన్నారు. తన మీద నమ్మకంతో నాగారం మండల అధ్యక్షుడి ఎన్నికకు సహకరించిన వారందరికి వంగూరి కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## నెల్లి కుదురు మండల కేంద్రంలో వసతి గృహాలు తనిఖీ



విశ్వంభర, మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లా కలెక్టర్. అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాలతో ఆదివారం నెల్లి కుదురు మండల కేంద్రము లో ని తెలంగాణ మోడల్ స్కూల్ బాలికల వసతి గృహం, కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహం షెడ్యూల్డ్ కులాల బాలుర వసతి గృహం లను జినుగు మరియన్న మండల ప్రత్యేక అధికారి జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి,..రాజు తాహసిల్దార్, బాలరాజు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంయుక్తంగా వసతి సౌకర్యాలను, మరుగుదొడ్లు, వంటశాల, స్టోర్ రూం, పరిసరాలను తనిఖీ చేశారు. తదుపరి విద్యార్థులు తో కలిసి భోజనం చేసినారు. మెరుగైన ఫలితాలు కోసం నిరంతరం మంచి విద్యను అందించాలని టీచర్లు ను కోరారు. మంచి పరిసరాలను మెయింటెయిన్ చేయాలని, వేడి వేడి భోజనం విద్యార్థులకు అందించాలని కోరారు. విద్యార్థులు కు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులకు వైద్యాధికారితో వైద్య పరీక్షలు క్రమం తప్పకుండా చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ టీచర్, లక్ష్మణ్, ప్రిన్సిపాల్, సుమలత, వార్డెన్లు, అనిత, నరేష్ అండ్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆయుష్ డైరెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపిన పతంజలి, టీవైఎస్‌ఏ రాష్ట్ర నేతలు...



విశ్వంభర, హైదరాబాద్: రాష్ట్రం లో ఇటీవల చేపట్టిన వెల్‌నెస్ సెంటర్లలో యోగా ఇన్‌స్ట్రక్టర్ నియామకాల తర్వాత వివిధ కారణాల వలన మిగిలిపోయిన 214 పోస్టుల భర్తీకి చర్యలు తీసుకున్న తెలంగాణ ఆయుష్ డైరెక్టర్ చిట్టెం లక్ష్మికి తెలంగాణ పతంజలి యోగ సమితి , తెలంగాణ యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర నేతలు కృతజ్ఞతలు తెలిపారు. గత రిక్రూట్‌మెంట్ సమయంలో జరిగిన కొన్ని పొరపాట్లను సవరించాల్సిందిగా కొన్ని ఉదాహరణలతో ఆమెకు విన్నవించగా సానుకూలతను వ్యక్తం చేశారు భవిష్యత్తులో రాష్ట్రంలో యోగ అభివృద్ధికి తీసుకోవలసిన అనేక అంశాలలో సంయుక్త కృషిని స్వాగతించారు... మిగిలిన 214 ఖాళీలను రాబోయే 10 రోజులలో భర్తీ చేయనున్నట్లు వారు తెలిపారు..రాష్ట్రంలోని యోగ టీచర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కార్యదర్శి నందనం కృపాకర్ విజ్ఞప్తి చేశారు. డైరెక్టర్ ను కలిసిన వారిలో యోగా రామిరెడ్డి. తోట సతీష్ తదితరులు ఉన్నారు.

## మార్కెట్ డైరెక్టర్ శ్రీశైలంకు సన్మానం




విశ్వంభర, ఆమనగల్లు: ఆమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా వస్పుల శ్రీశైలం ఎన్నికయ్యారు. నవయుత్ కాలనీ వాసులు హర్షం వ్యక్తపరుస్తూ ఈరోజు పట్టణ కేంద్రంలోని మైసమ్మ ఆలయం ముందు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంతుక జానయ్య, జంతుక బాల్ రాజ్, జంతుకు అశోక్, జంతుక కృష్ణ, వస్పుల గిరి, జంతుక మహేష్, జంతుక గిరి, వస్పుల మహేష్ కొమ్ము నర్సింహా ఒగ్గు శ్రీను పోలె ప్రవీణ్, మల్లె పాకుల జగదీశ్, గోరటి మహేందర్, జంతుక బాల్రాం, బాబు వెంకటేష్, వస్పుల శ్రీకాంత్ గద్ద శివ జంతుక వంశీ, జంతుక ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు



విశ్వంభర, కల్వకుర్తి: కల్వకుర్తి పట్టణంలో మానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు శ్రీనివాస్ ఇంట్లో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఆర్ఎస్పీ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వాహనాలు రోడ్డుపై నిలపడంతో ట్రాఫిక్ జామ్



విశ్వంభర, కొత్తూరు: కొత్తూరు మున్సిపాలిటీలో పెంజర్ల రోడ్డులో రోడ్డుపైనే వాహనాలు ఆపడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. పోలీసులు స్పందించి రోడ్డుపై నిలిపిన వాహనాలను తొలగించి ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## 750 రోజులు పూర్తి చేసుకున్న మీల్స్ ఆన్ వీల్స్



విశ్వంభర, మిర్యాలగూడ: మిర్యాలగూడ పట్టణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 750 రోజులుగా ఉదయం టిఫిన్స్ కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్నది. ఆదివారం ముఖ్య అతిథిగా మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్ పాల్గొనడం జరిగింది. పేషంట్స్ కు, అటెండర్ల కు ఆదివారం మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ మోహన్ టిఫిన్లు అందించి మానవత్వం చాటుకున్న చాటుకున్నారు. లయన్స్ క్లబ్ వారు చేపట్టిన ఈ కార్యక్రమానికి మంచి ఆదరణ లభిస్తుంది. ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని లయన్స్ క్లబ్ వారికి ట్రాఫిక్ ఎస్ఐ మోహన్ సూచన గా తెలిపారు. ఎల్లప్పుడూ నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎస్ఐ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉన్నది అని మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్ తెలిపారు.

## అందత్వ నివారణలో ఐక్యత సేవలు అమోఘమైనవి: పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి



విశ్వంభర, ఆమనగల్లు: ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మక్తల్ కాంగ్రెస్ నాయకులు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి సందర్శించారు. ఆయన నియోజకవర్గంలో ఐక్యత ఫౌండేషన్ చేస్తున్న సేవలు అమోఘమని కొనియాడారు. అమనగల్లు పట్టణంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం



విజయవంతంగా నడుస్తుందని ఆదివారం వరకు నాలుగు వేల మందికి పైగా పరీక్షలు నిర్వహించగా దాదాపు 3000 మంది వరకు కంటి అద్దాల పంపిణీ చేశామని,100 మంది పేషంట్ల కు కంటి శుక్లాల ఆపరేషన్ చేసినట్లు వరప్రసాద్ రెడ్డి తెలిపారు. ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు, కసిరెడ్డి శ్రీనివాసరెడ్డి,నరేందర్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి,చంద్ర శేఖర్, అభినవరెడ్డి, మల్లయ్య తెలిపారు.

## రైతులందరికీ సంక్షేమ పథకాలను అందేలా చూడాలి : చల్లా వంశీ చంద్ రెడ్డి



విశ్వంభర, ఆమనగల్లు: ఆమనగల్లు మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా నియమితులైన యాట గీతా నర్సింహ్మా ఆదివారం ఏఐసీసీ కార్యదర్శి, సీడబ్ల్యూసీ సభ్యుడు చల్లా వంశీచంద్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిసి వంశీ ఆశ్లేష రెడ్డి దంపతులను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. మార్కెట్ ఛైర్మన్ గా తన నియమకానికి సహకరించినందుకు వంశీచంద్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఈ సందర్భంగా వంశి చంద్ రెడ్డి ఛైర్మన్ గీత నరసింహకు సూచించారు. అదేవిధంగా టీపీసీసీ కార్యదర్శి సూదిని రాంరెడ్డి, టీ యు ఎఫ్ ఐ డీ సీ ఛైర్మన్ చల్లా నరసింహారెడ్డి, బడంగ్ పేట మేయర్ పారిజాత నరసింహారెడ్డి లను గీత మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్లు మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

## మహిళా సమస్యలు పరిష్కరించాలి



విశ్వంభర, రామన్నపేట: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి, మహిళల సమస్యలను పరిష్కరించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలో జరిగిన మహిళా సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో ప్రతి గృహిణికి గృహలక్ష్మి పథకం కింద నెలకు 2500 రూపాయలు ఇస్తామని, రేషన్ కార్డులు ఇస్తామని, ఇండ్లు లేని పేదలకు ఇండ్లు ఇస్తామని, కల్యాణ లక్ష్మికి తులం బంగారం పెడతామని ప్రజల్ని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను విస్మరించిందని అన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెరిగి, కనీసం ఇల్లు గడవలేని పరిస్థితుల్లో మహిళలు ఇబ్బంది పడుతున్నారని, మహిళలు అందరికీ ఉపాధి అవకాశాలు కల్పించాలని, వడ్డీ లేని రుణాలను మహిళలందరికీ ఇవ్వాలని, మహిళలపై జరిగే దాడులను అరికట్టాలని అన్నారు. అనంతరం ఐద్వా నూతన గ్రామ శాఖను ఎన్నుకోవడం జరిగింది. గ్రామ అధ్యక్షురాలుగా యాదాసు శారద, కార్యదర్శిగా తాళ్లపల్లి హేమలత, ఉపాధ్యక్షులుగా బొడ్డుపల్లి సంధ్య, బూడిద లక్ష్మి, ఉంద్రాతి పూలమ్మ, సహాయ కార్యదర్శులుగా ఎండి రిజ్వానా, గంటపాక లక్ష్మమ్మ, జోగుల ఉమ, కప్పల ఉమ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు కల్లూరి నాగమణి, మండల కార్యదర్శి జంపాల అండాలు, మహిళా శాఖ కార్యదర్శి జోగుల ధనలక్ష్మి, ఎడ్ల ధనమ్మ, సీపీఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటేపాక శివకుమార్, సీపీఎం మండల కమిటీ సభ్యుడు తొలుపునూరి శ్రీనివాస్, గ్రామ శాఖ కార్యదర్శి నోముల రమేష్, తొలుపునూరి చంద్రశేఖర్, జంపాల ఉమాపతి, పులిపలుపుల నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# శాఖాహారమే మానవుల ఆహారం

- ధ్యానంతో సంపూర్ణ ఆరోగ్యం
- శ్రీమాన్ నారాయణ పిరమిడ్ ధ్యాన మందిరం




విశ్వంభర, సంస్థాన్ నారాయణపురం: నిత్య ధ్యానంతో శారీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, బుద్ధి సూక్ష్మత, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని సంస్థాన్ నారాయణపురం లోని శ్రీమాన్ నారాయణ పిరమిడ్ ధ్యాన మందిరం వ్యవస్థాపకురాలు దేశిడి ప్రభావతి తెలిపారు. శ్రీమాన్ నారాయణ పిరమిడ్ ధ్యాన మందిరం వార్షికోత్సవం సందర్భంగా పెద్ద సంఖ్యలో వచ్చిన ధ్యానులు శాఖాహార ర్యాలీ ఆదివారం నిర్వహించారు. ధ్యాన మందిరం వద్ద సామూహికంగా ధ్యానం చేశారు. కార్తీక వనభోజనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ, ప్రకృతి సహజంగా ఉండే విశ్వమయ ప్రాణశక్తి పిరమిడ్ ఆకారంలో ఎక్కువగా ఉంటుందని తెలిపారు. పిరమిడ్ లో కూర్చుని ధ్యానం చేస్తే శరీరంలోని రెండు లక్షల 72 వేల నాడులు శుద్ధి అవుతాయని, పనిచేసే సామర్థ్యం, దీర్ఘాయుష్షు లభిస్తుందని వివరించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం మాంసం తినడం వల్ల 159 రోగాలు వస్తాయని గుర్తు చేశారు. జంతు వధ చేయడం మహా పాపమని తెలిపారు. ప్రతి ఒక్కరూ శాఖాహారులుగా మారాలని కోరారు. పిరమిడ్ ధ్యాన మందిరంలో ఉచితంగా ధ్యాన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చిన ధ్యానులు తమ ధ్యాన అనుభవాలను వివరించారు. పిరమిడ్ స్పిరిచువల్ సొసైటీస్ మూమెంట్ ప్రతినిధులు దేశిడీ నరేందర్ రెడ్డి, మల్లారెడ్డి, నాగార్జునసాగర్ లోని తిరుమలనాథ పిరమిడ్ వ్యవస్థాపకుడు సతీష్, చిట్యాల పిరమిడ్ వ్యవస్థాపకుడు కిరణ్ కుమార్ రెడ్డి, పున్న పాండు, కూకట్ పల్లి ధ్యానీ లక్ష్మి, పద్మాచారి బాలరాజు గోపాల్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా సదస్సు

## పోస్టర్ ఆవిష్కరించిన మండల కన్వీనర్ రాచకొండ రమేష్ బాబు



విశ్వంభర, సంస్థాన్ నారాయణపురం: యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఈనెల 26న నిర్వహించే తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా సదస్సును విజయవంతం చేయాలని ఆ సంఘం మండల కన్వీనర్ రాచకొండ రమేష్ కోరారు. మండల కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రజక వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలన్నారు. రజకులకు ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు ఇవ్వాలన్నారు. కులవృత్తి అంతరించిపోతుండడంతో బతికే భారంగా మారుతున్న రజకులకు స్వయం ఉపాధి పథకాలు ప్రవేశపెట్టాలన్నారు. ఈనెల 26 న భువనగిరి పట్టణ కేంద్రంలో పెన్నసర్ల భవనంలో జరిగే ఈ సదస్సుకు తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైల్ల ఆశయ హాజరవుతారన్నారు. రజకులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుపై చర్చిస్తారన్నారు. రజకులు సామాజికంగా, రాజకీయంగా ఎదగడానికి ఉపయోగపడే పలు అంశాలను సదస్సులో చర్చిస్తారన్నారు. ఈ సదస్సుకు అధిక సంఖ్యలో రజకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాచకొండ రామచంద్రం శ్రీను, యాదయ్య, నర్సింహా, జంగయ్య, పరమేష్, చిన్న నర్సింహా, వట్టిపల్లి బుచ్చయ్య,జనగాం అయితరాజు నర్సింహా, వావిల్లపల్లి అయితరాజు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## సహస్ర అకాడమీ ట్యుటోరియల్

# విద్యార్థులకు బహుమతుల ప్రధానం

పాల్గొన్న మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్



విశ్వంభర, బోడుప్పల్: బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో గత తొమ్మిది సంవత్సరాలుగా "సహస్ర అకాడమీ" డైరెక్టర్ కారింగుల నరేష్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించ బడుతుందని తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందచేయడానికి ముఖ్య అతిథులుగా బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ స్థానిక కార్పొరేటర్ పులకండ్ల హేమలత జంగారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోడుప్పల్ ఫెడరేషన్ మాజీ అధ్యక్షులు చంచల నర్సింగరావు పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సమయపాలన పాటిస్తూ క్రమశిక్షణతో ఉన్నప్పుడే అనుకున్న లక్ష్యాలను చేరుకుంటారని అన్నారు. అనంతరం సహస్ర అకాడమీ డైరెక్టర్ కారింగుల నరేష్ మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు దారులు వేసేందుకు సహస్ర అకాడమీ నిరంతరం కృషి చేస్తుందని, పేద మధ్యతరగతి విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు టాలెంట్ టెస్ట్ లు నిర్వహిస్తామని, సహస్ర అకాడమీ 3వ తరగతి నుండి ఇంటర్ వరకు ట్యూషన్ తో పాటు నవోదయ,సైనిక్ స్కూల్, ఐఐటి ఎం-సెట్ వంటి పోటీ పరీక్షలకు కోచింగ్ ఇస్తున్నామని, భవిష్యత్తులో ఆల్ ఇండియా సహస్ర ఆన్లైన్ క్లాసులు నిర్వహిస్తూ,పోటీ పరీక్షల మెటీరియల్ అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యభట్ట గ్రూప్ ఆఫ్ స్కూల్ కరస్పాండెంట్ ఆర్ నిర్మల, సహస్ర అకాడమీ ఇంచార్జ్ పోడేటి ఉమా,అకాడమీ ఉపాధ్యాయులు శ్రీదేవి,షహనాజ్, లీలాశ్రీ,ఇజాజ్,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో భవన నిర్మాణ కార్మికుల మహాసభ

### జై స్వరాజ్ పార్టీ నాయకుడు గోల్కొండ రత్నం వెల్లడి



విశ్వంభర, హైదరాబాద్: త్వరలో జై స్వరాజ్ పార్టీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల మహాసభను నిర్వహించాలని జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ సమావేశంలో నిర్ణయించినట్లు ఆ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు గోలుకొండ రత్నం వెల్లడించారు. కాంగ్రెస్ పాలనలో భవన నిర్మాణ కార్మికులు, అసంఘటిత కార్మికుల పరిస్థితి చాలా దారుణంగా మారిందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ మెట్టు గూడలో ఉన్న జై స్వరాజ్ పార్టీ కార్యాలయంలో జరిగిన ట్రేడ్ యూనియన్ ముఖ్య నాయకుల సమావేశంలో రత్నం మాట్లాడుతూ వలస కార్మికుల వల్ల స్థానిక అసంఘటిత కార్మికుల ఉపాధి అవకాశాలు తగ్గాయని అన్నారు. మరోవైపు కనీస వేతనం భవన నిర్మాణ కార్మికులకు అందడం లేదని ఆయన పేర్కొన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే భవన నిర్మాణ కార్మికులకు సొంతింటి కళ నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ త్వరలో హైదరాబాద్ లో మహాసభ నిర్వహించనున్నామని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో జై స్వరాజ్ పార్టీ జాతీయ కార్యదర్శి ఆర్ ఎస్ జే థామస్, జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మాటూరి కృష్ణ మోహన్, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జై స్వరాజ్ పార్టీ ఇంఛార్జి మార్ల ఆంజనేయులు, దివ్యాంగుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కృష్ణ నాయక్, ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ నాయకులు జయరాజ్, ముక్క కనక స్వామి, గూడెపు రాజు, వోడికల వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా కరుణాకర్

- ఘనంగా సన్మానించిన జేఏసీ నాయకులు



విశ్వంభర, షాద్ నగర్: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మార్కెటింగ్ కమిటీ నూతన డైరెక్టర్ గా ఉద్యమకారుడు, జేఏసీ నాయకుడు చైతన్య కాలేజీ, జాగృతి కాలేజ్, విజ్ఞాన్ డిగ్రీ కాలేజీలో డైరెక్టర్ గా పని చేస్తున్నటువంటి టీ. కరుణాకర్ ని నియమించడం పట్ల స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు షాద్ నగర్ తాలూకా ఉద్యమకారుల జేఏసీ కృతజ్ఞతలు తెలియజేసింది. డైరెక్టర్ గా నియమించబడ్డ కరుణాకర్ ని శాలువా, పూలమాలతో సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమానికి తాలూకా జేఏసీ ఛైర్మన్ ఎం. జనార్ధన్ జిల్లా కన్వీనర్ టీ.జీ. శ్రీనివాస్, జేఏసీ నాయకులు అర్జునప్ప, తిరుమలయ్య రవీంద్రనాథ్, జి.నరసింహులు గౌడ్, వలిగి కృష్ణ, చుక్కాపూర్ నరసింహులు ఆర్టీసీ, బాదేపల్లి సిద్ధార్థ, బి.నరసింహులు, గొర్ల రాము తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ విద్యాలయం, హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ పాల్గొన్న మండల ఉన్నతాధికారులు



విశ్వంభర, త్రిపురారం: త్రిపురారం మండల కేంద్రంలోని కంప సాగర్ నందు గల కేజీబీవీ, హాస్టల్ లను మండల అభివృద్ధి అధికారి, తహశీల్దార్, మండల విద్యాధికారి కలిసి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. తనిఖీ నిర్వహించి హాస్టల్లోని లోని స్టాక్‌జిరిజిస్టర్, మెను, విద్యార్థినుల హెల్త్ రిజిస్టర్ ను పరిశీలించారు. సూచి శుభ్రం పాటించాలని, హాస్టల్ ఆవరణ అపరిశుభ్రంగా ఉండకూడదని, విద్యార్థినుల ఆరోగ్యం నర్సుల ద్వారా జాగ్రత్తగా పరిశీలించాలని, 100 మంది విద్యార్థినులకు 68 మంది ఉండటంపై ఆరాతీయాగా జలుబు, జ్వరంతో ఇంటికి వెళ్ళారు అని తెలిపారు. బియ్యం నాణ్యతను పరిశీలించి పలు సూచనలు చేసి అనంతరం కేజీబీవీ పాఠశాలకు వెళ్ళి విద్యార్థలతోమాట్లాడి చదువు గొప్పతనం వివరించి, వంట పాత్రలను, వంటరూములను పరిశీలించి చక్కగా ఉందని అభినందించారు. ఏఏపీసి లో భాగంగా జరుగుతున్న వాటర్ సంపు పనులనుపరిశీలించి నాణ్యత విషయంలో రాజీలేదని పని పూర్తిచేపిస్తామని అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ లో భాగంగా ఇంకుడు గుంతలు హాస్టల్లలో, కేజీబీవీల లో ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కే.విజయ కుమారి, తహశీల్దారు ప్రమీల, ఎంఈఓ రవి, ఎస్ఓ విజయలక్ష్మి, పలువురు ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

## సొంత నిధులతో రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు

- చేపట్టిన కాంగ్రెస్ అధ్యక్షులు త్రిప్పి శెట్టి సుదర్శన్
- హర్షం వ్యక్తం చేసిన ఇరు గ్రామాల ప్రజలు, రైతులు



విశ్వంభర, కేశంపేట: కేశంపేట మండలం కొండారెడ్డి పల్లి నుండి బాలానగర్ మండలం చిన్నరేవల్లి వైపు వెళ్లే రహదారి కురిసిన భారీ వర్షాలకు కోతకు గురైన సంఘటనను ప్రజలు, రైతులు గతంలో మీడియా దృష్టికి తేవడంతో పాటు యువకులు కూడా స్థానిక నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. అయితే విషయం తెలుసుకున్న కొండారెడ్డి పల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు త్రిప్పి శెట్టి సుదర్శన్ తన సొంత ఖర్చులతో ఆదివారం తాత్కాలికంగా రోడ్డు మరమ్మత్తులు చేపట్టారు. తాత్కాలిక రోడ్డు మరమ్మత్తులను చేపట్టి రాకపోకలు యధావిధిగా కొనసాగించారు. దీంతో ఈ రోడ్డు పై అనునిత్యం రాకపోకలు సజావుగా సాగడానికి సహకరించి, మరమ్మత్తులు చేపట్టిన గ్రామ అధ్యక్షులు సుదర్శన్ ఉదారత స్వభావం పట్ల ప్రయాణికులు, ఇరు గ్రామాల ప్రజలు,రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా పోలేపల్లి శ్రీను



విశ్వంభర, మహబూబాబాద్: ఈరోజు మహబూబాబాద్ జిల్లా కోర్ట్ ఆవరణలో ఉత్కంఠభరితంగా జరిగాయి. న్యాయశాఖ ఉద్యోగుల ఎన్నికలలో జిల్లాకోర్టులో బెంచ్ క్లర్క్ గా విధులు నిర్వహిస్తున్న పోలేపల్లి శ్రీను తన సమీప ప్రత్యర్థి కల్యాణ్ కుమార్ పై 8 ఓట్ల అధిక్యంతో గెలుపొందారు. పోటీలో ఉన్న మిగితా అభ్యర్థులైన డోలి అనిల్, వెంకన్నలు పోరాడి పరాజయం పొందారు. అదేవిదంగా జనరల్ సెక్రటరీగా కుడితి వెంకటరెడ్డి తన సమీప ప్రత్యర్థి అయిన భూక్య అనితపై 4 ఓట్ల అతిస్వల్ప మెజారిటీతో గెలుపొందారు. మిగిలిన అన్ని స్థానాలకు అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అసోసియేట్ ప్రెసిడెంట్ గా అహ్మద్ ఖాన్, వైస్ ప్రెసిడెంట్లు గా స్వరూపారాణి, శివకుమార్, నిరీక్షణ ఆర్గనైజింగ్ సెక్రటరీగా పూస శ్రీనివాస్, ట్రెజరర్ గా వీరు నాయక్, జాయింట్ సెక్రెటరీలు గా వీరలక్ష్మి, రుచిత, ఝాన్సీ లు, స్పోర్ట్స్ సెక్రెటరీ గా స్వాతి ఎన్నికయ్యారు. జిల్లాకోర్టు పరిపాలన అధికారి క్రాంతి కుమార్, సూపరింటెండెంట్ అమరేందర్ లు ఎన్నికల సంఘం అధికారులుగా విధులు నిర్వహించారు. గెలుపొందిన అభ్యర్థులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే గెలుపొందిన అభ్యర్థి పోలేపల్లి శ్రీను తన గెలుపుకు సహకరించిన న్యాయశాఖ ఉద్యోగులందరికి ధన్యవాదాలు తెలిపి, వారికున్న సమస్యలను న్యాయాధికారుల దృష్టికి తీసుకెళ్లి కమిటీకి ఎన్నికైన సభ్యుల సహకారంతో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

# చలి కాలం అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు

**▪ రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ దాడి ▪ పెరుగుతున్న న్యుమోనియా, అస్తమా కేసులు**

చల్లటి వాతావరణంతో జలుబు, దగ్గు, గొంతునొప్పి, ఫ్లూ జ్వరం, ఆయాసం, స్వైన్‌ఫ్లూ కేసులు పెరుగుతున్నాయి. అస్తమా, సీవోపీడీ (క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డీసీజ్), అలర్జీ, న్యుమోనియా తదితర శ్వాసకోశ వ్యాధుల ముప్పు పొంచి ఉంది. శ్వాసకోశ వ్యాధులతో రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ త్వరగా దాడి చేస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఛెస్ట్, ఉస్మానియా, గాంధీ, ఫీవర్ ఆస్పత్రుల ఓపీ విభాగానికి వచ్చే రోగుల్లో సీజన్‌కు సంబంధించిన కేసులు పెరుగుతున్నాయి. తేమ శాతం వాతావరణ మార్పులతో చల్లటి గాలులకు శరీరం తెల్లగా పొడిబారినట్లు మారిపోతోంది. పెదవులు పగిలిపోయి, ముఖం కాంతి హీనంగా మారుతోంది. అరికాళ్లు పగుళ్లు ఏర్పడుతున్నాయి. శరీరంలో తేమ శాతం తగ్గడంతో చర్మ రక్షణ శక్తి తగ్గి దురదలు వస్తాయంటున్నారు. ముఖంపై పొడిబారిపోవడం వల్ల పగుళ్లు వస్తాయని వైద్యులు వివరించారు. చేతులపై పగుల్ల మాదిరిగా తెల్లటి గీతలు వస్తాయంటున్నారు. ఈ తరహా సమస్యలు మధుమేహం రోగులకు వస్తే ఇబ్బందులుంటాయని, ఇన్‌ఫెక్షన్ పెరుగుతుందని పేర్కొంటున్నారు. దగ్గు, ఆయాసం వాతావరణం చల్లగా ఉండడంతో ప్రజలు 'సీవియర్ అలర్జీ బ్రాంకైటిస్' బారినపడుతున్నారు. వాతావరణం మార్పుతో వైరస్ శక్తివంతం కావడంతో ప్రజలపై దాడి చేస్తోంది. దీంతో దగ్గు, ఆయాసం, గాలి పీల్చుకోవడం వంటి సమస్యలతో బాధపడే వారి సంఖ్య బాగా పెరిగింది. ఐదారు రోజుల్లో తగ్గే జబ్బు, అలర్జీలు ప్రస్తుతం వారం నుంచి రెండు వారాలు ఉంటున్నాయని వైద్యులు తెలిపారు.



న్యుమోనియా, అస్తమా వంటి జబ్బులు కూడా పెరిగాయంటున్నారు.

**అస్తమా ఉంటే అవస్థే**

అస్తమా, న్యుమోనియా, సీవోపీడీ, గుండె వ్యాధులతో బాధపడే వారికి చలికాలం కష్టమేనని వైద్యులు అంటున్నారు. చల్లటి ప్రదేశంలో తిరిగినా, చల్లటి ఆహారం తీసుకున్నా, ఏసీ గదుల్లో ఉన్నా అస్తమా సమస్య పెరుగుతుంది. చలికాలంలో దగ్గు, జలుబు వంటి సమస్యలు వస్తే అస్తమా, న్యుమోనియా రోగులకు మరింత అసౌకర్యంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అస్తమా, న్యుమోనియాతో బాధపడేవారు మందులు వాడకపోతే సమస్య తీవ్రంగా మారే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

**నీరు వేడిచేసి తాగాలి**

శ్వాసకోశ, చెవి, ముక్కు, గొంతు సమస్యలున్నవారు చలికాలంలో జాగ్రత్తగా ఉండాలి. నీరు వేడిచేసి వడపోసుకుని తాగాలి. వెచ్చని దుస్తులు ధరించాలి. శరీరం పూర్తిగా కవర్ అయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి. చల్లటి పానీయాలు, ఐస్‌క్రీమ్‌లు తీసుకోవద్దు. గొంతు నొప్పి ఉన్న వారు ప్రతిరోజూ రెండుసార్లు వేడి చేసిన నీటిలో కొంచెం ఉప్పు వేసి వాటిని పుక్కిలించి ఉమ్మి వేయాలి. ఐదారుసార్లు చేయాలి. ఇలా ఉదయం సాయంత్రం చేస్తే గొంతు నొప్పి తగ్గే అవకాశముంది. ఫ్రిజ్‌లో పెట్టిన నీరు తాగొద్దు. వేడి ఆహారం తీసుకోవాలి. ఈఎన్‌టీ సమస్యలున్న వారు వైద్యులను సంప్రదించి వారి సలహాలు పాటించాలి. గుండె జబ్బు బాధితులు జాగ్రత్తగా ఉండాలి. బ్లాక్స్, కొలెస్ట్రాల్ ఉన్న వారిలో రక్తనాళాల్లో పగుళ్లు ఏర్పడే అవకాశం ఉండడంతో గుండె వైఫల్యం చెందే ముప్పు ఉంటుంది. కొన్నిసార్లు ఇన్‌ఫెక్షన్ల వల్ల కూడా రక్తనాళాలు రప్చర్ అవుతుంటాయి. చలి ఎక్కువగా ఉంటే వాకింగ్ చేయొద్దు. అధిక బరువు, అస్తమా, గుండె జబ్బులున్న వారు వాకింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలి. చలి కాలంలో స్మోకింగ్ చేయడం మానివేయాలి. స్మోకింగ్, విషపదార్థాల వల్ల ముప్పు ఏర్పడుతుంది. ఆల్కహాల్ తీసుకుంటే గుండె సమస్యలు వస్తాయి. గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీ బాధితులు అప్రమత్తంగా ఉండాలి. మధుమేహ రోగులు చల్లటి ప్రదేశంలో పడుకోవద్దు. పొగమంచు బారిన పడకుండా ఉండడానికి మాస్కులు ధరించాలి. గోరు వెచ్చటి నీటితో స్నానం చేయాలి. చలిగాలి ఉన్న సమయంలో వృద్ధులు బయట తిరగొద్దు – **డాక్టర్ గోపీకృష్ణ రాయిడి, సీనియర్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టు, యశోద ఆస్పత్రి**

## చలి గుప్పెట్లో తెలంగాణ గజగజ..



విశ్వంభర, హైదరాబాద్: తెలంగాణలో గత కొన్ని రోజులుగా చలి తీవ్రత బాగా పెరిగింది. రోజంతా చలి గాలులు వీస్తున్నాయి. ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. రాష్ట్రంలోనే అత్యల్పంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్ కు పడిపోయాయి. సంగారెడ్డి జిల్లా కోహిర్ లో కనిష్టంగా పది డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైతే, అసీఫాబాద్ జిల్లా సిర్పూర్లో 9.9 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఇక ఏజెన్సీ ప్రాంతాలలో చలి తీవ్రత అధికంగా ఉంది. గ్రేటర్ హైదరాబాద్ లో సైతం కోల్డ్ వేవ్ కొనసాగుతున్నది. గ్రేటర్ ప్రజలు చలిపులి పంజా దెబ్బకు గజగజలాడుతున్నారు.మొత్తం మీద తెలంగాణ వ్యాప్తంగా చలి తీవ్రత అధికంగా ఉంది. దీంతో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు. జ్వరం, జలుబు, దగ్గుతో బాధపడుతున్న వారి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోంది. వాతావరణ శాఖ సమాచారం మేరకు మరో నాలుగు రోజుల పాటు రాష్ట్రంలో చలి తీవ్రత ఎక్కువగా ఉండటమే కాకుండా ఉష్ణోగ్రతలు మరింత పతనమయ్యే అవకాశాలున్నాయి.

## నేటి విత్తనాలే రేపటి మహావృక్షాలు

▪ మూడు లక్షల విత్తనాల సేకరణ కార్యక్రమం నేటితో పూర్తి
▪ సేకరించిన మిర్యాలగూడ గాంధీనగర్ యువత



విశ్వంభర, మిర్యాలగూడ: నల్గొండ జిల్లా మిర్యాలగూడ గాంధీనగర్ యువత పర్యావరణ పరిరక్షణ కోసం నందిపాడ్ బైపాస్ రోడ్డు వెంట సుమారు 70,000 వేలకు పైగా సీతా ఫలం విత్తనాలు సేకరించారు. ఇప్పటి వరకు 2 లక్షల పొగడ, క్యాసియె ఫిస్టులా, వెలగ, విత్తనాలు, సుబాబుల్, ఉసిరి, నిమ్మ విత్తనాలు, గల్మోహర్ విత్తనాలు సేకరించామని తెలిపారు. సీతా ఫలం విత్తనాలు గుట్టలలో చల్లడం వల్ల కోతులకు ఆహారం లభిస్తుందనీ తద్వారా కోతుల బెడద తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అవిరెండ్ల సందీప్ కుమార్, దైద శ్రీనివాస్, కంది కంటి విష్ణు, ఎస్‌కే. రూహిద్, ఉబ్బపల్లి పవన్, దైద పవన్, ఉబ్బపల్లీ రాజ్ కుమార్, దైద శ్రీకాంత్, కొత్తపల్లి మణి పాల్గొన్నారు.

## నూతన వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



విశ్వంభర, మహేశ్వరం: మహేశ్వరం మండల పరిధిలోని ఆకన్ పల్లి గ్రామానికి చెందిన గొటికె చెంద్రశేర్ రెడ్డి మహేశ్వరం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మహేంద్ర బుల్లోర్ ఎన్10 కారును మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి  చేతుల మీదుగా ప్రాంభించారు. కారును ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి కి చంద్రశేర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, మీర్పేట్ మున్సిపల్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేస్ రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరిలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలి

▪ గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలి ▪ చదరంగం ఆటతో మేధాశక్తి మెరుగుపడుతుంది ▪ మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి

విశ్వంభర, సూర్యాపేట: ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ విజేతలకు మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి బహుమతులు అందజేశారు. ప్రతి ఒక్కరిలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించుకోవాలని, గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని, శారీరక శ్రమ లేకుండా మెదస్సుతో ఆడే ఆట చదరంగమని ఈ ఆటతో మేధాశక్తి పెంపొందుతుందని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక టీటీడీ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి నల్లగొండ జిల్లా ఓపెన్, అండర్ 11, 15 చదరంగ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆయన బహుమతులు అందజేసి మాట్లాడారు. చిన్ననాటి నుంచి చదరంగం ఆట అంటే తనకు మక్కువ అని గుర్తుచేస్తూ ఈ ఆటకు మెదస్సుతో పాటు ఎంతో ఓపిక ఉండాలన్నారు. చెస్ ను ప్రోత్సహించడంలో ప్రభుత్వాలకంటే అసోసియేషన్లు, ఎన్ జీ ఓలు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయన్నారు. క్రికెట్ కంటే ఎక్కువగా ఒకప్పుడు ప్రపంచ చెస్ పోటీలు జరుగుతుంటే ప్రజలంతా చెస్



చాంపియన్ షిప్ ఎవరికి వస్తుందా అని ఆసక్తిగా ఎదురు చూసేవారన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచే కాకుండా సూర్యాపేట జిల్లా నుంచి కూడా ఎంతో మంది చెస్ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించారని అన్నారు. జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలను నిర్వహించడం తల్లిదండ్రులు తమ పిల్లలను క్రికెట్, సెల్ఫోన్ వైపు వెళ్ళకుండా ప్రోత్సహించి పోటీలకు తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ పోటీల్లో విజేతలై మెడల్స్ పొందని వారు వచ్చే పోటీల్లో బాగా ఆడి మెడల్స్ పొందాలన్నారు. అనంతరం ఓపెన్ కెటగిరి, అండర్ 11, అండర్ 15 పోటీల్లో విజేతలైన బాల బాలికలకు షీల్డులతో పాటు నగదు ప్రోత్సాహకం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చెరుకు సుధాకర్, గోపగాని వెంకటనారాయణగౌడ్, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, నెమ్మాది భిక్షం, మీలా వంశీ, జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గండూరి కృపాకర్, ఎల్.సతీష్ కుమార్, జాయింట్ సెక్రటరీ లింగారెడ్డి, ట్రెజరర్ వెంకటమురళి, ఆర్బిటర్స్ కరుణాకర్, విశ్వప్రసాద్, జానయ్య, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సన్నాల కొనుగోలు కేంద్రం లేక రైతుల అవస్థలు



విశ్వంభరం, నాగారం: నాగారం మండల పరిధిలోని ఈటూరు గ్రామం లో ప్రభుత్వం చే ప్రారంభించే సన్నాల ధాన్యం కొనుగోలు కేంద్రం లేక అవస్థలు పడుతున్నామని ఆదివారం విలేకరుల సమావేశంలో రైతులు వాపోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి కొనుగోలు చేసింది.అదే విధంగా ఈ సంవత్సరం కూడా కొనుగోలు చేస్తారని రైతులు నెల రోజుల కిందట సెంటర్ లో ధాన్యం పోసిన కొనుగోలు చేసి నాధుడే కరువయ్యాడు అని రైతులు తెలిపారు. వర్షం వచ్చింది అంటే ఆరు గాలం పండించిన పంట నీటి పాలు అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహిళా సమైక్య మండలి అధికారులు సమాచార లోపం వలన ఇబ్బందులు ఎదుర్కోవలసిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. దాదాపు రెండు నుండి మూడు వందల మంది రైతులు ధాన్యం రాశులు పోసి ఉన్నారు. అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు మొగుళ్ల అంజయ్య, మొగుళ్ళ పిచ్చయ్య, కన్నెబోయిన మల్లయ్య, దూది గాని వెంకటయ్య, యల వెంకన్న, నరసింహస్వామి, కిష్టయ్య, సోమయ్య, నరసింహ, సందీప్, సుధాకర్, నాగరాజు, సత్యమ్మ, మల్లేష్ ఉన్నారు.

## పద్మశాలీల ఆధ్వర్యంలో కార్తీక మాస వన భోజనాలు

విశ్వంభర, వరంగల్: వరంగల్ మహానగరంలోని ఖిలా వరంగల్ గ్రౌండ్ లో ఆదివారం కార్తీక మాస వన భోజనాల కార్యక్రమం పద్మశాలీల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన అఖిల భారత పద్మశాలి సంఘం పూర్వ జాతీయ అధ్యక్షులు ఈగ మల్లేశం మాట్లాడుతూ గత ప్రభుత్వాలు కానీ, ప్రస్తుత ప్రభుత్వం కానీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరువాత కులాల మీద రాజకీయాలు నడుస్తున్నటువంటి తీరు చూస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పద్మశాలీలకు రావలసినటువంటి సంక్షేమ ఫలాలు అందించడం లేదని అన్నారు. ఈ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే పేరు మీద సర్వే జరుపుతున్నందున మీరంతా సమగ్ర సర్వేకు సహకరించి మీ కుటుంబంలో ఉన్నటువంటి సభ్యుల పేర్లు నమోదు చేస్తూ తప్పనిసరిగా పద్మశాలీలు అని విధిగా రాయాలని అన్నారు. ఏ కులానికైనా జనాభా ప్రాతిపదికన సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్న ఈ ప్రభుత్వాలు అత్యధిక జనాభా కలిగినటువంటి పద్మశాలీలు వెనుక పడటానికి కారణం మన జనాభాను మనం నిరూపించుకోకపోవడమేనని అన్నారు. సమగ్ర సర్వేను ఉపయోగించుకొని




తప్పనిసరిగా విధిగా పద్మశాలి అని రాయాలని కోరారు. కొన్ని కులాలు కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పరిమితంగా ఉన్నాయి. కానీ భారతదేశంలో అన్ని రాష్ట్రాలలో ఉన్నటువంటి ఏకైక కులం పద్మశాలి కులం అని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పద్మశాలి కులస్తులకు ఈ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగినటువంటి మాకు అత్యధిక సీట్లు కేటాయించాలని ఈ ప్రభుత్వాన్ని కోరారు. కాబట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి మాకు రావలసిన సంక్షేమ పథకాలకు కూడా సింహ భాగం కేటాయించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.  ఎప్పుడు లేని విధంగా ఈరోజు పద్మశాలీల సంఘటితాన్ని చూస్తే నాకు చాలా సంతోషంగా ఉంది. ఇదే స్ఫూర్తితో మునుముందుకు పోవాలని ఆశిస్తూ, ముఖ్యంగా అధిక సంఖ్యలో పాల్గొన్నటువంటి మహిళ తల్లులకు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులను ఈగ మల్లేశం శాలువా, మెమొంటో అందించి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆడెపు రవీందర్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం, ఉమ్మడి జిల్లా కో-ఆర్డినేటర్ వడ్నాల నరేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోరంటాల రాజు, అర్బన్ అధ్యక్షులు కుసుమ సతీష్, జిల్లా యూత్ అధ్యక్షులు బేతి అశోక్ బాబు, జిల్లా నాయకులు రామ బాబు రావు, మార్గం ఎల్లయ్య, డి.ఎన్. మూర్తి, చిప్ప వెంకటేశ్వర్లు, పాసికంటి రమేష్, పోతన వెంకటేశ్వర్లు, తుమ్మ రమేష్, సురేందర్, సూర్యనారాయణ, రాజు వివిధ హోదాలో ఉన్న పద్మశాలీలు, ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పదవిని ఆదిమతెగ గిరిజనులకు కేటాయించాలి



విశ్వంభర, భద్రాద్రి కొత్తగూడెం: తెలంగాణ రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వెలసిన శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయ ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ గా భారత స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుండి ఇప్పటివరకు ఒక్క సారి కూడా ఆదివాసులకు ట్రస్ట్ బోర్డ్ ఛైర్మన్ పదవిని ఏ ప్రభుత్వం నియమకం చేపట్టలేదని, తెలంగాణలో ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసులకు ఎన్నో పదవులు ను పథకములను అందించిందని చెప్పుకుంటుంది కానీ ఇప్పటివరకు భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఛైర్మన్ పదవిని ఈదపా అయినా ఆదివాసులకు కేటాయించాలని నేడు భద్రాచలంలో జరిగిన గిరిజన సంఘాల ఐక్య వేదిక నాయకు లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో శ్రీ బంగారు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష గిరిజన సంఘాల సమావేశంలో ముఖ్య అతిథులుగా శ్రీ రామమూర్తి జాతీయ గిరిజన అభ్యుదయ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి గిరిజన శాఖ మంత్రి దానసరి సీతక్క కి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుకి. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. సమావేశమునకు ఉమ్మల దుర్గారెడ్డి సంక్షేమ పరిషత్ కోశాధికారి, కుంజా వినోద్, రవ్వ శాంత, రాష్ట్ర మహిళా కార్యదర్శి మర్మం, చిట్టిబాబు గిరిజన అభ్యుదయ సంఘం, కూర నాగేశ్వరరావు, కల్లూరి కృష్ణ, వజ్జా నరసింహారావు, సూత్రు వెంకటలక్ష్మి, కొమరం శంకర్, కోంద్రు నరసింహారావు, శీలం దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలను హన్మంత్ రెడ్డి



విశ్వంభర, కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ దుందిగల్ గ్రామం ఆనుకొని ఉన్న 60 గజాల వీర హనుమాన్ కాలనీ వాసులు గత కొని సంవత్సరాలుగా రోడ్డు వసతి లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. అధికారులుతో మాట్లాడి వీలైనంత తొందరగా రోడ్డు పనులు ప్రారంభించాలని కోరారు. రోడ్డు నిర్మాణానికి సంబంధిత అధికారులను కాలనీ ప్రాంతానికి వెళ్లి నివేదిక ఇవ్వాల్సిందని ఆదేశించారు. దాశబ్ద కాలంగా అపరిష్కృతంగా ఉన్న రోడ్డు సమస్య పరిష్కారం లభిస్తుండడం తో వెంచర్ యజమానులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ జాయింట్ సెక్రటరీ పోలీస్ జీవెందర్ రెడ్డి, మాజీ పీ ఏ సీ ఎస్ అధ్యక్షులు బెంబిడి మల్ల రెడ్డి, మాజీ కౌన్సిలర్ సురేష్ బాబు, కాలనీ వాసులు కట్టా మహాలక్ష్మి, సాయిరాం, టి. రమేష్, బట్టు విక్రమ్, సురేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# సి.పి.ఐ జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలి

విశ్వంభర, ఎల్బీనగర్: కొత్తపేట  బాబు జగ్జీవన్ రావు భవన్ లో జరుగుతున్న భారత కమ్యూనిస్ట్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గ  సి.పి.ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి, నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి లు అన్నారు. ఆదివారం మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 2024 డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాల సందర్భంగా పార్టీ శ్రేణులు వాడవాడలా శత జయంతి ఉత్సవాలను ఘనంగా జరపాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక హామీలు



ఇచ్చినటువంటి వాటిని నెరవేర్చాలని అన్నారు. నిరుపేదలైనటువంటి వారికి ఇందిరమ్మ ఇండ్ల తో పాటు అర్హులైన జాగలేని నిరుపేదలందరికి ఆసరా పింఛన్లు,రేషన్ కార్డులు లేని వారికి తక్షణమే కార్డులు ఇవ్వాలని అన్నారు. మంగళవారం జరుగబోయే నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు,కూనంనేని , సాంబశివరావు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోకన్వీనర్, బాతరాజు నర్సింహ్మా, బోయపల్లి, రాములు గౌడ్,కందుల, సుధాకర్,రమావత్ సక్రు పాల్గొన్నారు.

# నాడు కలగన్నారు.. నేడు కదలి వెళ్లారు

▪ కరసేవకుల అయోధ్య యాత్రను ప్రారంభించిన బీజేపీ నేతలు మురళీధర్‌రావు, ఈటల రాజేందర్






విశ్వంభర, భాగ్యనగర్: అయోధ్యలో భవ్యమైన రామ మందిర నిర్మాణం కావాలని వారు మూడుదశాబ్దాల క్రితమే కలగన్నారు. అందుకు ప్రత్యక్ష కార్యాచరణకు దిగారు. 1990-92లో జరిగిన కరసేవలో పాల్గొన్నారు. కల సాకారమైన వేళ ఆ దివ్య మందిరాన్ని చూడాలని వారు కుటుంబ సమేతంగా బయలుదేరారు. భాగ్యనగర్ శివాజీ సేవా సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ నుంచి మూడు వందల మంది కరసేవకులు, వారి కుటుంబ సభ్యులు శనివారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి అయోధ్యకు బయలుదేరారు. బీజేపీ జాతీయ పూర్వ ప్రధానకార్యదర్శి మధ్యప్రదేశ్ రాష్ట్ర ఇంఛార్జి మురళీధరరావు , మేడ్చల్ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ లు ఈ యాత్రను ప్రారంభించి వీడ్కోలు పలికారు. ఇంత మందిని అయోధ్యకు తీసుకువెళ్లడం శ్రమతో కూడుకున్న వ్యవహారమని మురళీధర్ రావు అన్నారు. ఈ బాధ్యతను తీసుకున్న భాగ్యనగర్ సేవాసమితి నిర్వాహకులు నందనం దివాకర్, నందనం కృపాకర్ సోదరులను ఆయన అభినందించారు. మేడ్చల్ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ...ఇటువంటి పెద్ద కార్యక్రమాలు చేపట్టడం, రోజుల తరబడి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడం సామాన్యమైన విషయం కాదన్నారు. దీనికి నేతృత్వం వహించిన నందనం సోదరులను సహచర కార్యకర్తలను నాయకులను అభినందించారు.. బీజేపీ ఓబీసీ మోర్చ తెలంగాణ అధ్యక్షుడు అనందగౌడ్ ...కార్పొరేటర్లు ఆకుల లలిత బీజేపీ రాష్ట్ర పూర్వ ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, విశ్వ హిందూ పరిషత్ అఖిలభారత మందిర విభాగ అధ్యక్షులు రామరాజు, భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ రావు , పలువురు కార్యకర్తలు. పెద్ద సంఖ్యలో వచ్చి ఈ కరసేవకుల కుటుంబాలకు వీడ్కోలు పలికారు.అభినందనలు తెలిపరు.

## అటవీ గ్రామాలలో ప్రాథమిక పాఠశాలలకు బిల్డింగులు కట్టించాలి

### ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుకు వినతి పత్రం ఇచ్చిన న్యూ డెమొక్రసీ నాయకులు



విశ్వంభర, భద్రాద్రి కొత్తగూడెం: చర్ల మండలంలో ఆదివాసి గ్రామాలు బక్క చింతలపాడు, కొరకదుపాడు, కిష్టారం పాడు, క్రాంతి పురంలో 2015 నుండి ప్రైమరీ స్కూల్ లో 50 మంది పై బడిన విద్యార్థులతో ఇద్దరు టీచర్లు గుడిసెలలో పాఠశాల నడుపుతున్నారు. అక్కడ బిల్డింగ్ లేక పూరి గుడిసెలో విద్యాభ్యాసం చేస్తున్నారు. ఈ సందర్భంగా సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ చర్ల దుమ్ముగూడెం కార్యదర్శి ముసలి సతీష్ మాట్లాడుతూ పోరాటాలు చేసి ఐటీడీఏ బిల్డింగ్ సాంక్షన్ చేపించాము కానీ దానికి ఫారెస్ట్ వారు అనుమతులు ఇవ్వడం లేదన్నారు. కావున తక్షణమే ఏజెన్సీ ప్రాంతంలో ఎలాంటి అనుమతులు ఆంక్షలు లేకుండా విద్యార్థుల అభివృద్ధికోసం తక్షణమే బిల్డింగ్ నిర్మించాలని కోరుతూ భద్రాచలం ఎమ్మెల్యే వెంకటరావుకు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆద్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉన్నతాధికారులతో మాట్లాడి తక్షణమే అక్కడ స్కూల్ బిల్డింగ్ కట్టించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాలు చేస్తే కఠినంగా శిక్షిస్తాం: చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్



విశ్వంభర, చేవెళ్ళ : గత రెండు మూడు నెలలుగా రైతుల పొలాలలో బోర్ మోటర్ దగ్గర కేబుల్ వైర్లు దొంగతనాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా చేవెళ్ల నియోజకవర్గం లోని ఎట్లా ఎర్రవల్లి, తిమ్మారెడ్డి గూడ, తిరుమల పూర్, రేగడి దోస్వాడ, చేవెళ్ల మండలం అల్లవాడ , గుండాల, లక్ష్మీగూడా, టంగటూర్, ఈ ప్రాంతాలే కాకుండా వికారాబాద్ జిల్లాలో కూడా వివిధ గ్రామాలలో ఈ దొంగలు అనేకసార్లు దొంగతనాలు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో పలు గ్రామాల రైతులు పోలీసులకు ఫిర్యాదులు చేయడంతో పోలీసు శాఖ వారు నిఘా ఏర్పాట్లు చేశారు. నిన్న రాత్రి ఈ ఘరానా దొంగలు చేవెళ్లలో అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో చేవెళ్ల పోలీసులు వారిని విచారించగా తాము చేసిన నేరాలను వారు ఒప్పుకున్నారు. వీరు షాబాద్ మండలం నాగర్ గూడ గ్రామానికి చెందిన బేగరి రమేష్, కొందూర్ మండలం గుర్రంపల్లి, గ్రామానికి చెందిన చిలుకమర్రి రమేష్, అని నిర్ధారించారు. ఈ నేరస్తులను పోలీసులు పట్టుకొని చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ దర్యాప్తు చేస్తున్నారు. ఈ దొంగలను కఠినంగా శిక్షించాలని వివిధ గ్రామ ప్రజలు పోలీసులకు విన్నవించుకున్నారు. ఈ దొంగల వల్ల తమ పంట నష్టమే కాకుండా చాలా ఇబ్బందులు పడ్డామని వారు తెలిపారు. ప్రభుత్వం ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని రైతులు ప్రభుత్వాన్ని కోరారు. ఇలాంటి దొంగలకు కఠినమైన శిక్షలు పడితే వేరే వారు ఇలాంటి దొంగతనాలకు పాల్పడరని వారు తెలిపారు.

## విద్యార్థులు అభిరుచి గల రంగాలను ఎంచుకోవాలి

### జిల్లా జడ్జి వసంత పాటిల్, కలెక్టర్ జితేష్ వి. పాటిల్

విశ్వంభర, భద్రాద్రి కొత్తగూడెం: విద్యార్థినీ విద్యార్థులు ఒక లక్ష్యంతో జీవితంలో స్థిరపడేందుకు కృషి చేయాలని, మొదటినుంచి అభిరుచి గల రంగాలను ఎంచుకొని ఆ దిశగా ముందుకు సాగాలని జిల్లా జడ్జి వసంత పాటిల్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. ఆదివారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీసీ వసతి గృహ విద్యార్థిని,విద్యార్థులకు నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడోత్సవాల ముగింపు వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థి దశ చాలా ముఖ్యమైనదని ప్రత్యేక ప్రణాళికలతో చదువులో రాణించాలని చెప్పారు. అదే విధంగా ఈ రోజుల్లో క్రీడలు కూడా ఎంతో ముఖ్యమైనవి అని క్రీడలతో విద్యార్థులకు మానసిక ఉల్లాసమే కాకుండా సమాజంలో ప్రత్యేక గుర్తింపు కోసం దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు అందరూ రోజు తప్పకుండా వార్తాపత్రికలను చదివి మరింత విజ్ఞానాన్ని



పెంపొందించుకోవాలని చెప్పారు. ప్రజాసేవ చేయాలంటే ఐఏఎస్ మంచి మార్గమని ఆ దిశగా విద్యార్థులు అందరూ కష్టపడి చదవాలన్నారు.ఉన్నత ఆశయంతో చదివి తమ లక్ష్యాలను సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని సూచించారు. ఆటల విషయంలో ఒక రోజుతో ఆగకుండా ప్రతిరోజు సాధన చేసి శారీరిక దారుఢ్యాన్ని పెంపొందించుకోవాలని చెప్పారు. ఎగురుతున్న బెలూన్ గమనిస్తూ విద్యార్థులు అందరూ దానిలాగా తమ లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని అన్నారు. వసతి గృహాలలో విద్యార్థులందరికీ వారికి కావలసిన ఆట వస్తువులను సమకూరుస్తానని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. విద్యార్థులు షూటింగ్.ఆర్చరీలలో ఆసక్తి ఉంటే ఆ దిశగా ప్రోత్సహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, వివిధ వసతి గృహాలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం కులగణనను చిత్తశుద్ధితో చేపడుతుంది

### మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్



విశ్వంభర, ఎల్బీనగర్: రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కులగణనను చిత్తశుద్ధితో చేపడుతుందని టీపీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో 'కులగణన శాస్త్రీయ అవగాహన' పై సదస్సును కొత్తపేటలోని బీజేఆర్ భవన్లో నిర్వహించారు. మధు యాష్కీ గౌడ్ తో పాటు ఎంపీ ఈటల రాజేందర్, బీసీ కమిషన్ మాజీ సభ్యులు గౌరీ శంకర్, సీనియర్ న్యాయవాది, తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు చలకాని వెంకట్ యాదవ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మధుయాష్కీ మాట్లాడుతూ దేశంలో ఎవరెంత ఉన్నారు అనేది తేల్చాలని, జనాభా ఆధారంగా దేశ సంపదలో వాటాను అందించాలనేదే రాహుల్ గాంధీ లక్ష్యమన్నారు. రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఓటములతో సంబంధం లేకుండా కుల గణనపై రాహుల్ గాంధీ ముందుకెళ్తున్నారన్నారు. తమ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేసి చిత్తశుద్ధితో కులగణన ను సర్వే నిర్వహిస్తుందని వివరించారు. కులగణన చేపట్టినంత మాత్రాన అన్ని వచ్చినట్లు కాదని, గణన అనంతరం జనాభా దామాషా ప్రకారం పేద వర్గాలకు సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాల్సిన అవసరం ఉంటుందని, ఇందుకు ప్రభుత్వంతో మాట్లాడుతానని పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కులగననను అడ్డుకోవాలని చూస్తుందన్నారు. బీసీ ప్రధానమంత్రి ఉన్న కులగణనకు సహకరించడం లేదని, కులగణనతో ప్రజలు విడిపోతారని అర్థం లేని వాదను ముందుకు తీసుకువస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షుడు చామకూరి రాజు, పద్మశాలి సంఘం అధ్యక్షుడు వళ్ళకంటి రాజ్ కుమార్, ప్రతినిధులు గుంటి నగేష్, గుండా నర్సయ్య పాల్గొన్నారు.

## 300 బిలియన్ డాలర్ల పర్యావరణ ప్యాకేజీ.. అసంతృప్తి వ్యక్తం చేసిన భారత్..!

దిల్లీః పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా అజర్‌బైజాన్ రాజధాని బాకు వేదికగా ఐక్యరాజ్యసమితి కాప్-29 చర్చలు ఆదివారం కొనసాగాయి. వాతావరణంలో ప్రతికూల మార్పులపై పోరాడేందుకు వర్ధమాన దేశాలకు ధనిక దేశాలు అందించాల్సిన ఆర్థిక సహాయం 300 బిలియన్ డాలర్లుగా నిర్ణయించారు. అయితే, ఈ ఒప్పందంపై భారత్ అసంతృప్తి వ్యక్తం చేసింది.'అభివృద్ధి చెందిన దేశాలు తమ బాధ్యతలను నెరవేర్చడానికి ఇష్టపడకపోవడం మమ్మల్ని నిరుత్సాహానికి గురిచేసింది. ఈ పత్రం భ్రమ తప్ప మరేమీ కాదని చెప్పడానికి చింతిస్తున్నా. 300 బిలియన్ డాలర్లు అభివృద్ధి చెందుతున్న దేశాల అవసరాలు, ప్రాధాన్యాలను పరిష్కరించవు. దీన్ని స్వీకరించడానికి వ్యతిరేకిస్తున్నాం. ఇది సీబీడీఆర్, ఈక్విటీ సుత్రానికి విరుద్ధంగా ఉంది' అని భారత బృందం ప్రతినిధి చాందినీ రైనా పేర్కొన్నారు. మరోవైపు నైజీరియా సైతం భారత్‌కు మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా ఒప్పందం ఆమోదానికి ముందు భారత ప్రతినిధులకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని ఆమె పేర్కొన్నారు. కాప్-29 సదస్సుల్లో ధనిక దేశాలు అందించే పర్యావరణ ప్యాకేజీ 300 బిలియన్ డాలర్లుగా నిర్ణయించారు. అయితే, దీనిపై వర్ధమాన దేశాలు అసంతృప్తిగా ఉన్నాయి. ఈ చర్చలు గత శుక్రవారంతో ముగియాల్సి ఉండగా.. తాజా ఒప్పందంపై 250 మంది అభ్యంతరం తెలపడంతో ఆదివారం సైతం చర్చలు కొనసాగాయి.

## ఘనంగా ఆర్యవైశ్య వనభోజన కార్యక్రమం



విశ్వంభర, హుజూర్ నగర్: కార్తిక పర్వదిన రోజులను పురస్కరించుకొని ప్రతి సంవత్సరం మాదిరిగానే పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక కల్వకొలను రామనాథం మామిడి తోటలో కార్తీక వనభోజన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు కుటుంబ సమేతంగా నిర్వహించారు. తదుపరి సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు నిరుపేద కుటుంబాలను ప్రభుత్వం అన్ని రంగాల్లో ఆదుకోవాలని కోరారు. నామినేటెడ్ పదవుల్లో ప్రముఖ దేవాలయాల యాదగిరి లక్ష్మీనరసింహస్వామి భద్రాది రామయ్య మట్టపల్లి లక్ష్మీనరసింహ తెలంగాణలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రాలైన దేవాలయాల్లో పలు నామినేటెడ్ పదవులు కేటాయించాలని వారు కోరారు అనంతరం ఆటపాటల సాంస్కృతిక కార్యక్రమాలు పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఓరుగంటి నరసింహారావు ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి లక్ష్మీ నరసింహారావు, ఛైర్మన్ గెల్లి అర్చన రవి,కుక్కడపు రామ్మోహన్రావు,తొడుపునూరి శేఖర్ ఓరుగంటి మట్టయ్య , కౌన్సిలర్ ఓరుగంటి నాగేశ్వరరావు , గజ్జి ప్రభాకర్ ,గెల్లి అప్పారావు ,గుండా రమేషు చిల్లం చర్ల ఆనంద్ , కామిశెట్టి నందయ్య , జిల్లా అధ్యక్షులు మాశెట్టి అనంత రాములు , నీరుమళ్ళ నరసింహారావు, పోలిశెట్టి వెంకటేశ్వర్లు , కౌన్సిలర్ వీర్లపాటి గాయత్రి భాస్కర్ ,ఏలూరి రాంబాబు ,బచ్చు రామారావు, పేరూరి అశోక్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉక్రెయిన్‌పై పోరులోకి రష్యా తరఫున యెమెన్ పౌరులు..!

మాస్కోః ఉక్రెయిన్‌పై చేపట్టిన యుద్ధంలో రష్యా వీలైనన్ని మార్గాలను వాడుతోంది. ఇటీవల ఉత్తర కొరియా సేనలను రంగంలోకి దింపిన మాస్కో.. తాజాగా యెమెన్ వాసులను కూడా తీసుకొచ్చినట్లు తేలింది. ఈ విషయాన్ని ఫైనాన్షియల్ టైమ్స్ పత్రిక కథనంలో పేర్కొంది. వీరి నియామకాల కోసం హూతీలకు చెందిన ఓ కంపెనీని వాడుకొన్నట్లు పేర్కొంది. రష్యా-హూతీల బంధం బలపడుతోందనడానికి ఇదే ఉదాహరణ అని వెల్లడించింది. తొలుత యెమెన్ పౌరులను రష్యాకు తరలిస్తున్నారు. అక్కడి నుంచి బలవంతంగా సైన్యంలోకి చేర్చుకొని వారిని సరిహద్దులకు తరలిస్తున్నారు. ఈ విషయాన్ని అక్కడ పనిచేస్తున్న యెమెన్ వాసులే వెల్లడించినట్లు తెలుస్తోంది. తాము హూతీల కంపెనీలో పనిచేయడానికి మంచి జీతంతో ఉద్యోగం, రష్యా పౌరసత్వం ఇస్తామంటే వచ్చామని వారు వెల్లడించారని పేర్కొంది. తాజాగా రష్యా నుంచి హూతీలకు ఆయుధ సరఫరా పై చర్చలు జరుగుతున్నట్లు అమెరికా తరఫున యెమెన్ ప్రత్యేక రాయబారి టిమ్ లెండెర్‌కింగ్ తెలిపారు. "సనాలో ఉన్న కొందరు రష్యన్లు సంబంధాలను పెంచుకోవడానికి చర్చలు జరుపుతున్నట్లు మాకు తెలుసు. ఎటువంటి ఆయుధాలకు సంబంధించి మంతనాలు జరుగుతున్నాయన్నదే ఆందోళనకరం. అవి ఎర్ర సముద్రంలో నౌకలపై మరింత మెరుగ్గా దాడులు చేయగలవు" అని పేర్కొన్నారు. నౌకల పై దాడులు చేయడానికి అవసరమైన శాటిలైట్ డేటాను గత నెల రష్యా వారికి సరఫరా చేసినట్లు కథనాలు వెలువడ్డాయి. రష్యాకు సహకరించేందుకు ఉ.కొరియా 10 వేలమందికి పైగా సైనికులను పంపిందని అమెరికా, ద.కొరియా వెల్లడించాయి. అందుకు ప్రతిగా 5,00,000 బ్యారెళ్ల చమురు, ఆయుధాలు, జంతువులు వంటి వాటిని కిమ్‌కు అందజేసినట్లు తెలుస్తోంది.

# ఏఐసీసీ, ముఖ్యమంత్రి నిర్ణయాన్ని వ్యతిరేకించే ఎమ్మెల్యేలను పార్టీ నుంచి బహిష్కరించాలి

### రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పిడమర్తి రవి, వక్కల గడ్డ సోమచంద్రశేఖర్




విశ్వంభర, హైదరాబాద్: ఏఐసీసీ, ముఖ్యమంత్రి నిర్ణయాన్ని వ్యతిరేకించే ఎమ్మెల్యేలను పార్టీ నుంచి బహిష్కరించాలిని ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి ఇవ్వండి ఏబీసీడీ అయిపోతుందని పిడమర్తి రవి ఎద్దేవ చేశారు. కేవలం మంత్రి పదవి కోసం మాలల ఉద్యమం చేస్తుండని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలకు ముందు చేవెళ్ల డిక్లరేషన్ లో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కరిగే ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీతో రాష్ట్రంలోనే అతిపెద్ద కులమైన మాదిగ సామాజిక వర్గం 12 శాతం పార్టీ గెలుపు కొరకు కృషి చేశారని తెలిపారు. ఆ తదుపరి సుప్రీంకోర్టు ధర్మాసనం 61 మంది జడ్జీలు ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా రాష్ట్రాలు వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పు ఇచ్చారన్నారు. తిరిగి మాల సోదరులు సుప్రీం ధర్మాసనం ముందు రివ్యూ పిటిషన్ వేయగా 7 జడ్జీల ధర్మాసనం ఏకగ్రీవంగా పిటీషన్ను అనుమతించక కొట్టేశారని పేర్కొన్నారు. ఇక ఈ విషయంలో ఎటువంటి కోర్టుకు వెళ్లే అవకాశాలు లేదు, అయినా గత కొన్ని రోజులుగా మాదిగ జాతి ఓట్లతో గెలిచిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు, రాష్ట్రంలో కీలకమైన బాధ్యతల్లో ఉన్న కొంతమంది ముఖ్య నాయకులు తెర వెనక ఉండి రాష్ట్రవ్యాప్తంగా సభలు సమావేశాలు నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని మరియు భారతదేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. కోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు, వీరిపై లోక్సభలో ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీకి ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కరిగే కి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. వారి పద్ధతులు మార్చుకోవాలని తల్లి లాంటి పార్టీ నిర్ణయాన్ని శిరసావించాలని ఇష్టం లేకపోతే పార్టీ నుంచి రాజీనామా చేసి వెళ్లిపోవాలని అదేవిధంగా శాసన సభ్యత్వాలకు కూడా రాజీనామా చేయాలని లేదంటే తీవ్ర పరిణామాలు మాదిగ జాతి ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని తెలిపారు. అదేవిధంగా మధిరలో 60 వేలకు పైగా ఖమ్మం, పాలేరు, సత్తుపల్లి, వైరా నియోజకవర్గాల్లో 50 వేలకు పైగా మాదిగ ఓటర్లు గెలుపు ఓటములు ప్రభావితం చేసే స్థాయిలో ఉన్నారని పైగా ఎస్సీ ఎస్టీ సీట్లలో వారి యొక్క ప్రాతినిధ్యం కొరకే సీట్లను కేటాయించారని కానీ ఖమ్మం జిల్లాలో మాదిగలేనట్లుగా మాదిగలకు ప్రాతినిధ్యం లేకుండా చేశారని, ఖమ్మం జిల్లాలో రెండు ఎస్సీ నియోజకవర్గాల్లో మాల ఉపకలాలకు చెందినవారు ఎమ్మెల్యేలుగా ఉన్నారని వాపోయారు. దీని వలన ఖమ్మం జిల్లాలో పార్టీలో చట్టసభలలో నామినేటెడ్ పదవుల్లో ఎటువంటి ప్రాతినిధ్యం లేకుండా పోయిందని దళితులలో 75% మాదిగ జాతి ఉనికికి ప్రమాదం ఏర్పడిందని ఆవేదన చెందారు. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని ఖమ్మం జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు, శాసనసభ్యులు వారి గెలుపులు ఎంతో కీలకంగా ఉన్న మాదిగ సామాజిక వర్గానికి రాబోయే రోజుల్లో ఎమ్మెల్సీలుగా రాష్ట్రస్థాయి కార్పొరేషన్ ఛైర్మన్ గా దేవాలయ పాలక మండలి ఛైర్మన్ గా టీపీసీసీ మరియు డీసీసీ కార్యవర్గాల్లోనూ మరియు జిల్లాస్థాయి నామినేటెడ్ పదోలను కల్పించి ఖమ్మం జిల్లా మాదిగ సామాజిక వర్గానికి కాంగ్రెస్ పార్టీలో న్యాయం చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకువెళ్లాలని వినమ్రముగా వేడుకొన్నారు. ఈ సమావేశంలో మాదిగ సామాజిక వర్గ కాంగ్రెస్ నాయకులు మట్టె గురుమూర్తి, తోళ్ళ రాకేష్, నక్క మహేష్, కష్టాల క్రాంతి, దూడ అర్జున్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.













# జనం పక్షాన నిలబడేదే జర్నలిజం

**(మొదటి పేజీ తరువాయి)**
సంఘం రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కేవీఎల్ విశ్వంభర దినపత్రికల ఛైర్మన్ కాచం సత్యనారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీ-3 ఛానల్ ఆరోవార్షికోత్సవం సందర్భంగా కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. విశ్వంభర టీవీ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఛానల్, విశ్వంభర దినపత్రికల సిబ్బందికి జ్ఞాపికలు బహూకరించారు.



## తెలంగాణలో ఇంకా కొరత ఉంది: మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

నేను కూడా జర్నలిజం స్టూడెంట్‌ను. గతంలో ఐఎన్‌బీ, జై తెలంగాణ టీవీలు నడిపా.టీవీ ఛానల్ నడపడం సామాన్య విషయం కాదు. ఎన్నో వ్యయప్రయాసలకు గురవ్వాల్సి ఉంటుంది. మీడియా సంస్థ నడపడంలో ఉన్న సాదకబాధకాలు అన్నీ తెలుసు. ఈ అన్నింటిని అధిగమించి కాచం వీ-3 ఛానల్ , విశ్వంభర దినపత్రిక నడుపుతున్నారు. కులం, మతం అనేది ముఖ్యం కాదు. తెలంగాణ వారు ఎన్ని మీడియా సంస్థలు ప్రారంభించినా ఇంకా ఇక్కడ కొరత ఉంది. ఇంకా ఎంతో మంది ముందుకు రావాలసిన అవసరముంది. తెలంగాణ ఉద్యమంలో కాచం పాత్ర మరువలేనిది. ఏ ప్రభుత్వమైనా , ప్రతిపక్షమైనా , మీడియా అయినా ప్రజల పక్షాన పోరాడాలి. సోషల్ మీడియా వచ్చిన తర్వాత ఏది మంచో...ఏది చెడో కూడా తెలిసే పరిస్థితి లేదు. ఈ సమయంలో ప్రజలకు మంచి, చెడూ చెప్పాల్సిన బాధ్యత టీవీ ఛానళ్లు, పత్రికలపైన మరింత పెరిగింది. ఆరో వార్షికోత్సవం చేసుకుంటున్న వీ-3 ఛానల్ కు అభినందనలు. విశ్వంభర దినపత్రిక, విశ్వంభర ఛానల్ కూడా విజయవంతం కావాలని కోరుకుంటున్నా.



## తెలంగాణ ఉద్యమం ఎన్నో నేర్పింది: కోదండరాం

తెలంగాణ ఉద్యమం మనను మనకు పరిచయం చేసింది. మన గురించి ప్రపంచం ఆలోచించేలా చేసింది. ప్రత్యేక రాష్ట్రం వస్తే సొంతంగా పరిపాలించుకోగలరా అనుకున్న వారు ఈనాడు మనను చూసి ఆదర్శంగా తీసుకుంటున్నారు. తెలంగాణ వాళ్లు ఏం చేసినా పకడ్బందీగా చేస్తారు. పట్టుబట్టిచేస్తారు అని ఇతర రాష్ట్రాల వారు ఇప్పుడు ప్రశంసిస్తున్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లినప్పుడు ఈ ప్రశంసలు విని సంతోషం వేస్తోంది. మీడియా రంగంలో ఆంధ్రావారి పెత్తనం కొనసాగిన తరుణంలో తెలంగాణ వారి నుంచి పత్రికలు, ఛానళ్లు రావలసిన అవసరం కనిపించింది. ఉద్యమం మనకు అన్నీ నేర్పింది.ఉద్యమం సమయంలో వచ్చిన పత్రికలు, ఛానళ్లు భావ వ్యాప్తికి ఎంతో ఉపయోగపడ్డాయి. మీడియా రంగంలోఉన్న లోటును తీర్చడానికి ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావం తర్వాతకూడా కొంతమంది తెలంగాణ వారు ముందుకొచ్చారు. వాటిలో కాచం సత్యనారాయణ ప్రారంభించిన వీ-3 ఛానల్ ఎంతో ముఖ్యమైంది. రాజకీయాలకు అతీతంగా దీనిని నడిపారు. ఆరేళ్లుగా ఎంతో కష్టపడి ఇష్టంగా నడిపారు. సమాజానికి ఎంతో ఉపయోగపడే పనులు చేస్తున్నారు. సాహసోపేత కార్యక్రమాలు చేస్తున్నారు. ఆయోధ్య రామాలయ ప్రారంభోత్సవం సహా అనేక ముఖ్య ఘట్టాలను వ్యయప్రయాసలకోర్చి ప్రత్యక్షప్రసారం చేశారు. విశ్వంభర దినపత్రికను కూడా విజయవంతంగా తీసుకొస్తున్నారు. కొత్తగా విశ్వంభర ఛానల్‌ను కూడా ప్రారంభిస్తున్నారు. ఈ సంస్థలన్నీ మరెన్నో మైలురాళ్లు దాటి సమాజ హితం కోసం ప్రజల గొంతుకగా నిలవాలి.

## సత్యమే ప్రాతిపదిక కావాలి:

**ఆప్ రాష్ట్ర కన్వీనర్ సుధాకర్**

ప్రస్తుతం అనేక మంది సంపాదన కోసం, నల్లధనాన్ని వెలికి తీసుకురావడానికి పత్రికలు , ఛానళ్లు పెడుతున్నారు. అత్యంత వ్యాపారాత్మక ధోరణితో నడుపుతున్నారు. మంచి విలువలతో పత్రికనూ నడుపుతున్నారు. మతం పేరుతో, ధర్మం పేరుతో, రాజకీయ భావజాల వ్యాప్తికి ఛానళ్లు , పత్రికలు ప్రారంభమయ్యాయి. ఇటువంటి పరిస్థితుల్లో విలువలు, వీక్షణం, విజయం అంటూ కాచం సత్యనారాయణ వీ-3 ఛానల్ ప్రారంభించారు. ఏదయినా సత్యం ప్రాతిపదికగా, నిజాన్ని చాటిచెప్పేలా ఇది కృషి చేయాలి. ప్రజల గొంతుక వినిపించాలి.





## జర్నలిజం అంటేనే వాస్తవం: విమలక్క

తెలంగాణ ఉద్యమం ఎంతో మంది ఆత్మీయులను అందించింది. అలాంటి వారిలో కాచం సత్యనారాయణ ఒకరు. వీ-3 ఛానల్ ప్రారంభించి జర్నలిస్టులకు అండగా నిలిచారు. కొవిడ్ సమయంలో ఫ్రంట్‌లైన్ వర్కర్లకు చేయూత నందించారు. ఎంతో మందికి అన్నదానం చేశారు. అవాస్తవాలు రాజ్యమేలుతున్న కాలంలో నిజం పక్కన నిలిచారు. జర్నలిజం అంటేనే వాస్తవం అని చాటిచెప్పారు. ప్రస్తుత యువతరం ఆలోచనలను నాయకులు పక్కదారి పట్టిస్తున్నారు. వారు పక్కదారి పట్టకుండా చూడాల్సిన బాధ్యత మనదే. మీడియా కూడా ఈ బాధ్యత తీసుకోవాలి. మొబైల్‌లో ఎంత సమాచారం వచ్చినా...పత్రికను చదవాల్సిందే. అలాగే గ్రంథాలయాలు కూడా పెరగాలి. అక్కడికి వెళ్లి యువతలో పుస్తకాలు చదివే అలవాటు కూడా పెరగాలి. తద్వారా మానవ సంబంధాలను మెరగుపరచుకోవాలి. ఉద్యమకారులపై కేసుల ఎత్తివేతకు జర్నలిస్టులు, మేధావులు సహకరించాలి.

## మరెంతో ఎత్తుకు ఎదగాలి

**ముక్కా సాంబశివరావు**

ఏ ప్రయత్నం అయినా ఒక్క అడుగుతోనే ప్రారంభం అవుతుంది. రామోజీరావు ఒక యాడ్ ఏజెన్సీలో ఉద్యోగంతో ప్రస్థానం ప్రారంభించి మీడియాలో ఎవరూ అందుకోనంత స్థాయికి ఎదిగారు. అలాగే కాచం సత్యనారాయణ వీ-3 ఛానల్ ప్రారంభించి ఆరేళ్లపాటు విజయవంతంగా నడిపారు. విశ్వంభర దినపత్రికతోపాటు విశ్వంభర ఛానల్‌ను ప్రారంభించారు. ఈ అన్నీ విజయవంతం కావాలి. కాచం సత్యనారాయణ మరెంతో ఎత్తుకు ఎదగాలి. ప్రజల గొంతుకగా తన మీడియా సంస్థలను నడపాలి.





## అభిమానం పొందారు

**కవి, రచయిత కేవీఎల్**

ఒక లక్ష్యం పెట్టుకున్నప్పుడు అది సోమరులకు, అసమర్థులకు కష్టం. ఎన్ని అవాంతరాలు ఎదురైనా చివరికి అనుకున్నది సాధించడం సమర్థుల లక్షణం. అలాంటివారిలో కాచం సత్యనారాయణ ఒకరు. ఆర్థికంగా అంతగా వనరులు లేకున్నా ధైర్యంతో, మొక్కవోని దీక్షతో ఛానల్‌ను, పత్రికను ప్రారంభించారు. ఒక విజన్‌తో వాటిని నడుపుతున్నారు. ఏ వార్తలు రావాలి? ఏ కథనాలు ఇవ్వాలి? ఎలా ముందుకు సాగాలి? అనే విషయాల్లో సిబ్బందికి ఎప్పటికప్పుడు మార్గదర్శనం చేస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రజల వాణి వినిపిస్తున్నారు. డబ్బు మాట ఎలా ఉన్నా సిబ్బంది, ప్రజల అభిమానాన్ని సంపాదించుకున్నారు. వీ-3 ఛానల్ తో పాటు విశ్వంభర దినపత్రిక, కొత్తగా ప్రారంభిస్తున్న విశ్వంభర ఛానల్ విజయవంతం కావాలి.

## సాధించిన దాంతో సంతృప్తి చెందకూడదు: కార్మిక నేత ఖలీల్

సమాజం పైన మనకు ఎంతో బాధ్యత ఉంది. సాధించిన దానితో సంతృప్తి చెందకుండా నిరంతరం శ్రమించాలి. విలాసవంతమైన విప్లవ జీవితంలో తరచూ అన్నదు దొరకదు అంటారు సత్యమూర్తి. అదే సమాజ సేవకు కూడా వర్తిస్తుంది. కాచం సత్యనారాయణ సత్యం కోసం నిలబడ్డారు. ఆయన వీ-3 ఛానల్ తో సాధించిన దానితో సంతృప్తి చెందకుండా విశ్వంభర దినపత్రికను ప్రారంభించారు. అంతటితోనూ ఆగకుండా విశ్వంభర ఛానల్ కు శ్రీకారం చుట్టారు. నిరంతర చలన శీలతకు అది నిదర్శనం. ఆయన ప్రారంభించిన అన్ని సంస్థలు విజయవంతం కావాలి.



## రాజకీయాలకు అతీతంగా మీడియా సంస్థలు నడుపుతున్నాం: కాచం సత్యనారాయణ

తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర జర్నలిస్టులదే. ఉద్యమం గురించి, ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష గురించి ప్రపంచానికి తెలియజెప్పింది పాత్రికేయులే. ప్రత్యేక తెలంగాణ ఆవిర్భావం తర్వాత కూడా తెలంగాణ వాణి వినిపించేందుకు మీడియా సంస్థల అవసరం కనిపించింది. అందుకే 2018 నవంబరు 23న వి-3 న్యూస్ ఛానల్‌ను ప్రారంభించాను. జర్నలిజం ప్రాధాన్యత ఈనాటిది కాదు. పురాణాలను తీసుకుంటే నారదమహర్షి పాత్రికేయ పాత్ర పోషించారు. ముల్లోకాలు తిరుగుతూ వార్తలు చేరవేసేవారు. రాజులు కూడా వేగుల ద్వారా వార్తలు సేకరించుకునే వారు. సమాచారానికి ఉన్న ప్రాధాన్యం అలాంటిది. ఆ క్రమంలో పత్రికలు ప్రారంభమయ్యాయి. స్వతంత్ర భారతంలో పత్రికలకు శతాబ్దానికి పైగా చరిత్ర ఉంది. ఆకాశవాణి, దూరదర్శన్, కేబుల్ టీవీలు, డీటీహెచ్, మొబైల్ విప్లవం ఇలా సమాచార రంగంలో అంతులేని మార్పులు వచ్చాయి. ఎన్ని మార్పులు వచ్చినా జనం పక్షాన నిలబడేదే జర్నలిజం. ఆ సత్యాన్ని నమ్మి ఛానల్ ప్రారంభించాం. ప్రధాన ఛానళ్లకు దీటుగా, ఒక్కోసారి వాటికంటే మిన్నగా ప్రసారాలు చేశాం. కొవిడ్ లాంటి సమయంలోనూ మా సిబ్బంది ప్రాణాలకు తెగించి పనిచేశారు. ఆఫీసులోనే నిద్రాహారాలు చేస్తూ వారాల తరబడి పనిచేశారు. అదే సమయంలో వేలాది మంది ఆహార పొట్లాలు, మాస్కులు, శానిటైజర్లు అందజేశాం. సమాజానికి శక్తి వంచన లేకుండా కృషి చేశాం. ఏ పార్టీకి కొమ్ముకాయకుండా స్వతంత్రంగా వార్తలు, విశ్లేషణలు అందిస్తున్నాం. ఆరేళ్లుగా అనేక వ్యయప్రయాసలకోర్చి వీ-3 ఛానల్‌ను విజయవంతంగా నడుపుతున్నాం. అదే బాటలో ఆరు నెలల క్రితం విశ్వంభర దినపత్రికను ప్రారంభించాం. దానిని కూడా సమగ్ర దినపత్రికగా తీర్చిదిద్దుతున్నాం. ప్రజల గొంతుకగా వెలువరిస్తున్నాం. తాజాగా విశ్వంభర ఛానల్ కూడా శ్రీకారం చుడుతున్నాం. రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రసారాలు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. అంకిత భావంతో పనిచేస్తున్న సిబ్బంది కృషి వల్లే మా మీడియా సంస్థలు విజయవంతంగా నడుస్తున్నాయి. ఆచార్య కోదండరాం, మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, విమలక్క తదితరుల సూచనలు, ఎంతోమంది మేధావులు, హితైషులు, ప్రజా సంఘాల వారి సహకారంతో ప్రజల పక్షాన ఉంటూ మీడియా సంస్థలను మరింత ముందుకు తీసుకుపోతాం.

టీఆర్ఎస్ మహిళా విభాగ్ మాజీ ప్రధాన కార్యదర్శి, ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగ్ ప్రధాన కార్యదర్శి కాచం సుష్మ, వీ3 న్యూస్ చీఫ్ ఎడిటర్ డా.మందడి భరత్ రెడ్డి, విశ్వంభర దినపత్రిక అసోసియేట్ ఎడిటర్ రావికంటి శ్రీనివాస్, వీ3 న్యూస్, విశ్వంభర దినపత్రిక బ్యూరో చీఫ్ పోతుగంటి వెంకటరమణ, వీ3 న్యూస్ కరస్పాండెంట్లు ఏలె మహేశ్, నవీన్, వీ-3, విశ్వంభర పత్రికల డైరెక్టర్ కాసం సాయి, విద్యాసాగర్, పరమేష్, బీమనపల్లి శివప్రసాద్, వెంకటేశ్వర్లు, రేవూరి మహేందర్, రవివర్మ, వైశ్య నాయకులు మునుగోటి యాదయ్య, ఎర్రమాద కృష్ణారెడ్డి, కొదుమూరి దయాకర్ రావు, కాచం సత్యనారాయణ కుమార్తెలు, కాచం నిఖిత, కాచం తన్మయి, ఇతర కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.











వీ3 న్యూస్ 6వ వార్షికోత్సవం సందర్భంగా వీ3 న్యూస్, విశ్వంభర దినపత్రిక ఛైర్మన్ డా.కాచం సత్యనారాయణకు ఆయన విద్యార్థి దశ నుంచి ఉద్యమకారునిగా, రాజకీయనాయకునిగా, సామాజిక సేవా కార్యకర్తగా, మీడియా సంస్థల ప్రతినిధిగా అంచెలంచెలుగా ఎదిగిన తీరుతెన్నులను ప్రతిబింబించేలా రూపొందించిన ఫోటో ఫ్రేమ్ ను బహూకరిస్తున్న విశ్వంభర దినపత్రిక అసోసియేట్ ఎడిటర్ రావికంటి శ్రీనివాస్, వీ3 న్యూస్, విశ్వంభర దినపత్రికల న్యూస్ బ్యూరో చీఫ్ పోతుగంటి వెంకటరమణ గుప్త, సీనియర్ సబ్ ఎడిటర్ బీమనపల్లి శివప్రసాద్, చీఫ్ డిజైనర్ రేవూరి మహేందర్, సీనియర్ డిజైనర్ రవి వర్మ,సబ్ ఎడిటర్ వెంకటేశ్వర్లు, గ్రాఫిక్ డిజైనర్ మేడికొండ పరమేశ్. చిత్రంలో డా.కాచంతోపాటు వారి సతీమణి సుష్మ, వీ3 న్యూస్ చీఫ్ ఎడిటర్ మందడి భరత్ రెడ్డి ఉన్నారు.































వీ3 న్యూస్ 6వ వార్షికోత్సవం సందర్భంగా జరుగుతున్న సభలో మధ్యలో కరెంటు పోయింది. సభకు గౌరవ అతిథులుగా హాజరైన శాసనమండలి విపక్షనేత మధుసూదనాచారి, మాజీ మంత్రి శ్రీనిగౌడ్ సెల్ ఫోన్ వెలుగులలో ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తరచూ కరెంటు కోతలు ఏర్పడుతున్నాయని, బీఆర్ఎస్ పాలనలో అలాంటి పరిస్తితి ఉండేది కాదన్నారు. సభలో కరెంటు పోవడంతో ఏర్పడిన అంతరాయాన్ని కూడా సమయస్పూర్తితో ఉపయోగించుకొన్న శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం విశేషం.

































# లాంఛనంగా ప్రారంభమైన వశిష్ఠ మూవీ

సుమన్ తేజ్, అను శ్రీ హీరో హీరోయిన్లు గా నటిస్తున్న సినిమా "వశిష్ఠ". ఈ చిత్రాన్ని బేబి నేహా సమర్పణలో లిటిల్ బేబీస్ క్రియేషన్స్ బ్యానర్ పై నోరి నాగప్రసాద్ నిర్మిస్తున్నారు. మైథలాజికల్ సోషల్ డ్రామా కథతో దర్శకుడు హరీశ్ చావా రూపొందిస్తున్నారు. "వశిష్ఠ" మూవీ ఆదివారం పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు సినీ ప్రముఖులు అతిథులుగా పాల్గొన్నారు. తెలుగు టెలివిజన్ అసోసియేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ నాగబాల సురేష్ కుమార్ ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ నివ్వగా, నిర్మాత లయన్ సాయివెంకట్ స్క్రిప్ట్ అందజేశారు. నటుడు గగన్ విహారి కెమెరా స్విచ్చాన్ చేశారు. యాడ్ ఫిలింమేకర్ యమున కిషోర్ ఫస్ట్ షార్ట్ డైరెక్షన్ చేశారు. ఈ సందర్భంగాడీవోపీ కార్తీక్ గరిమెల్ల మాట్లాడుతూ - వశిష్ఠ సినిమాకు వర్క్ చేసే అవకాశం రావడం హ్యాపీగా ఉంది. ఈ అవకాశం కల్పించిన దర్శకుడు హరీశ్ , ప్రొడ్యూసర్ నాగప్రసాద్ గారికి థ్యాంక్స్. ఈ చిత్రంలో విజువల్స్ కు మంచి ఇంపార్టెన్స్ ఉంటుంది. వశిష్ఠ సినిమా సినిమాటోగ్రాఫర్ గా నాకు మంచి గుర్తింపు తీసుకొస్తుందని ఆశిస్తున్నాను అన్నారు.

సంగీత దర్శకుడు షేక్ మీర్ వలీ మాట్లాడుతూ - ఈరోజు ఈ వేదిక మీద నిలబడి మాట్లాడటం ఎంతో సంతోషంగా ఉంది. కథలోని ఎమోషన్ ను దర్శకుడు, ప్రొడ్యూసర్ తర్వాత అంతగా ఆస్వాదించేది సంగీత దర్శకుడే. వశిష్ఠ కథ విన్నప్పుడు మంచి ఫీల్ కలిగింది. సక్సెస్ ఫుల్ మ్యూజిక్ ఈ సినిమాకు అందించే ప్రయత్నం చేస్తానని ఆశిస్తున్నాను అన్నారు.నటి అనిత మాట్లాడుతూ - వశిష్ఠ సినిమాలో ఒక కీలక పాత్రలో నటిస్తున్నాను. ఈ క్యారెక్టర్ లో నటించే అవకాశం ఇచ్చిన దర్శకుడు హరీశ్ గారికి, ప్రొడ్యూసర్ ప్రసాద్ గారికి థ్యాంక్స్ చెబుతున్నా అన్నారు.

నిర్మాత లయన్ సాయివెంకట్ మాట్లాడుతూ - వశిష్ఠ పోస్టర్ చూస్తుంటే హనుమాన్ సినిమా గుర్తుకు వస్తోంది. హనుమాన్ మూవీలాగే ఈ సినిమా కూడా బ్లాక్ బస్టర్ సక్సెస్ అందుకోవాలని కోరుకుంటున్నా. టాలెంటెడ్ టీమ్ ఈ సినిమాకు పనిచేస్తున్నారు. వారందరిలో కాన్ఫిడెన్స్, సంతోషం కనిపిస్తోంది. వశిష్ఠ మూవీ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా అన్నారు.

నిర్మాత నోరి నాగప్రసాద్ మాట్లాడుతూ - మా వశిష్ఠ చిత్రం ఈరోజు లాంఛనంగా పూజా కార్యక్రమాలతో ప్రారంభం కావడం సంతోషంగా ఉంది. సాయివెంకట్ గారు, నాగబాల సురేష్ గారు అతిథులుగా వచ్చి బ్లెస్ చేశారు. పక్కా స్క్రిప్ట్ వర్క్ తో వశిష్ఠ చిత్రాన్ని నిర్మిస్తున్నాం. ప్రేక్షకులకు ఒక మంచి అనుభూతిని అందించే సినిమా అవుతుంది. స్క్రిప్ట్ వినగానే మా హీరో సుమన్ తేజ్ చాలా హ్యాపీగా ఫీలయ్యారు. టీమ్ అంతా ఉత్సాహంగా వర్క్ చేస్తున్నాం. ఒక సక్సెస్ ఫుల్ మూవీతో మీ ముందుకు వస్తాం. మీడియా మిత్రుల సపోర్ట్ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నా అన్నారు.

నాగబాల సురేష్ కుమార్ మాట్లాడుతూ - వశిష్ఠ సినిమా టీమ్ ఐకమత్యంగా పనిచేస్తున్నారు. సినిమా కంప్లీట్ అయి ప్రేక్షకుల ఆదరణ పొందేవరకు మీరంతా ఇలాగే టీమ్ వర్క్ చేయాలని కోరుకుంటున్నా. ఈరోజు థియేటర్స్, ఓటీటీ, యూట్యూబ్ లో కాంపిటేషన్ బాగా పెరిగిపోయింది. మంచి మార్కెటింగ్ స్ట్రాటజీతో మీ సినిమాను ప్రేక్షకులకు రీచ్ చేయండి. తప్పకుండా సక్సెస్ అందుకుంటారు అన్నారు.

డైరెక్టర్ హరీశ్ చావా మాట్లాడుతూ - మా వశిష్ఠ మూవీ ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో సాగే సోషల్ డ్రామా ఇది. ఔట్ అండ్ ఔట్ యాక్షన్ ఎంటర్ టైనర్ మూవీ. కథ వినగానే సింగిల్ సిట్టింగ్ లో మా హీరో సుమన్ తేజ్ గారు ఓకే చేశారు. మంచి టీమ్ నాకు సపోర్ట్ గా దొరికింది. మ్యూజిక్ మీర్ వలీ, డీవోపీ కార్తీక్ ఎంతో సపోర్టివ్ గా ఉన్నారు. టీమ్ లో ఏ టెక్నీషియన్ కూడా ఇబ్బంది పెట్టకుండా కోపరేట్ చేస్తున్నారు. అలాగే మా ప్రొడ్యూసర్ నాగ ప్రసాద్ నాకు వెన్నంటే ఉన్నారు. ఒక మంచి మూవీతో మీ ముందుకు వస్తాం. మీ అందరి సపోర్ట్ ఉండాలని కోరుకుంటున్నా అన్నారు.హీరో సుమన్ తేజ్ మాట్లాడుతూ - నేను ఇప్పటికే మూడు చిత్రాల్లో నటించాను. రంగస్థలం లాంటి బ్యాక్ డ్రాప్ మూవీలో నటించాలనే కోరిక ఉండేది. వశిష్ఠ మూవీ కథ విన్నప్పుడు నేను కోరుకున్న స్క్రిప్ట్ అనే ఫీల్ కలిగింది. వశిష్ఠ టైటిల్ లోనే ఒక పాజిటివ్ నెస్ ఉందనిపించింది. మా ప్రొడ్యూసర్ గారు ఎప్పుడూ నవ్వుతూ ఉంటారు. డైరెక్టర్ హరీశ్ ప్రతిభ ఈ సినిమాతో అందరికీ తెలుస్తుంది. టైమ్ తీసుకోకుండా వెంటనే ఓకే చెప్పాను. అలాగే ఫ్రెండ్లీ అండ్ టాలెంటెడ్ టీమ్ దొరికారు. మేమంతా ఒక మంచి మూవీతో మీ ముందుకు రాబోతున్నాం. మీ అందరి సపోర్ట్ ఉంటుందని ఆశిస్తున్నాం. తప్పకుండా వశిష్ఠ మూవీ సక్సెస్ మీట్ లో కలుద్దాం అన్నారు.

**నటీనటులు:** సుమన్ తేజ్, అను శ్రీ, అనిత, తదితరులు

టెక్నికల్ టీమ్

పబ్లిసిటీ డిజైనర్ - వివా రెడ్డి

డీవోపీ - కార్తీక్ గరిమెల్ల


మ్యూజిక్ - షేక్ మీర్ వలీ

ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ - బుస్సా బాలరాజు

పీఆర్ఓ - చందు రమేష్

నిర్మాత - నోరి నాగప్రసాద్

రచన, దర్శకత్వం - హరీశ్ చావా



# నా మాజీ కోసం ఖరీదైన గిఫ్టులు కొన్నా

'సిటడెల్ హనీ బన్నీ' ప్రమోషన్స్‌లో భాగంగా వరుణ్ ధావన్ తో కలిసి సరదా చిట్‌చాట్‌లో పాల్గొన్నారు సమంత. 'స్పైసీ రాపిడ్ ఫైర్'లో ఎదుటి వ్యక్తి అడిగిన ప్రశ్నకు ఇష్టమైతే సమాధానం చెప్పొచ్చు. లేదంటే పచ్చిమిర్చి తినాల్సి ఉంటుంది. ''అవసరం లేకపోయినా మీరు అత్యధిక మొత్తంలో దేని కోసం ఖర్చుపెట్టారు?'' అని వరుణ్ ధావన్ ప్రశ్నించగా.. ''నా మాజీకి ఇచ్చిన ఖరీదైన కానుకలు'' అని బదులిచ్చారు సమంత. ''ఎంత ధర ఉంటుంది?'' అని అడగ్గా.. ''కాస్త ఎక్కువే.. ఇక కొనసాగిద్దాం'' అంటూ ముగించారు. అయితే.. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. ఆమె ఎవరి గురించి ఇలా మాట్లాడారు..? అని చర్చించుకుంటున్నారు.

ఇక ఈ రాపిడ్ ఫైర్‌లో ''ఇక్కడికి రావడానికి ముందు మీరు ఎవరికి మెసేజ్ చేశారు? ఆ సందేశాన్ని పైకి చదివి వినిపిస్తారా ?'' అని వరుణ్ ప్రశ్నించగా.. బదులు చెప్పడానికి ఇష్టపడని సామ్ పచ్చిమిర్చి తిన్నారు. ''హనీ బన్నీ షూట్ సమయంలో నా గురించి ఎవరితోనైనా గాసిప్స్ చెప్పావా?'' అని అడగ్గా.. ''లేదు. ఏదైనా అంటే నీతో డైరెక్ట్‌గా చెప్పేదాన్ని'' అని చెప్పారు. ఇదే ప్రశ్నకు వరుణ్ స్పందిస్తూ.. ''నేను, రాజ్ అండ్ డీకే.. నీ గురించి ఎక్కువగా గాసిప్స్ మాట్లాడుకునేవాళ్లం'' అని నవ్వులు పూయించారు.

స్పై, యాక్షన్ థ్రిల్లర్ 'సిటడెల్: హనీ బన్నీ' సిద్ధమైంది. రాజ్ అండే డీకే దీనిని తెరకెక్కించారు. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది. సమంత, వరుణ్ ధావన్ నటనకు ప్రశంసలు దక్కాయి. ఈ సిరీస్ ప్రపంచవ్యాప్తంగా 200 దేశాల్లో ప్రసారమతుండగా.. 150 దేశాల్లో టాప్‌లో ఉంది. దీనికి ప్రపంచవ్యాప్తంగా ఆదరణ లభించడం పట్ల దర్శకులు ఆనందం వ్యక్తం చేశారు. దీనివెనక ఎంతోమంది కృషి ఉందని తెలిపారు.



## ఫిలింఫేర్ షార్ట్ ఫిలిం అవార్డ్స్ లో పోటీ పడుతున్న "సత్య"

హార్ట్ టచింగ్ షార్ట్ ఫిలింగా అందరి ప్రశంసలు పొందింది సుప్రీమ్ హీరో సాయిదుర్గ తేజ్ నటించిన "సత్య". ఈ షార్ట్ ఫిలిం ఇప్పుడు ఫిలింఫేర్ షార్ట్ ఫిలిం అవార్డ్స్ 2024లో పోటీ పడుతోంది. పీపుల్స్ ఛాయిస్ కేటగిరిలో "సత్య" షార్ట్ ఫిలిం పోటీలో నిలిచింది. ఈ సందర్భంగా సాయిదుర్గ తేజ్ సోషల్ మీడియా ద్వారా స్పందించారు. తమ మనసుకు దగ్గరైన షార్ట్ ఫిలిం ఇదని, "సత్య" షార్ట్ ఫిలిం చూసి ఓటు వేయాలని ప్రేక్షకుల్ని కోరారు. దిల్ రాజు ప్రొడక్షన్స్ తో కలిసి తమ విజయదుర్గ ప్రొడక్షన్స్ సంస్థలో చేసిన తొలి ప్రయత్నంగా "సత్య" ఎన్నో మెమొరీస్ ఇచ్చిందని సాయిదుర్గ తేజ్ పేర్కొన్నారు. "సత్య" షార్ట్ ఫిలింలో స్వాతి రెడ్డి హీరోయిన్ గా నటించింది. హర్షిత్, హన్షిత నిర్మాతలుగా వ్యవహరించారు. విజయకృష్ణ వీకే దర్శకత్వం వహించారు. మ్యూజికల్ షార్ట్ ఫిలింగా "సత్య" ప్రేక్షకులకు మంచి అనుభూతిని ఇచ్చింది. ఫిలింఫేర్ వెబ్ సైట్ ద్వారా ప్రేక్షకులు తమ ఓటును వినియోగించుకోవచ్చు.

## నవంబర్ 28న 'గేమ్ చేంజర్' మూడో పాట విడుదల



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్'. ఓ వైపు అభిమానులు, మరోవైపు సినీ ప్రేక్షకులు ఈ సినిమా కోసం ఎంతో ఆతృతగా ఎదురు చూస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమాను శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. గేమ్ చేంజర్‌ను ఎస్‌వీసీ, ఆదిత్యరామ్ మూవీస్ సంస్థలు తమిళంలో విడుదల చేస్తుండగా హిందీలో ఏఏ ఫిలిమ్స్ అనిల్ తడాని రిలీజ్ చేస్తున్నారు. పక్కా ప్రమోషనల్ స్ట్రాటజీతో సినిమాపై అంచనాలు రోజు రోజుకీ పెరుగుతున్నాయి. ఈ ఎక్స్‌పెక్టేషన్స్‌కు నెక్ట్స్ రేంజ్‌లో సినిమా ఉండేలా డైరెక్టర్ శంకర్ సినిమాకు తుది మెరుగులు దిద్దుతున్నారు. ఇప్పటికే గేమ్ చేంజర్ చిత్రం నుంచి వచ్చిన పాటలు సోషల్ మీడియాను షేక్ చేశాయి. 'జరగండి', 'రా మచ్చా' పాటలు యూట్యూబ్‌లో చార్ట్ బస్టర్‌లుగా నిలిచాయి. ఇక మరోసారి శ్రోతల్ని, అభిమానుల్ని కట్టి పడేసేందుకు మూడో పాటను రిలీజ్ చేయబోతోన్నారు. న్యూజిలాండ్‌లో రామ్ చరణ్, కియారా అద్వానీలపై షూట్ చేసిన ఈ మెలోడీ గీతాన్ని నవంబర్ 28న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ మేరకు అప్డేట్ ఇస్తూ వదిలిన పోస్టర్లో రామ్ చరణ్, కియారా ఎంతో కూల్‌గా కనిపిస్తున్నారు. డిసెంబర్ 21న అమెరికాలో చరిష్మా డ్రీమ్స్ రాజేష్ కల్లెపల్లి 'గేమ్ చేంజర్' ప్రీ రిలీజ్ ఈవెంట్ అత్యంత భారీగా నిర్వహించబోతోన్నట్టుగా ప్రకటించిన సంగతి తెలిసిందే. గేమ్ చేంజర్ టీజర్‌తో అంచనాలు పెంచిన చిత్రయూనిట్ మున్ముందు మరిన్ని ప్రమోషనల్ కంటెంట్‌తో ఆడియెన్స్ ముందుకు రానుంది. రామ్ చరణ్ ఈ చిత్రంలో రెండు పవర్‌ఫుల్ పాత్రల్లో మెప్పించనున్నారు. కార్తీక్ సుబ్బరాజ్ కథను అందించారు. ఎస్.యు.వెంకటేశన్, వివేక్ రైటర్స్‌గా వర్క్ చేశారు. హర్షిత్ సహ నిర్మాత. ఎస్. తిరుణ్ణావుక్కరసు సినిమాటోగ్రఫీ, ఎస్.ఎస్.తమన్ సంగీతం అందిస్తుండగా సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్ రాశారు. నరసింహా రావు.ఎన్, ఎస్.కె.జబీర్ లైన్ ప్రొడ్యూసర్‌గా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ఆర్ట్ డైరెక్టర్‌గా అవినాష్ కొల్ల, యాక్షన్ కొరియోగ్రాఫర్స్‌గా అన్బరివు, డాన్స్ డైరెక్టర్‌గా ప్రభుదేవా, గణేష్ ఆచార్య, ప్రేమ్ రక్షిత్, బాస్కో మార్టిన్, జానీ, శాండీ వర్క్ చేస్తున్నారు. రామ్ జోగయ్య శాస్త్రి, అనంత్ శ్రీరామ్, కాసర్ల శ్యామ్ పాటలను రాశారు. సరిగమ ద్వారా గేమ్ చేంజర్ ఆడియో రిలీజ్ అవుతోంది. నార్త్ అమెరికాలో గేమ్ చేంజర్ చిత్రాన్ని శ్లోకా ఎంటర్టైన్మెంట్స్ భారీ ఎత్తున రిలీజ్ చేయనుంది. ప్రపంచవ్యాప్తంగా గేమ్ చేంజర్ సంక్రాంతి కానుకగా జనవరి 10న విడుదల కాబోతుంది.

## సినీ నటుడు అలీకి నోటీసులు

- అనుమతి లేకుండా ఫామ్‌హౌస్‌లో నిర్మాణాలు చేస్తున్నారు
- నిర్మాణాలు ఆపివేయాలని సూచన
- ధ్రువపత్రాలను సమర్పించి అనుమతులు పొందాలి
- గ్రామ పంచాయతీ కార్యదర్శి శోభారాణి



**విశ్వంభర, నవాబ్‌పేట:** సినీనటుడు అలీకి వికారాబాద్ జిల్లా నవాబ్‌పేట మండలం ఎక్మామిడి గ్రామ పంచాయతీ నోటీసులు ఇచ్చింది. అనుమతి లేకుండా ఫామ్‌హౌస్‌లో నిర్మాణాలు చేస్తున్నారని అందులో పేర్కొంది. ఈ మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శి శోభారాణి ఆయనకు నోటీసులు జారీ చేశారు. నిర్మాణాలు ఆపివేయాలని సూచించారు.ఎక్మామిడి రెవెన్యూ పరిధి సర్వే నెంబరు 345లోని ఫామ్‌హౌస్‌లో నిర్మాణాలకు సంబంధించి పత్రాలను సమర్పించి అనుమతులు పొందాలంటూ గతంలోనే అలీకి నోటీసులు ఇచ్చారు. ఆయన స్పందించకపోడంతో తాజాగా మళ్లీ రెండోసారి పంచాయతీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. సంబంధించిన ధ్రువపత్రాలను సమర్పించి అనుమతులు పొందాలని సూచించారు. లేని పక్షంలో పంచాయతీరాజ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com